V3 NEWS

www.vishvambhara.com

తెలుగు దినపత్రిక

విశ్వంభర

అక్షరం సాక్షిగా..

శుక్రవారం
18-04-2025

సంపుటి : 01 | సంచిక : 343 | పేజీలు : 12 | వెల : 5/-

తెలంగాణ / ఆంధ్రప్రదేశ్

డా॥ కాచం సత్యనారాయణ
CMD

అమరావతి పర్యటనకు ప్రధాని మోడీ

షెడ్యూల్ ఖరారు

- మే 2న రాజధాని నిర్మాణాల పునః ప్రారంభోత్సవం
- పర్యటన ఏర్పాట్ల కోసం మంత్రుల కమిటీని నియమించిన ప్రభుత్వం
- ఈ కార్యక్రమానికి 5 లక్షల మంది హాజరవుతారని అంచనా

2

ఫ్యూచర్ సిటీలో మారుబెనీ

రూ.1,000 కోట్ల పెట్టుబడి

నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేసేందుకు కంపెనీ సంసిద్ధత

- దశల వారీగా 600 ఎకరాల్లో పార్కును అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు
- జపాన్‌లో సీఎం రేవంత్ కీలక ఒప్పందం!
- ఫ్యూచర్ సిటీలో అభివృద్ధి చేసే మొట్టమొదటి పార్కు ఇదే
- దీంతో దాదాపు 30 వేల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి వస్తాయి
- తెలంగాణలో వ్యాపారానికి అనువైన అవకాశాలున్నాయి
- మారుబెనికి ప్రభుత్వం తరపున తగినంత మద్దతు ఉంటుంది
- దేశంలోనే మొట్టమొదటి నెట్ జీరో సిటీగా ఫ్యూచర్ సిటీ అభివృద్ధి చెందుతుంది
- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి
- తెలంగాణను తమ స్వస్థలంగానే భావిస్తాం
- అక్కడున్న అవకాశాలను వినియోగించుకునేందుకు ముందువరుసలో ఉంటాం
- మారుబేని నెక్స్ట్ జనరేషన్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ దై సకకురా

2

సీఎం రేవంత్ రెడ్డి బృందం జపాన్ పర్యటనలో తొలి రోజునే కీలకమైన పెట్టుబడుల ఒప్పందం కుదిరింది. జపాన్‌కు చెందిన వ్యాపార దిగ్గజం మారుబెనీ కంపెనీ తెలంగాణలో పెట్టుబడులకు ముందుకొచ్చింది. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్‌ను ఏర్పాటు చేసేందుకు మారుబేని కంపెనీ సంసిద్ధత వ్యక్తం చేసింది. టోక్యోలో ఆ కంపెనీ ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు.

వక్ఫ్ చట్టబద్ధతపై

'సుప్రీం' స్టేటస్ కో..!

- వారం రోజులు గడువు కోరిన కేంద్రం
- అంగీకరించిన సుప్రీం ధర్మాసనం
- మే 5న మళ్లీ విచారణ..

ఢిల్లీ : వక్ఫ్ (సవరణ) చట్టం2025 రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ దాఖలైన 72 పిటిషన్లపై సుప్రీంకోర్టులో గురువారం మరోసారి విచారణ జరిగింది. ఈ సందర్భంగా వక్ఫ్‌పై సమాధానం ఇచ్చేందుకు కేంద్రం వారం రోజులు గడువు కోరగా.. సీజేఐ జస్టిస్ సంజీవ్ కన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కేవీ విశ్వనాథ్‌లతో కూడిన.. మిగతా2లో...

కే2-18బీ గ్రహంపై

జీవం ఆనవాళ్లు

- కనుగొన్న భారత సంతతి శాస్త్రవేత్త
- జీవానికి మూలమైన కణజాలం ఆ గ్రహంపై ఉన్నట్లు కనుగొన్న శాస్త్రవేత్తలు
- నాసాకు చెందిన జేమ్స్ వెబ్ స్పేస్ టెలిస్కోప్ ద్వారా ఆ రసాయనాలను గుర్తింపు

2



తెలంగాణలో గ్రూపు-1

నియామకాలకు బ్రేక్

విచారణ పూర్తయ్యే వరకు అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వొద్దు

ఆదేశాలు జారీ చేసిన హైకోర్టు

ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు అవకాశం

2

5 లక్షల మందికి

ఉపాధి కల్పించడమే లక్ష్యం

- హైదరాబాద్ ప్రగతిని మరింత వేగవంతం చేయాలి
- ఐటీ రంగంలో ఏఐ టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి
- ఐటీ నాలెడ్జ్ హబ్‌పై సమీక్షా సమావేశంలో మంత్రులు

2

రాష్ట్రపతికి ఎలా ఆదేశాలిస్తారు?

- డెడ్‌లైన్ ప్రకారం పనిచేయాలని ఆదేశించడం సరికాదు
- అలా ఆదేశాలు ఇచ్చే అధికారం కోర్టులకు లేదు
- సుప్రీంకోర్టు వ్యాఖ్యలను తప్పుపట్టిన ఉపరాష్ట్రపతి
- న్యాయవ్యవస్థకు ఆర్టికల్ 142 ఓ న్యూక్లియర్ మిస్సైల్‌గా మారిందని వ్యాఖ్య

న్యూఢిల్లీ: రాష్ట్రపతి, గవర్నర్లను ఉద్దేశిస్తూ ఇటీవల అత్యున్నత న్యాయ స్థానం కొన్ని కీలక వ్యాఖ్యలు చేసింది. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు పంపే బిల్లులను డెడ్‌లైన్‌లోగా క్లియర్ చేయాలని రాష్ట్రపతి, గవర్నర్లకు ఇటీవల సుప్రీంకోర్టు సూచించింది. సుప్రీంకోర్టు చేసిన ఆ వ్యాఖ్యలను ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ తప్పుపట్టారు. న్యాయ వ్యవస్థ వ్యవహరించిన తీరును ఆయన ఖండించారు. రాష్ట్రపతికి ఆదేశాలు ఇచ్చే అధికారం.. మిగతా2లో...

కేసీఆర్ కృషితోనే..

బంజారాల బతుకులు మారినయ్

- రాష్ట్రంలోని బంజారాల ఆశీస్సులు కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీపై ఉన్నాయి
- ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్ కల్పించి కేసీఆర్ చరిత్ర సృష్టించారు
- 3వేలకుపై తాండాలను గ్రామ పంచాయతీలుగా మార్చారు
- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

2

2

తెలంగాణ సంస్కృతి, చారిత్రక వైభవం చాటి చెప్పేలా..

మిస్ వరల్డ్ పోటీలు

- విదేశీ పర్యాటకులను ఆకర్షించడం ద్వారా పర్యాటకరంగం అభివృద్ధి
- తద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయి
- రాష్ట్ర ఆర్థిక వృద్ధికి దోహద పడుతుంది
- అధికారులకు మంత్రి జూపల్లి ఆదేశం

ప్రభుత్వ ఆసుపత్రుల్లో

నార్మల్ డెలివరీలు మరింత పెంచాలి

- సరైనకారణం లేకుండా సిజేరియన్ డెలివరీలు చేస్తున్న ప్రైవేట్ ఆస్పత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- సి-సెక్షన్ ఆడిట్‌ను మరింత పకడ్బందీగా నిర్వహించాలి
- అర్హతలున్న వైద్యులకు పదోన్నతులు కల్పించాలి
- వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

2

వక్ఫ్ చట్టబద్ధతపై
'సుప్రీం' స్టేటస్ కో..!

(మొదటి పేజీ తరువాయి)

ధర్మాసనం అంగీకరించింది. తదుపరి విచారణ వరకు అప్పటి వరకు వక్ఫ్ ఆస్తులను డీనోటిఫై చేయబోమని కేంద్రం తెలిపింది. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు కేసు విచారణను మే 5వ తేదీకి వాయిదా వేసింది. వక్ఫ్ కౌన్సిల్‌లో ముస్లిమేతరులను సభ్యులుగా నియమించొద్దని సర్వోన్నత న్యాయస్థానం కేంద్రానికి సూచించింది. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కేంద్రం తరపున వాదనలు వినిపించారు.ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా ఉందన్నారు. గ్రామాలకు గ్రామాలను వక్ఫ్ ఆస్తులుగా, వ్యక్తిగత ఆస్తులను తీసుకున్నారన్నారు. ఇది ప్రజలపై ప్రభావం చూపుతుందని తెలిపారు. మధ్యంతర ఉత్తర్వులపై స్టే విధించాలన్న అభిప్రాయంపై ఆయన స్పందిస్తూ.. చట్టంపై స్టే విధించడం కఠినమైన నిర్ణయమవుతుందని అభిప్రాయపడ్డారు. కోర్టు ఎదుట కొన్ని పత్రాలతో ప్రాథమిక సమాధానం దాఖలు చేసేందుకు వారం రోజులు సమయం కావాలని కోరారు. అప్పటి వరకు బోర్డు, కౌన్సిల్ నియామకం ఉండదని సొలిసిటర్ జనరల్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా స్పందిస్తూ తాము పరిస్థితి మారిపోవాలని కోరుకోవడం లేదని.. ఐదేళ్ల వరకు ప్రొవిజెన్స్ ఉన్నాయని తమకు తెలుసునన్నారు. వాటిని తాము స్టే చేయబోవడం లేదన్నారు. మళ్లీ సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా స్పందిస్తూ తమ వాదనలు వినాలని సీజేఐని కోరారు. వారం రోజుల్లో ఎలాంటి మార్పు ఉండదని.. తాము ఎలాంటి నాయమకాలు చేపట్టబోమన్నారు. మళ్లీ సీజేఐ జోక్యం చేసుకుంటూ తదుపరి విచారణ వరకు ఎలాంటి మార్పులుండొద్దని చెప్పగా.. ఎస్‌జీ మెహతా స్పందిస్తూ ఏ రాష్ట్రమైనా నియామకాలు చేస్తే చట్టబద్ధంగా పరిగణించకూడదన్నారు.

తెలంగాణలో గ్రూపు-1
నియామకాలకు బ్రేక్

విశ్వంభర, హైదరాబాద్ : తెలంగాణలో గ్రూపు 1 నియామకాలకు హైకోర్టు బ్రేక్ వేసింది. విచారణ పూర్తయ్యే వరకు అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వొద్దని ఆదేశాలు చేసింది. అయితే.. అప్పటివరకు ఎంపిక అయిన అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తిచేసుకోవడానికి అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొంది. కాగా, గ్రూపు 1 పరీక్షలో అవకతవకలు జరిగాయంటూ దాదాపు 20 మంది హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. గురువారం ఈ పిటిషన్లను విచారణకు స్వీకరించిన కోర్టు.. తుది విచారణ పూర్తయ్యే వరకు అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వొద్దని ఆదేశించింది.

మరోవైపు.. గతకొన్ని రోజులుగా గ్రూపు 1పై రాజకీయ రచ్చ నడుస్తోంది. గ్రూప్ 1 పరీక్షపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి తీవ్ర ఆరోపణలు చేస్తున్న విషయం తెలిసిందే. గ్రూపు 1 నియామకాల్లో కోట్ల రూపాయల స్కామ్ జరిగిందన్నారు. పరీక్ష రాయని 10 మందికి ఫలితాలు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. పరీక్షను వెంటనే రద్దు చేసి సీబీఐ విచారణ జరిపించాలని కూడా డిమాండ్ చేశారు. ఇలా కౌశిక్‌రెడ్డితో పాటు మరికొందరు విపక్ష నేతలు సైతం గ్రూపు 1పై విమర్శలు గుప్పించిన నేపథ్యంలో రంగంలోకి దిగిన టీజీపీఎస్సీ.. ఆరోపణలను ఖండించింది. కొందరు దురుద్దేశంతోనే గ్రూపు 1 పరీక్షపై అసత్య ప్రచారం చేస్తున్నారని టీజీపీఎస్సీ మండిపడింది. ప్రొటోకాల్ ప్రకారమే నిపుణులతో వాల్యుయేషన్ చేయించినట్లు తెలిపింది.

5 లక్షల మందికి
ఉపాధి కల్పించడమే లక్ష్యం

విశ్వంభర, హైదరాబాద్ : ఐటీ నాలెడ్జ్ హబ్‌పై సచివాలయ వేదికగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబులు అధికారులతో సమీక్షా సమావేశ నిర్వహించారు. పుప్పాలగూడ పరిసరాల్లో 450 ఎకరాల్లో ఐటీ నాలెడ్జ్ హబ్ ఏర్పాట్లపై చర్చించారు. ఐదు లక్షల మంది యువతకు ఉపాధి లభించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రులు పేర్కొన్నారు. హైదరాబాద్ ప్రగతిని మరింత వేగవంతం చేయాలని మంత్రుల సబ్ కమిటీ నిర్ణయం తీసుకున్నది. అంతేకాదు.. ఐటీ రంగంలో ఏఐ టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని కమిటీ నిర్ణయించింది. కాగా, ఐటీ నాలెడ్జ్ హబ్‌కు కేటాయించిన 450 ఎకరాల భూమిని గతంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఐఏఎస్‌లు, రెవెన్యూ, స్పెషల్ పోలీస్ సొసైటీలకు కేటాయించిన విషయం తెలిసిందే. వివిధ సొసైటీలకు 200 ఎకరాల భూ[illegible]0 ఎకరాల భూములు కలిపి ఐటీ హబ్ ఏర్పాటు చేయబోతున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

రాష్ట్రపతికి ఎలా ఆదేశాలిస్తారు?

(మొదటి పేజీ తరువాయి)

కోర్టులకు లేదని ఆయన అన్నారు. రాజ్యాంగంలోని 142వ అధికరణ ద్వారా సుప్రీంకోర్టు ప్రత్యేక అధికారాలు వర్తిస్తాయని, అయితే ఆ అధికరణను ప్రజాస్వామ్య వ్యవస్థలపై ఓ న్యూక్లియర్ మిస్సైల్ తరహా వాడుతున్నట్లు ఆరోపించారు.గురువారం ఢిల్లీలోని వైస్ ప్రెసిడెంట్ ఎంక్లేవ్‌లో జరిగిన 6వ రాజ్యసభ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌లో పాల్గొని ఆయన మాట్లాడారు. భారత రాష్ట్రపతి పదవి చాలా అత్యున్నతమైందని, రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు శపథం చేసి బాధ్యతలు స్వీకరిస్తారన్నారు. ఇటీవల ఓ తీర్పులో రాష్ట్రపతికి సూచన చేశారని, ఇంతకీ మనం ఎక్కడికి వెళ్తున్నామని, దేశంలో ఏం జరుగుతోందని, సున్నితమైన అంశాల్లో మనం చాలా జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ఇలాంటి అంశాలపై కేసు ఫైల్ చేయాలా వద్దా అన్న అంశం సరికాదన్నారు. ఇలాంటి ప్రజాస్వామ్యం కోసం మనం వేడుకోలేదన్నారు.

డెడ్‌లైన్ ప్రకారం పనిచేయాలని రాష్ట్రపతిని ఆదేశించడం సరికాదన్నారు. సుప్రీం వ్యాఖ్యలను పరిశీలిస్తే జడ్జీలే శాసన వ్యవహారాలు చూస్తున్నట్లు ఉందన్నారు. ఎగ్జిక్యూటి ఆదేశాలు అమలు చేస్తున్నట్లు ఉందన్నారు. సూపర్ పార్లమెంట్‌ను జడ్జీలు నడిపిస్తున్నట్లు ఉందన్నారు. దేనికీ బాధ్యత లేనట్లుగా వ్యవహరిస్తున్నారని, ఇది ఈ నేల విధానాలకు వర్తించదు అని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రపతిని ఆదేశించే పరిస్థితి సరికాదు అని, అసలు ఏ ఆధారంగా అలా చేస్తారని ఆయన ప్రశ్నించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 145(3) ప్రకారం మాత్రమే రాజ్యాంగాన్ని ప్రశ్నించే హక్కు ఉందన్నారు. దానికి కూడా అయిదుగురు లేదా అంతకన్నా ఎక్కువ మంది జడ్జీలతో ధర్మాసనం ఏర్పాటు చేయాలన్నారు. న్యాయవ్యవస్థకు ప్రజాస్వామ్య దళాల పట్ల ఆర్టికల్ 142 ఓ న్యూక్లియర్ మిస్సైల్‌గా మారిందన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో నార్మల్ డెలివరీలు మరింత పెంచాలి

విశ్వంభర, తెలంగాణ బ్యూరో: సరైన కారణం లేకుండా సిజేరియన్ డెలివరీలు చేస్తున్న ప్రైవేట్ హాస్పిటల్స్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు సిసెక్షన్ ఆడిట్‌ను మరింత పకడ్బందీగా నిర్వహించాలని ఆయన సూచించారు. గురువారం కోఠీలోని టీజీఎంఎస్ఐడీసీ కార్యాలయంలో వైద్యారోగ్య శాఖ అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ దవాఖాన్లలో నార్మల్ డెలివరీల సంఖ్యను మరింత పెంచాలని మంత్రి స్పష్టం చేశారు. నార్మల్ డెలివరీ వల్ల కలిగే లాభాలను, సి సెక్షన్ వల్ల జరిగే నష్టాలను యాంటి నాటల్ చెకప్స్ సమయం నుంచే గర్భిణులకు, వారి కుటుంబ సభ్యులకు వివరించాలని ఆయన అధికారులకు సూచించారు.నార్మల్ డెలివరీల సంఖ్య పెంచేందుకు, ప్రభుత్వ హాస్పిటల్స్‌లో పనిచేస్తున్న నర్సులకు మిడ్ వైఫరీ ట్రైనింగ్ ఇప్పించాలని మంత్రి ఆదేశించారు. మాతా, శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాల్లో వసతులను మరింత మెరుగు పర్చాలని, ప్రభుత్వ హాస్పిటళ్లలో డెలివరీ చేయించుకునేలా గర్భిణులను ప్రోత్సహించాలని ఆయన పేర్కొన్నారు. ఎండలు, అధిక ఉష్ణోగ్రతల వల్ల హాస్పిటల్స్‌లో

గర్భిణులు, బాలింతలు, పిల్లలు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. అన్ని హాస్పిటల్స్‌లో ఫ్యాన్లు, కూలర్లు ఏర్పాటు చేయాలని, అవసరమైన వార్డులలో ఏసీలు పనిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. అంతేకాకుండా ఫైర్ సేఫ్టీపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన అధికారులను ఆదేశించారు.

ప్రభుత్వ హాస్పిటళ్లలో ఖాళీల భర్తీకి చర్యలు..

ప్రభుత్వ హాస్పిటల్స్‌లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ ప్రక్రియపై మంత్రి ఆరా తీశారు. గతేడాది 8 వేలకు పైగా పోస్టులను భర్తీ చేశామని, మరో 6200లకు పైగా పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతోందని అధికారులు మంత్రికి వివరించారు. ఇందులో డాక్టర్, ల్యాబ్ టెక్నీషియన్, నర్సింగ్ ఆఫీసర్, మల్టిపర్పస్ హెల్త్ అసిస్టెంట్, ఆయుష్ మెడికల్ ఆఫీసర్ తదితర పోస్టులు ఉన్నాయని తెలిపారు. ఈ పోస్టులన్నింటికీ రాత పరీక్షలు పూర్తయ్యాయని, వెంటనే ఫలితాలు విడుదల చేసి, నెల రోజుల్లో భర్తీ ప్రక్రియను పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్లు, నర్సింగ్ ఆఫీసర్లు, ఇతర సిబ్బందికి సకాలంలో ప్రమోషన్లు ఇవ్వాలని అధికారులకు మంత్రి సూచించారు. ప్రమోషన్ల ద్వారా ఖాళీ అయిన పోస్టుల భర్తీకి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో వైద్యారోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చొంగ్తూ, కమిషనర్ ఆర్ వీ కర్ణన్ , టీవీవీపీ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, డీహెచ్ డాక్టర్ రవిందర్ నాయక్ తదితరులు ఉన్నారు.

ఫ్యూచర్ సిటీలో మారుబెనీ
రూ.1,000 కోట్ల పెట్టుబడి

విశ్వంభర, తెలంగాణ బ్యూరో : సీఎం రేవంత్ రెడ్డి బృందంజపాన్ పర్యటనలో తొలి రోజునే కీలకమైన పెట్టుబడుల ఒప్పందం కుదిరింది. జపాన్‌కు చెందిన వ్యాపార దిగ్గజం మారుబెనీ కంపెనీ తెలంగాణలో పెట్టుబడులకు ముందుకొచ్చింది. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో నెక్స్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేసేందుకు మారుబేని కంపెనీ సంసిద్ధత తెలిపింది. టోక్యోలో ఆ కంపెనీ ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు, పెట్టుబడులపై చర్చించారు. దాదాపు రూ. 1,000 కోట్ల ప్రారంభ పెట్టుబడితో మారుబెనీ కంపెనీ ఈ ప్రాజెక్టును చేపట్టనుంది. దశల వారీగా ఫ్యూచర్ సిటీలో 600 ఎకరాల్లో ప్రపంచ స్థాయి, నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్కును అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేసుకుంది. అందుకు సంబంధించిన లెటర్ ఆఫ్ ఇంటెంట్‌పై ముఖ్యమంత్రి సమక్షంలో ప్రభుత్వ అధికారులు, కంపెనీ ప్రతినిధులు సంతకాలు చేశారు.

జపాన్ కంపెనీలతో పాటు ఇతర మల్టీ నేషనల్ కంపెనీలు హైదరాబాద్‌లో తమ తయారీ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు వీలుగా ఈ ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి చేస్తారు. దీంతో దాదాపు రూ. 5,000 కోట్లకు పైగా పెట్టుబడును ఆకర్షించే అంచనాలున్నాయి. మారుబేని ఇండస్ట్రియల్ పార్క్ ప్రధానంగా ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఫార్మా, ప్రెసిషన్ ఇంజినీరింగ్, ఏరోస్పేస్,డిఫెన్స్ రంగాలపై దృష్టి పెడుతుంది. అధునాతన తయారీ రంగాల్లో విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు నైపుణ్యం కలిగిన ఉపాధి అవకాశాలను సృష్టించాలనే తెలంగాణ లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టు చేపడుతారు. చర్చల సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో కొత్తగా అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీకి మారుబేనికి స్వాగతం పలికారు. ఫ్యూచర్ సిటీలో అభివృద్ధి చేసే మొట్టమొదటి పార్కు ఇదేనని అన్నారు. దీంతో తెలంగాణలో దాదాపు 30 వేల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి వస్తాయని, జీవనోపాధి మెరుగుపడుతుందని అన్నారు.

తెలంగాణలో వ్యాపారానికి అనువైన అవకాశాలున్నాయని మారుబేనికి ప్రభుత్వం తరఫున తగినంత మద్దతు ఉంటుందని సీఎం భరోసా ఇచ్చారు. దేశంలోనే మొట్టమొదటి నెట్ జీరో సిటీగా ఫ్యూచర్ సిటీ అభివృద్ధి చెందుతుందని, అందులో మారుబేని పెట్టుబడులకు ముందుకురావటం సంతోషంగా ఉందన్నారు. భారత దేశంతో జపాన్‌కు ఏళ్లకేళ్లుగా ఉన్న స్నేహ సంబంధాల దృష్ట్యా పెట్టుబడిదారులు తెలంగాణను తమ స్వస్థలంగానే భావిస్తారని ముఖ్యమంత్రి మాటిచ్చారు. తెలంగాణ, హైదరాబాద్‌ను అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఎంచుకున్న దార్శనికతకు మారుబేని నెక్స్ట్ జనరేషన్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ దై సకాకురా అభినందించారు. తెలంగాణలో పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శించారు. అక్కడున్న అవకాశాలను వినియోగించుకునేందుకు ముందువరుసలో ఉంటామని అన్నారు.మారుబేని కంపెనీ ప్రపంచవ్యాప్తంగా 65 దేశాలలో 410కి పైగా గ్రూప్ కంపెనీల ద్వారా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఆహారం, వ్యవసాయ ఉత్పత్తులు, లోహాలు, గనులు, ఇంధనం, విద్యుత్తు, కెమికల్స్, మౌలిక సదుపాయాలు, ఫైనాన్స్ లీజింగ్, రియల్ ఎస్టేట్, ఏరోస్పేస్ మరియు మొబిలిటీ రంగాలలో ఈ కంపెనీ అగ్రగామిగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 50,000 మందికి పైగా ఉద్యోగులను నియమించింది.

తెలంగాణ సంస్కృతి, చారిత్రక వైభవం చాటి చెప్పేలా
మిస్ వరల్డ్ పోటీలు

విశ్వంభర, తెలంగాణ బ్యూరో: తెలంగాణ సంస్కృతి, చారిత్రక వైభవం చాటి చెప్పేలా మిస్ వరల్డ్ పోటీలను నిర్వహించాలని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. గురువారం బేగంపేటలోని టూరిజం ప్లాజాలో ప్రపంచ సుందరి పోటీల నిర్వహణపై మంత్రి జూపల్లి కృష్ణారావు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. తెలంగాణ పర్యాటక ప్రాంతాలు, ఆధ్యాత్మిక క్షేత్రాలు, చారిత్రక కట్టడాలను ప్రపంచానికి పరిచయం చేసే వేదికగా అందాల పోటీలను సద్వినియోగం చేసుకోవాలని దిశానిర్దేశం చేశారు.విదేశీ పర్యాటకులను ఆకర్పించడం ద్వారా పర్యాటక రంగ అభివృద్ధి తద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు రాష్ట్ర ఆర్థిక వృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 20కి పైగా వేదికల్లో వివిధ కార్యక్రమాల నిర్వహణకు ఏర్పాట్లు చేసినట్లు అధికారులు వివరించారు. వివిధ వేదికల్లో వేడుకలు నిర్వహిస్తున్నందున ఆయా ప్రభుత్వ విభాగాల అధి

కారులు సమన్వయం చేసుకోవాలని, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర అధికార యంత్రాంగం సమిష్టిగా పని చేయాలని సుచించారు.మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులు, ప్రజలను ఇందులో భాగాస్వాములను చేయాలన్నారు. ఈ సమీక్షలో పర్యాటక శాఖ సెక్రటరీ స్మితా సబర్వాల్, పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండీ ప్రకాష్‌రెడ్డి, పర్యాటక శాఖ డైరెక్టర్ జెండాగే హనుమంత్ కొండిబా, క్రీడా ప్రాధికార సంస్థ ఎండీ సోని బాలదేవి, యుజవన సర్వీసుల శాఖ డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్లు, భాషా, సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, నిర్వహకులు, తదితరులు పాల్గొన్నారు.ప్రపంచం ఎంత శరవేగంగా అభివృద్ధి చెందుతుంటే అంతే వేగంతో ఆతిథ్య, టూరిజం రంగాలు కూడా వృద్ధి చెందుతున్నాయని జూపల్లి కృష్ణారావు అన్నారు. ఈ రంగంలో ఉపాధి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని తెలిపారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ (నిథిమ్)లో యూరోపియన్ యూనియన్ సహకారంతో నిథిమ్ ఆద్వర్యంలో నడుస్తున్న సిపాస్ ప్రాజెక్ట్ కు సంబంధించిన టూరిజం స్టేక్‌హోల్డర్స్ వర్క్‌షాప్‌ను మంత్రి జూపల్లి కృష్ణారావు లాంఛనంగాప్రారంభించారు. అనంతరం సిపాస్ వెబ్ సైట్‌ను ఆవిష్కరించారు. యూరోపియన్ ప్రాజెక్ట్‌ను అమలు చేయడానికి చొరవ తీసుకున్నందుకు నిథమ్ డైరెక్టర్ జెండాగే హనుమంత్ కొండిబాను మంత్రి జూపల్లి అభినందించారు.

అమరావతి పర్యటనకు ప్రధాని మోడీ
షెడ్యూల్ ఖరారు

విశ్వంభర, అమరావతి: రాజధాని అమరావతి నిర్మాణాల పునః ప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్ర మోడీ షెడ్యూల్ ఖరారైంది. మే 2న సాయంత్రం 4 గంటలకు రాజధాని పనులను ఆయన ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమం కోసం రాష్ట్ర ప్రభుత్వం.. సచివాలయం వెనక బహిరంగ సభ వేదికను ఎంపిక చేసింది. అక్కడి నుంచే పనుల పునః ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఉమ్మడి గుంటూరు, కృష్ణా, ప్రకాశం, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి ప్రజలు హాజరయ్యేలా కార్యాచరణ రూపొందించారు. ప్రధాని పర్యటన ఏర్పాట్ల కోసం మంత్రుల కమిటీని కూడా ప్రభుత్వం నియమించింది. భద్రతా ఏర్పాట్లను ఎస్పీజీ బృందం పర్యవేక్షిస్తోంది. మరోవైపు ఈ కార్యక్రమానికి 5 లక్షల మంది హాజరవుతారనే అంచనాతో ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, పర్యటన నోడల్ అధికారి వీరపాండ్యన్ అధికారులను ఆదేశించారు. ప్రజలు, ప్రముఖులు సభా ప్రాంగణానికి చేరుకునేలా 9 రహదారులను గుర్తించామని వెల్లడించారు. ఆయా రహదారులపై ఎక్కడా వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

కే2-18బీ గ్రహంపై జీవం ఆనవాళ్లు

విశ్వంభర, హైదరాబాద్: భూమి లాంటి మరో లోకం ఉన్నట్లు ఖగోళ శాస్త్రవేత్తలు కనుగొన్నారు. జీవానికి మూలమైన కణజాలం ఆ గ్రహంపై ఉన్నట్లు గుర్తించారు. భారత సంతతి ఖగోళ శాస్త్రవేత్త ప్రొఫెసర్ నిక్కు మధుసూదన్‌ఆధ్వరంలో కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు ఆ విషయాన్ని శోధించారు. మన సౌర కుటుంబానికి ఆవల ఉన్న కే218బీ గ్రహంపై.. జీవం ఆనవాళ్లు ఉన్నట్లు అనుమానిస్తున్నారు. భూమి మీద చిన్న చిన్న జీవాలు ఉత్పత్తి చేసే కణాలకు చెందిన సిగ్నల్స్ ఆ గ్రహంపై గుర్తించినట్లు శాస్త్రవేత్తలు తమ స్టడీలో పేర్కొన్నారు. ద ఆస్ట్రోఫిజికల్ జర్నల్ లెటర్స్‌లో ఆ పరిశోధన అంశాలను పబ్లిష్ చేశారు. జీవంతో సంబంధం ఉన్న రసాయనాలను ఆ ప్లానెట్‌పై రెండో సారి గుర్తించినట్లు శాస్త్రవేత్తలు చెప్పారు. ఆ గ్రహంపై ఉన్న వాతావరణంలో ఆ రసాయనాలు ఉన్నట్లు నిర్ధారించారు. నాసాకు చెందిన జేమ్స్ వెబ్ స్పేస్ టెలిస్కోప్ ద్వారా ఆ రసాయనాలను గుర్తించారు. అయితే ఆ కెమికల్స్‌పై స్టడీ చేసేందుకు మరింత డేటా అవసరం ఉంటుందని ఖగోళ శాస్త్రవేత్తలు వెల్లడిస్తున్నారు. త్వరలోనే మరింత ఆసక్తికరమైన సమాచారం వస్తుందని ఆశిస్తున్నట్లు పరిశోధకుడు ప్రొఫెసర్ మధుసూదన్ తెలిపారు. జీవం ఉన్నట్లు చెప్పేందుకు చాలా బలమైన ఆధారం దొరికిందని, అయితే ప్రస్తుతం అందిన సిగ్నల్‌ను ధ్రువీకరించేందుకు మరో రెండేళ్లు పట్టే అవకాశం ఉన్నట్లు చెప్పారు.

కే218బీ గ్రహం.. భూమి కన్నా రెండున్నర రెట్ల పెద్ద సైజులో ఉంటుంది. సుమారు 700 ట్రిలియన్ల మైళ్ల దూరంలో ఉంది. అంటే దాదాపు 124 కాంతి సంవత్సరాల దూరం అన్నమాట. ఏ మానవుడు కూడా తన జీవిత కాలంలో అంత దూరం ప్రయాణించలేడని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఆ గ్రహం ఓ చిన్నపాటి ఎర్రటి సూర్యుడి చుట్టు చక్కర్లు కొడుతోందని, ఆ సూర్యుడి నుంచి వెళ్లిన కాంతిని స్టడీ చేసి అక్కడి వాతావరణంలో భూమిలాంటి రసాయనాలు ఉన్నట్లు గుర్తించామన్నారు.

జీవానికి సంబంధమైన డైమిథైల్ సల్ఫైడ్ (డీఎంఎస్), డైమిథైల్ డైసల్ఫైడ్ (డీఎండీఎస్) అక్కడి వాతావరణంలో ఉన్నట్లు శాస్త్రవేత్తలు తేల్చారు. అయితే భూమ్మీద ఈ వాయువులను సముద్ర మొక్కలు, బ్యాక్టీరియా రిలీజ్ చేస్తాయని పేర్కొన్నారు. కానీ కే218బీ గ్రహంపై భారీ స్థాయిలో ఆ వాయువులు ఉన్నాయని, ఇది ఆశ్చర్యానికి గురిచేస్తున్న అంశమని ప్రొఫెసర్ మధుసూదన్ తెలిపారు. భమిమీద ఉన్న వాయువు కన్నా వెయ్యి రెట్లు ఎక్కువగా ఉన్నట్లు ఆయన వెల్లడించారు.

ఇదే పరిశోధన బృందంలో భాగస్వామిగా ఉన్న కార్డిఫ్ యూనివర్సిటీ ఖగోళ శాస్త్రవేత్త డాక్టర్ సుబిర్ సర్కార్ కూడా కీలక విషయాన్ని చెప్పారు. కే218బీ గ్రహంపై సముద్రం ఉన్నట్లు పరిశోధనల ద్వారా తెలుస్తోందని, దీంతో అక్కడ జీవం కూడా ఎక్కువే ఉంటుందని అనుమానిస్తున్నట్లు తెలిపారు. కానీ ఇప్పుడే ఎటువంటి విషయాన్ని నిర్ధారించలేమన్నారు. జీవానికి అనువైన వాయువులు ఆ గ్రహంపై ఉన్నాయంటే, ఆ గ్రహంపై ఆ వాయువులు ఎలా పుడుతున్నాయో తెలుసుకోవాల్సి ఉంటుందని ఎడిన్‌బర్గ్ వర్సిటీ ప్రొఫెసర్ క్యాథరిన్ హేమాన్స్ తెలిపారు. డీఎంఎస్, డీఎండీఎస్ వాయువులు.. జీవం లేని వాటి నుంచి కూడా ఉత్పత్తి అవుతాయా లేదా అన్న కోణంలో ఇప్పుడు శాస్త్రవేత్తలు పరీక్షించే పనిలో పడినట్లు తెలుస్తోంది.

కేసీఆర్ కృషితోనే బంజారాల బతుకులు మారినయ్

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

విశ్వంభర, హైదరాబాద్ : బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ కృషితోనే తెలంగాణలో బంజారాల బతుకులు మారాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. అఖిల భారత బంజారాల ఆధ్యాత్మిక గురువు, పౌరాదేవీ పీఠాధిపతి చంద్రశేఖర్ మహారాజ్ గురువారం ఎమ్మెల్సీ కవిత నివాసానికి వచ్చారు. ఆయనకు ఎమ్మెల్సీ కవిత, బీఆర్ఎస్ నేతలు ఘన స్వాగతం పలికారు. ఆయనను సన్మానించి.. ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ తమ ఆహ్వానాన్ని మన్నించి వచ్చినందుకు చంద్రశేఖర్ మహారాజ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఆయన ఆశీర్వాదం తీసుకోవడం సంతోషంగా ఉందని, వారి ఆశీర్వాదాలు తెలంగాణ రాష్ట్రంపై ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలోని బంజారాల ఆశీస్సులు కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీపై ఉన్నాయని తెలిపారు.బంజారాల అభివృద్ధికి సంక్షేమానికి బీఆర్ఎస్ పార్టీ హయాంలో కేసీఆర్ కృషి చేశారని తెలిపారు. బంజారా బిడ్డల పిల్లలకు విద్య, ఉపాధి అవకాశాలను మెరుగుపర్చడానికి కేసీఆర్ ఎన్నో చర్యలు తీసుకున్నారని వివరించారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం సహకరించుకున్నా ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్ కల్పించి కేసీఆర్ చరిత్ర సృష్టించారని స్పష్టం చేశారు. బంజారాలకు ఆత్మగౌరవ భవనాన్ని నిర్మించామని, 3వేలకుపై తాండాలను గ్రామ పంచాయతీలుగా మార్చామని తెలిపారు. దేశంలోనే తొలిసారిగా సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించిన గొప్ప వ్యక్తి కేసీఆర్ అని చెప్పారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్, మాజీ ఎంపీ కవిత, మాజీ ఎమ్మెల్యే చంద్రవతి, హరిప్రియ నాయక్, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు వాల్యా నాయక్, రాంబల్ నాయక్, రామచంద్ర నాయక్, రూప్ సింగ్, పలువురు బంజారా కులపెద్దలు పాల్గొన్నారు.

దేశంలోనే రోల్‌మోడల్‌గా ‘భూ భారతి’ చట్టం

- ధరణిలో తమ భూమి నమోదు కాలేదని బీఆర్ఎస్ నేతలే చెబుతున్నారు
- లోపాలను సరిదిద్దాలని మాజీ మంత్రులు కోరుతున్నారు
- పేదలకు అండగా ఉండేందుకు ఈ చట్టం తీసుకువచ్చాం : మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

విశ్వంభర, మద్దూరు: ధరణిలో తమ భూమి నమోదు కాలేదని బీఆర్ఎస్ నేతలే చెబుతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. నారాయణపేట జిల్లా మద్దూరు మండలం ఖాజీపూర్‌లో ‘భూభారతి’పై ఏర్పాటు చేసి రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాడారు. ‘‘ధరణి లోపాలను సరిదిద్దాలని మాజీ మంత్రులు కోరుతున్నారు. వివరాలు తప్పుగా నమోదయ్యాయని చెబుతున్నారు. భూభారతి బిల్లు అసెంబ్లీలో పెడితే మాత్రం అడ్డుకునే ప్రయత్నం చేశారు. పేదలకు అండగా ఉండేందుకు ఈ చట్టం తీసుకువచ్చాం. భూ భారతి చట్టం దేశంలోనే రోల్‌మోడల్ కాబోతోంది. ధరణి అమలులో ఉన్నప్పుడు అధికారుల వద్దకే ప్రజలు వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు అధికారులే ప్రజల వద్దకు వస్తున్నారు. ఒక్క రూపాయి లేకుండా దరఖాస్తు చేసే అవకాశం వచ్చింది. పేదలకు చెందిన వేల ఎకరాలను గత ప్రభుత్వం కొల్లగొట్టింది. గతంలో కొల్లగొట్టిన భూములపై ఆడిట్ చేసి పేదలకు పంచుతాం. అసైన్డ్ భూముల్లో సాగు చేసుకుంటున్న అర్హులైన పేదలకు ఇస్తాం. కోర్టులో లేని భూముల సమస్యలను భూభారతి ద్వారా పరిష్కరిస్తాం. గతంలో పాసు పుస్తకం ప్రకారం కాకుండా భూమి ఎక్కువో.. తక్కువో ఉండేది’’ అని పొంగులేటి అన్నారు.

మోడీ, అమిత్ షాలపై మాట్లాడే.. నైతిక హక్కు మీకు లేదు

- బీజేపీ నేత రామచంద్రరావు ఫైర్

విశ్వంభర, హైదరాబాద్ : కాంగ్రెస్ పార్టీ నాయకులకు మోడీ, అమిత్ ల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని, ముందు మీ నాయకులు జైలుకు పోకుండా చూసుకోవాలని మాజీ ఎమ్మెల్సీ, బీజేపీ నేత ఎన్. రామచంద్రరావు అన్నారు. ఈడీ కార్యాలయం వద్ద జరిపిన నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు చేసిన వ్యాఖ్యలపై స్పందించిన ఆయన.. సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడుతూ.. బోఫోర్స్ కుంభకోణం మొదలు ఎన్నో స్కాముల్లో కాంగ్రెస్ పార్టీ కొన్ని లక్షల కోట్లు దోచుకున్నదని అన్నారు.స్కామ్‌స్టర్ల పార్టీ కాంగ్రెస్ అని, నేషనల్ హెరాల్డ్ కేసులో పాట్నా, లక్నో, ఢిల్లీ, ముంబైలలో కొన్ని వేల కోట్ల ఆస్తులను కాంగ్రెస్ పార్టీకి చెందిన సోనియా గాంధీ , రాహుల్ గాంధీ మింగేశారని ఆరోపించారు. ఇలాంటి కాంగ్రెస్ పార్టీ బీజేపీని అప్రతిష్ఠ పాలు చేయాలనే ఉద్దేశంతో దేశ వ్యాప్తంగా నిరసనలు తెలుపుతున్నారని, దేశ సంపదను లూటీ చేసిన మీకు ఆందోళనలు చేసే హక్కు లేదని మండిపడ్డారు. దేశ సంపదను దోచుకున్నందుకే ఈడీ కాంగ్రెస్ నేతలపై కేసులు నమోదు చేసిందని, ఈడీ సాక్ష్యాలతో ముద్దాయిలుగా తేలారని, జైలుకు వెళ్లి బెయిల్ కూడా తీసుకున్నారని తెలిపారు.కాంగ్రెస్ వాళ్ల బతుకులు, చరిత్ర దేశం చూసింది కాబట్టే దేశమంతా కాంగ్రెస్ ముక్త్ భారత్ కోరుకుంటోందని అన్నారు. నిరసనల సందర్భంగా బీజేపీ నేతలపై కాంగ్రెస్ నాయకులు వాడే భాషను ఆయన ఖండించారు. టీవీ ఛానళ్లలో పాకిస్థాన్ జిందాబాద్ అన్న వ్యక్తి, పాకిస్థాన్ అంటే నాకిష్టం అన్న వ్యక్తి ప్రధాని మోడీ , అమిత్ షా లపై నోరు పారేసుకుంటారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందు మీ నాయకులు జైలుకు పోకుండా చూసుకోవాలని, మూడు సార్లు ప్రజలు పక్కన పార్టీ మీదని, మీరు బీజేపీ నేతలపై మాట్లాడతారా అంటూ ఫైర్ అయ్యారు. మీ నాయకులు దొంగలు, అవినీతి పరులు, దేశాన్ని దోచుకున్నవారని, వారికి మద్దతు ఇస్తున్న మీకు మోడీ, అమిత్ షాల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని మాజీ ఎమ్మెల్సీ వ్యాఖ్యానించారు.

ఆ ఫార్మాసిస్టులను

జూన్ 30 వరకు కొనసాగించాలి..

హైకోర్టు కీలక ఆదేశాలు

విశ్వంభర, తెలంగాణ బ్యూరో: రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ఆయుష్ కేంద్రాలలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఆయుష్ ఫార్మసిస్టులను డిస్కంటిన్యూ చేయొద్దని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది మార్చి 28న జారీ చేసిన జీవో నెంబర్ 65 వల్ల ప్రస్తుతం ఫార్మసిస్ట్ గా పని చేస్తున్న 62 మంది ఉద్యోగం కోల్పోయే అవకాశం ఉందని ఆయుష్ ఎన్ఆర్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్ ఫార్మసిస్టులు హైకోర్టును ఆశ్రయించారు. భవిష్యత్తులో మరో 275 మంది ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉందని పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై ఈ నెల 11 వతేదిన విచారణ చేపట్టిన హైకోర్టు ఆయుష్ కాంట్రాక్ట్ ఫార్మాసిస్టులను ఈ ఏడాది జూన్ 30వ తేదీ వరకు డిస్కంటిన్యూ (డిస్టర్బ్) చేయొద్దని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని గురువారం ప్రభుత్వానికి సూచించింది.ఆయుష్ విభాగానికి సంబంధించిన 308 పోస్టుల భర్తీ కోసం వారి విద్యార్హతను హలోపతిక్ డాక్టర్ ఇన్ ఫార్మసీ, డి ఫార్మసీ, బీఫార్మసీ గా సర్వీసు రూల్స్ ను మార్చుతూ ప్రభుత్వం మార్చి 28న జీవోను విడుదల చేసిందని ఆయుష్ ఫార్మసిస్టులు చెబుతున్నారు. దీనిపై ఆయుష్ ఫార్మసిస్టులు అభ్యంతరం తెలిపారు. తమ ఉద్యోగాలు, జీవితాలను ఇబ్బందికి గురి చేసే ఈ జీవోను రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఆయుష్‌లో దాదాపు 30 ఏళ్లుగా రెగ్యులర్ ఆయుష్ ఫార్మసిస్ట్ పోస్టుల భర్తీలు జరగలేదని తెలుపుతున్నారు. ఈ ఏడాది ఆయుష్ ఫార్మసిస్టుల ఉద్యోగాలను భర్తీ చేసేందుకు ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ లో పేర్కొందని అంటున్నారు. ఈ పోస్టుల కోసం ఆయుష్ డిప్లమా ఇన్ ఫార్మసిస్ట్ అనే కోర్సు ఉత్తీర్ణులై ఉండాలని పేర్కొందని, కానీ ఆ కోర్సు రాష్ట్రంలో ఇప్పటివరకు లేదని తెలుపుతున్నారు. ఆయుష్ శాఖ, ఆరోగ్యశాఖ చేసిన తప్పును కపిపుచ్చుకునేందుకు అలోపతి, ఫార్మసీ, ఫార్మా డి చేసిన అభ్యర్థులతో ఈ పోస్టులను భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 65 ను తీసుకొచ్చిందని ఆయుష్ డిపార్ట్మెంట్ లో ఏండ్ల తరబడి పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఫార్మాసిస్టులు ఆరోపిస్తున్నారు.

మళ్లీ తడబడ్డ హైదరాబాద్

సొంతగడ్డపై సత్తాచాటిన ముంబయి

ముంబయి: ఐపీఎల్ (IPL) 18 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఐదో ఓటమి చవిచూసింది. వాంఖడే వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఎస్‌ఆర్‌హెచ్‌పై ముంబయి ఇండియన్స్ 4 వికెట్ల తేడాతో నెగ్గింది. తొలుత హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 162 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ముంబయి 18.1 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఆ జట్టులో విల్ జాక్స్ (36; 26 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు), ర్యాన్ రికెల్టన్ (31; 23 బంతుల్లో 5 ఫోర్లు), రోహిత్ శర్మ (26; 16 బంతుల్లో 3 సిక్స్‌లు), సూర్యకుమార్ యాదవ్ (26; 15 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు), హార్దిక్ పాండ్య (21; 9 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్) రాణించారు. హైదరాబాద్ బౌలర్లలో కమిన్స్ 3, ఎషాన్ మలింగ 2, హర్షల్ పటేల్ ఒక వికెట్ తీశారు. ముంబయికి ఇది వరుసగా రెండో విజయం. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టిన విల్ జాక్స్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

తొలుత టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్.. ముంబయి బౌలర్ల ధాటికి 162 పరుగులకే పరిమితం అయింది. ఓపెనర్ అభిషేక్ శర్మ (40; 28 బంతుల్లో 7 ఫోర్లు), హెన్రిచ్ క్లాసెన్ (37; 28 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) మాత్రమే రాణించారు. ట్రావిస్ హెడ్ (28; 29 బంతుల్లో 3 ఫోర్లు) పరుగులు చేయడంలో ఇబ్బంది పడ్డాడు. ఇషాన్ కిషన్ (2) సింగిల్ డిజిట్ స్కోరుకే వెనుదిరిగాడు. నితీశ్ కుమార్ రెడ్డి (19) పరుగులు చేశాడు. చివర్లో అనికేత్ వర్మ (18*; 8 బంతుల్లో 2 సిక్స్‌లు) మెరుపులు మెరిపించాడు. ముంబయి బౌలర్లలో విల్ జాక్స్ 2, హార్దిక్ పాండ్య, జస్‌ప్రీత్ బుమ్రా, ట్రెంట్ బౌల్ట్ ఒక్కో వికెట్ పడగొట్టారు.

ఇన్నింగ్స్ తొలి బంతికే జీవదానం అందుకున్న ఓపెనర్ అభిషేక్ దూకుడుగా ఆడాడు. నిలకడగా బౌండరీలు బాదాడు. దీపక్ చాహర్ వేసిన ఐదో ఓవర్‌లో హ్యాట్రిక్ ఫోర్లు కొట్టాడు.

ఈ క్రమంలో ఏడు ఓవర్లకు హైదరాబాద్ 53/0తో మెరుగైన స్థితిలో నిలిచింది. కానీ, హార్దిక్ పాండ్య బంతి అందుకున్నప్పటి నుంచి సన్‌రైజర్స్ పరుగుల వేగం నెమ్మదించింది. హార్దిక్.. ఇన్నింగ్స్ ఎనిమిదో ఓవర్‌లో అభిషేక్‌ను వెనక్కి పంపాడు. ఆ వెంటనే విల్ జాక్స్ బౌలింగ్‌లో ఇషాన్ కిషన్ స్టంపౌటయ్యాడు.

ట్రావిస్ హెడ్ క్రీజులో ఉన్నా బ్యాట్ ఝుళిపించలేకపోయాడు. హెడ్‌ను జాక్స్ ఔట్ చేశాడు. నితీశ్ కూడా దూకుడుగా ఆడలేకపోయాడు. దీంతో 1116 ఓవర్ల మధ్య 37 పరుగులే వచ్చాయి. 17వ ఓవర్‌లో నితీశ్‌ను బౌల్ట్ పెవిలియన్‌కు పంపాడు. దీపక్ చాహర్ వేసిన 18 ఓవర్‌లో క్లాసెన్ వరుసగా 6, 4, 4, 6 బాదేయడంతో స్కోరు బోర్డులో కదలిక వచ్చింది. దూకుడు మీదున్న క్లాసెన్‌ను బుమ్రా క్లీన్‌బౌల్డ్ చేశాడు. హార్దిక్ వేసిన చివరి ఓవర్‌లో అనికేత్ రెండు సిక్స్‌లు, కమిన్స్ (8*) ఒక సిక్స్ బాదడంతో స్కోరు 160 దాటింది.

ఘనంగా మణిద్వీపం కార్యాలయం ప్రారంభం

విశ్వంభర, సికింద్రాబాద్ : శ్రీ వాసవి మహిళా సంఘం హైద్రాబాద్, స్త్రీ స్వయం ఉపాధి కల్పన ట్రస్ట్ సంయుక్తంగా మణిద్వీపం అనే సంస్థ కార్యాలయాన్ని పీజీ రోడ్ , సికింద్రాబాద్ లో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ప్రాజెక్ట్ చైర్ పర్సన్ ఆర్యవైశ్య మహాసభ మహిళా అధ్యక్షురాలు ఉప్పల శారద , మహాసభ జనరల్ సెక్రటరీ కాచం సుష్మ ప్రారంభోత్సవంలో పాల్గొని శ్రీ వాసవి మహిళా సంఘం హైద్రాబాద్ , స్త్రీ స్వయం ఉపాధి కల్పన ట్రస్ట్ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వారికి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యాలయ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా సరోజ వివేక్ వెంకటస్వామి హాజరై ప్రారంభించారు. శ్రీ వాసవి మహిళా సంఘం హైద్రాబాద్ ప్రెసిడెంట్ మ్యాడం కళాప్రియ , జనరల్ సెక్రటరీ న్యాలమదుగుల మౌషమి గుప్త , ట్రేజరర్ కోటగిరి కృష్ణ కుమారి. స్త్రీ స్వయం ఉపాధి కల్పన ట్రస్ట్ చైర్ పర్సన్ ప్రొద్దుటూరి శివ కుమారి, జనరల్ సెక్రటరీ తాతవర్తి విజయలక్ష్మి, ట్రేజరర్

మోదీ రాజేశ్వరి సంస్థ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అడ్ వైసర్స్ డా. అనంతలక్ష్మి సలికే , కొత్రికే విజయ గుప్త , సోమ నాగవర్ధిని, హాజరయ్యారు.

వీ3 న్యూస్ ఛానల్ కరెస్పాండంట్ ఏలే మహేష్ నేత తమ్ముడు ఏలే సాయినాథ్ - శ్రీనవ్య వివాహ మహోత్సవం మే 1 న చండూరులో జరగనుంది. వీ3 న్యూస్ ఛానల్ , విశ్వంభర దిన పత్రిక సంస్థల సీఎండీ డా. కాచం సత్యనారాయణ - ఆర్య వైశ్య మహా సభ మహిళా విభాగ్ జనరల్ సెక్రటరీ కాచం సుష్మ దంపతులను ఆహ్వానిస్తూ పెండ్లి పత్రికను వారి నివాసంలో అందజేశారు.

- విశ్వంభర, హైదరాబాద్

సోనియా, రాహుల్ గాంధీ పై అక్రమ కేసులు అన్యాయం

- లోక్ సభలో రాహుల్ గాంధీని ఎదుర్కొనే దమ్ము లేకనే తప్పుడు కేసులు
- కుల గణన ద్వారా దేశ ప్రజలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం
- కాంగ్రెస్ కల్పించే మహోన్నత లక్ష్యాన్ని అడ్డుకోవడానికే బీజేపీ కుట్రలు
- తెలంగాణ ఉద్యమకారుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు హనీఫ్ అహ్మద్

విశ్వంభర, మహబూబ్ నగర్: నేషనల్ హెరాల్డ్ పత్రిక నిర్వహణలో భాగంగా యంగ్ ఇండియా ట్రస్ట్ స్థాపించిన కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ, ఆమె తనయుడు, లోక్సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తప్పుడు పద్ధతిలో దొడ్డి దారిన అక్రమ కేసులు బనాయించిందని తెలంగాణ ఉద్యమకారుడు, ప్రముఖ సామాజికవేత్త, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అహ్మద్ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆయన మహబూబ్ నగర్ లో మీడియాతో మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపులు భాగంగా ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీపై తప్పుడు కేసులు బనాయించి ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. నేషనల్ హెరాల్డ్ పత్రికను స్వాతంత్రోద్యమానికంటే ముందే తొలి భారత ప్రధాని జవహర్లాల్ నెహ్రూ స్థాపించారని గుర్తు చేశారు. ఆ తర్వాత ఆ పత్రిక దేశవ్యాప్తంగా కొనసాగిందని పేర్కొన్నారు పత్రిక నిర్వహణ క్రమంలో ఇన్ ఇండియా సొసైటీని ఏర్పాటు చేసి పత్రిక నిర్వాహణకు నిధులు సమీకరించిన విషయాన్ని బీజేపీ ప్రభుత్వం తప్పుగా చిత్రీకరించి మచ్చలేని మహానాయకులైన కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లపై దేశ ప్రజల్లో తప్పుడు అభిప్రాయాన్ని కలిగించేందుకు కుట్రపూరితంగా వ్యవహరిస్తూ కేసులు నమోదు చేస్తున్నదని చేసిందని విమర్శించారు. ఇన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ ను ఉసిగొలిపి వారిని జైలు పాలు చేసేందుకు కుట్ర పన్నుతున్నదని ఆరోపించారు. తక్షణమే ఈ తప్పుడు కేసులను ఉపసంహరించుకోవాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ ప్రపంచం గర్వించదగ్గ ఒక గొప్ప ప్రజాస్వామ్యవాది అని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళల, రైతు, యువకుల హక్కుల కోసం ఆయన గళమెత్తిన తీరు ప్రపంచ దేశాల సైతం ప్రశంసిస్తున్నాయని తెలిపారు. లౌకిక ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది రాయిగా పేర్కొనే భారతదేశాన్ని సంఘ్ పరివార్ శక్తుల చర్యలు దేశాన్ని తలదించుకునేలా చేస్తున్నాయని మండిపడ్డారు. తెర వెనుక కుట్రలు పన్నుతూ దేశ ప్రజలను వంచనకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ నిర్వహించిన భారత్ జోడో యాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని తెలిపారు. ఆయన నాయకత్వంలోని తెలంగాణలో కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన చేపట్టి సామాజిక విప్లవాన్ని తెచ్చిందని తెలిపారు. 30 ఏళ్లుగా నెరవేరని దళితుల ఆకాంక్షలను నెరవేరుస్తూ ఎస్సీ వర్గీకరణ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అత్యంత పారదర్శకంగా జరిగిందని తెలిపారు. రాహుల్ గాంధీ ప్రజల్లోకి పోతున్న తీరు మింగుడు పడని శక్తులు రాజకీయంగా దిగజారుడు వైఖరిని అవలంబిస్తున్నాయని విమర్శించారు. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు తమ ఐక్యతను చాటాలని, మేధావులు విద్యార్థులు యువత కలిసి కేంద్రంలోని బీజేపీ కుట్రలను తిప్పి కొట్టాలని ఈ సందర్భంగా హనీఫ్ అహ్మద్ పిలుపునిచ్చారు.

ప్రభుత్వాన్ని కూలగొట్టాల్సిన

ఖర్మ మాకు లేదు: కేటీఆర్

విశ్వంభర, హైదరాబాద్: ప్రభుత్వాన్ని కూలగొట్టాల్సిన ఖర్మ తమకు లేదని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ‘‘బంగ్లా తరహాలో జనమే రోడ్లపైకి వచ్చి ప్రభుత్వాన్ని పడగొడతారు. ఎంతో మంది నియంతలకు ప్రజలకు గుణపాఠం చెప్పారు. రేవంత్‌రెడ్డి ఐదేళ్లు సీఎంగా ఉండాలని కోరుకుంటున్నా. మళ్లీ 20 ఏళ్ల వరకు ప్రజలు కాంగ్రెస్‌కు ఓటు వేయరు. ప్రజలకు కూడా అన్ని విషయాలు అర్థం కావాలి. సీఎం ఆర్థిక దోపిడీ, పర్యావరణ విధ్వంసంపై సిట్టింగ్ జడ్జి లేదా స్వతంత్ర దర్యాప్తు సంస్థతో విచారణ చేయాలి. మరొకరు సీఎం స్థానంలో ఉంటే కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో సుప్రీంకోర్టు వ్యాఖ్యలతో రాజీనామా చేసేవారు. రేవంత్‌రెడ్డికి ధైర్యం ఉంటే భద్రత లేకుండా జనంలోకి వెళ్లాలి

మాటల వేట సీఎందే కానీ.. సీఎస్, అధికారులు బలవుతున్నారు. ఐఏఎస్, అటవీ అధికారుల వంతైంది.. ఇతర అధికారులూ జాగ్రత్తగా ఉండాలి. రేవంత్‌రెడ్డి సైన్యంలా కొందరు పోలీసులు వ్యవహరిస్తున్నారు. ఇష్టానుసారం కేసులు పెట్టిన వారిపై సుప్రీంకోర్టును ఆశ్రయిస్తాం. రేవంత్‌రెడ్డి ప్రైవేటు ముఠాలా పని చేస్తున్న పోలీసులు ఊచలు లెక్కించాల్సి వస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వ వ్యవహారాన్ని సుప్రీంకోర్టు ఎండగట్టింది. బీజేపీకి చిత్తశుద్ధి ఉందా? లేదా? అనే దానిపై నెలాఖరు వరకు ఎదురుచూస్తాం. నెలాఖరులో బీఆర్ఎస్ భేటీ తర్వాత కేంద్ర ప్రభుత్వ సంస్థల వద్దకు వెళ్తాం. ఆధారాలతో సహా వాటికి అందజేస్తాం. అప్పటికీ స్పందించకపోతే ప్రజాక్షేత్రంలో భాజపాను ఎండగడతాం. రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని భాజపా కాపాడుతోందని చెప్పాల్సి వస్తుంది. సుప్రీంకోర్టు తీర్పును రాష్ట్ర ప్రభుత్వం తుంగలో తొక్కింది.



ఆర్థిక దోపిడీ, పర్యావరణంపై దాడి విషయంపై ప్రధాని స్పందించాలి. స్పందించకపోతే ఆయనకు కూడా పాపంలో వాటా ఉందని భావించాల్సి వస్తుంది. చిత్తశుద్ధి ఉంటే రేవంత్‌రెడ్డి బయటకు రావాలి. ఫార్ములా ఈ రేసులో మంత్రిగా విధాన నిర్ణయాలు తీసుకున్నా అని చెప్పా.. అంతేకానీ అధికారులను బలి చేయలేదు. ఫార్ములా ఈ రేసులో అభ్యంతరం ఉంటే నేను బాధ్యత తీసుకుంటా’’ అని కేటీఆర్ తెలిపారు.

వక్ఫ్‌బోర్డు ద్వారా వచ్చే ఆదాయాన్ని పేద ముస్లింలకు పంచుతాం: కిషన్‌రెడ్డి

విశ్వంభర, హైదరాబాద్: ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం వక్ఫ్ బోర్డు ఆస్తులను డిజిటలైజేషన్ చేస్తుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. వక్ఫ్ బోర్డు ఆస్తుల ద్వారా వచ్చే ఆదాయాన్ని ఎప్పటికప్పుడు ప్రకటిస్తామన్నారు. హైదరాబాద్‌లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వక్ఫ్ బోర్డు ఆస్తులపై వచ్చిన ఆదాయంలో లాభాన్ని పేద ముస్లింలకు పంచుతామన్నారు. దేశ వ్యాప్తంగా లక్షల ఎకరాల భూమి కబ్జాకు గురైందని, ముస్లిం సమాజం వాస్తవాలు గుర్తించాలని కోరారు. జిల్లాల్లో నిర్వహించే సమావేశాలకు అన్ని వర్గాల వారిని ఆహ్వానించాలని పార్టీ నేతలను కోరారు. వక్ఫ్ బోర్డు చట్ట సవరణలోని అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని పార్టీ నేతలకు సూచించారు.

ఎకరం రూ.100 కోట్లు పలికే భూములను రూ.30 లక్షలకే విక్రయించారు

- మహేశ్‌కుమార్ గౌడ్

విశ్వంభర, హైదరాబాద్: కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిని ప్రైవేటుపరం చేసే ఆలోచన ప్రభుత్వానికి లేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ అన్నారు. ప్రైవేటు వ్యక్తి పరం అవుతున్న భూములను కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుకుందని చెప్పారు. గాంధీ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఏఐ ఫేక్ వీడియోలు చూసి ప్రధాని మోదీ కూడా పొరపాటుపడ్డారన్నారు. ఫేక్ వీడియోలు అని తెలిశాక.. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఎక్స్‌లో పెట్టిన వీడియోలు తొలగించినట్లు చెప్పారు.‘‘సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చాక కూడా భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. గత భారాస ప్రభుత్వం హైదరాబాద్ చుట్టూ వేల ఎకరాల భూములను విక్రయించింది. కేటీఆర్ తన అనుయాయులకు వేల ఎకరాలను అప్పనంగా కట్టబెట్టారు. ఎకరం రూ.100 కోట్లు పలికే భూములను రూ.30 లక్షలకే విక్రయించారు. భారాస ప్రభుత్వానికి హైకోర్టు ఎన్నోసార్లు మొట్టికాయలు వేసింది’’ అని మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు.

మల్టీజోన్ -2లో పనిచేస్తున్న కానిస్టేబుళ్లకు పదోన్నతులు.. ఉత్తర్వులు జారీ

విశ్వంభర, తెలంగాణ బ్యూరో : మల్టీజోన్ 2 లో కానిస్టేబుళ్లుగా పని చేస్తున్న 262 మందికి హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి కల్పిస్తూ రాష్ట్ర పోలీస్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. మల్టీ జోన్ 2 ఐజీపీ సత్యనారాయణ గురువారం ఉత్తర్వులను వెల్లడించారు. చార్మినార్ జోన్ పరిధిలోని కానిస్టేబుళ్లకు పదోన్నతి కల్పించినట్లు ఐజీపీ సత్యనారాయణ తెలిపారు. హైదరాబాద్ సిటీ పరిధిలో 73 మందికి , సైబరాబాద్ పరిధిలో 147 మంది, సంగారెడ్డి పరిధిలో 18 మంది, వికారాబాద్ పరిధిలో 17మంది, డిప్యుటేషన్ లో ఉన్నా 7గురుకి హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి కలిగింది.

ఆదివాసీ జాతి హననాన్ని అడ్డుకుందాం

"నా ప్రియ గణతంత్రమా, ఎప్పుడయితే నడివీధుల్లో నీ ఉత్తమ పౌరులు చంపబడతారో, జైళ్లలో పోగుబడుతుంటారో, ఎప్పుడయితే ద్రోహులు ఉన్నతస్థానాల నధిరోహిస్తుంటారో భయంకరమైన తప్పేదో నీలోనే ఉంది." (అభయ్ ప్లేవియన్ ఖాఖా, సోషియాలజిస్ట్, ఆదివాసీహక్కుల కార్యకర్త) మిత్రులారా,

భారత గృహమంత్రి అమిత్ షా తన ఛత్తీస్ ఘడ్ పర్యటనలో భాగంగా 5వ తేదీ రాయ్పూర్లో ప్రభుత్వ అధికారులు, సిఆర్పిఎఫ్, బిఎస్ ఎఫ్, ఎన్ఐఎ, ఇంటలీజెన్స్ విభాగాలతో నిర్వహించిన భద్రతాసమీక్షా సమావేశం తర్వాత, "31, మార్చి, 2026 తరువాత నక్సలిజం కాలగర్భంలో కలిసిపోక తప్పదని, బస్తర్ ప్రజలు నక్సలిజం కన్నా అభివృద్ధి పథాన్ని కోరుకుంటున్నందున, ఆయుధాలు వదిలి ప్రధాన స్రవంతిలో భాగం కావల్సిందిగా నక్సలైట్ సోదరులకు విజ్ఞప్తి చేస్తున్నట్లు" ప్రకటించడంతో, దేశవ్యాప్తంగా, ముఖ్యంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్లలో మళ్ళీ మావోయిస్టులకు, ప్రభుత్వాల మధ్య శాంతి చర్చల, కాల్పుల విరమణ అంశాలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. మావోయిస్టుల నిర్మూలనకు భారత ప్రభుత్వం తలపెట్టిన 'అంతిమ యుద్ధం కగార్' ఎదురుకాల్పుల పేరిట గత రెండు సంవత్సరాలలో (2024లో 287, 2025లో ఇప్పటికే 120) నాలుగు వందలకు పైగా మావోయిస్టులు, సాధారణ ఆదివాసీ ప్రజలు మరణించడం జరిగింది. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలు తన స్వంత ప్రజల పైననే చేస్తున్న అమానుషత్వం పట్ల కలత చెందుతున్న పౌరసమాజం, హక్కుల సంఘాలు, మేధావులు చేసిన "శాంతి చర్చలు ప్రజాస్వామ్య హక్కుల "పరిరక్షణ" ప్రతిపాదనకు స్పందించిన మావోయిస్టు పార్టీ కేంద్రకమిటీ అధికార ప్రతినిధి అభయ్, ఒక ప్రకటన విడుదల చేస్తూ "ప్రజల ప్రయోజనాల కోసం మేము ఎప్పుడైనా శాంతి చర్చలకు సిద్ధమే. అందుకు సానుకూల వాతావరణం కల్పిస్తే, తక్షణమే కాల్పుల విరమణ ప్రకటిస్తాం" అంటూ, "సామ్రాజ్యవాదుల, దళారీ పెట్టుబడిదార్ల, భూస్వాముల దోపిడిని సుస్థిరం చేయడం, బ్రాహ్మణీయ, హిందుత్వ, ఫాసిస్టు ఆర్.ఎస్.ఎస్. బి.జె.పి. లు నిర్మించ తలపెట్టిన 'వికసిత్ భారత్ హిందూ రాష్ట్ర' నిర్మాణంలో భాగంగానే కగార్ మారణహోమాన్ని సృష్టిస్తుందని, మావోయిస్టుల పేరిట కమాండోల ముసుగులో భారత సైన్యాన్ని మోహరించి, సాధారణ ఆదివాసీ ప్రజలను, వృద్ధులను, మహిళలను, చిన్న పిల్లలను సైతం నిర్ధాక్షిణ్యంగా చంపుతున్నదని, ఆదివాసీ జాతి నిర్మూలనకు పాల్పడుతుందని, ఇప్పటి వరకూ మావోయిస్టుల పేరిట హతమార్చిన వారిలో మూడవ వంతు సాధారణ, అమాయక ఆదివాసీ ప్రజలే"నని ఆరోపించారు. దక్షిణాసియా ఉగ్రవాద వ్యవహారాల పోర్టల్, మధ్యభారతంలో కొనసాగుతున్న సాయుధ ఘర్షణలలో ఈ సంవత్సర కాలంలో " 15 మంది సాధారణ పౌరులు, 14 మంది భద్రతా బలగాలు, మావోయిస్టులు 150కి పైగా మరణించార"ని పేర్కొనడం కూడా దీనిని నిర్ధారిస్తుంది. 2018 నుండి 2022 వరకు ప్రభుత్వ సాయుధబలగాలు (168), మావోయిస్టులు (327) ల కంటే ఎక్కువగా సాధారణ ప్రజలు (335)వరకు ప్రాణాలు కోల్పోయారని ఆర్టికల్ 14 ప్రచురించడం ఎంతో ఆందోళన కలిగించే విషయం. ప్రతి మనిషి ప్రాణం విలువైనదే కనుక ఈ మరణాలకు మూల కారణం, పరిష్కారం వెదకవలసిన బాధ్యత పౌరసమాజం, మేధావుల పైన ఉన్నది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలతో సరిహద్దులను పంచుకుంటూ, మధ్యభారతంగా పేర్కొనబడే మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఝార్ఖండ్, ఒడిషా, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రాలు షెడ్యూల్డు తెగల ప్రజలు నివసించే ప్రాంతాలుగా పరిగణిస్తూ, వాటిని భారత రాజ్యాంగం అయిదవ షెడ్యూల్డ్ ప్రాంతాలుగా ప్రకటించింది. 2011 జనాభాలెక్కల ప్రకారం, దేశంలోని 10,42,81,034 ఆదివాసీ ప్రజలలో, ఈ రాష్ట్రాలలో వివిధ తెగలకు చెందిన 50 శాతం ఆదివాసులు జీవిస్తున్నారు. నాగరిక, మైదాన ప్రాంతాలకు దూరంగా, ప్రత్యేక జీవన విధానం, ఆచార, సంప్రదాయాలు కలిగి, తమచుట్టూ ఉన్న అటవీ ఉత్పత్తులు, సంపదపై ఆధారపడి మనుగడను సాగించే వీరి రక్షణకు, భారత రాజ్యాంగం అటవీ హక్కుల చట్టం2006, పెసా1996 లాంటి చట్టాలను తయారుచేసింది. గ్రామసభ అంగీకారంపై ఆధారపడే ఆయా ప్రాంతాలలో ప్రభుత్వ పథకాల అమలు కొనసాగుతుందని హామీ పడింది. కానీ, పూర్వ బస్తర్ కలెక్టర్గా ఆదివాసుల అభివృద్ధి కొరకు జీవితాన్నంతా ధారపోసిన బి.డి. శర్మ, భారత ప్రభుత్వాల పాలనావిధానాలు, వాటి అమలులో చూపిస్తున్న వివక్ష, వాటి ఉల్లంఘనలను "అమలు కాని హామీల చరిత్ర" గా అభివర్ణించాడు. ఆదివాసీ ప్రాంతాలలో నిక్షిప్తమైన లక్షల, కోట్ల రూపాయల విలువైన ఖనిజ సంపదే వారి పాలిటి శాపంగా మారడం గమనిస్తే హృదయం ద్రవించక మానదు.

బ్రిటీష్ పాలన అంతమై, స్వదేశీ పాలన మొదలై 75 సంవత్సరాలు గడిచినా ఆదివాసీల కష్టాలేమీ తీరలేదు సరికదా భారత పాలకవర్గాలు వలస పాలకులను మించిన దోపిడీదారులుగా వ్యవహరించ సాగాయి. 1968లో ఎన్.ఎం.డి.సి. పేరిట వెలసిన మొదటి మైనింగ్ కంపనీ మొదలుకుని బాల్కో, ఏసిసి, అంబుజా సిమెంట్స్, లాఫార్గ్ ఇండియా లిమిటెడ్, ఖిలాయ్ స్టీల్ ప్లాంట్, జిందాల్ స్టీల్ ప్లాంట్, రాయ్పూర్ అల్లాయిస్, అంజనీ స్టీల్, బల్దేవ్ అల్లాయిస్, మానెట్ ఇస్పాత్, సెయిల్ లాంటి 175 మైనింగ్ కంపనీలు, పరిశ్రమలు సుందర, సతత హరితారణ్య ఛత్తీస్ ఘడ్ రాష్ట్రాన్ని వల్లకాడుగా మార్చివేసాయి. మరో వందకు పైగా అనుమతుల దశలో ఉన్నాయి. రాయ్పూర్ నగరం నేడు దేశంలోనే అత్యంత కాలుష్య నగరంగా పరిగణించ బడుతుందంటే అభివృద్ధి కథ అర్థమవుతుంది.

నేడు యుద్ధకేంద్రంగా మారిన ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం, 46 శాతం అడవులకు, 48 ఆదివాసీ తెగలకు ఆశ్రయం కల్పిస్తుంది. దేశంలోని ఖనిజాల ఉత్పత్తిలో 202122 లెక్కల ప్రకారం 2వ స్థానాన్ని కలిగి రాష్ట్ర ఆదాయానికి 10 శాతం వాటాను అందిస్తూ, ఆత్యంత ప్రాధాన్యతను కలిగిఉంది. ఒక్క బస్తర్ డివిజన్లోని దంతేవాడ జిల్లానుండి, రాష్ట్ర ఆదాయంలో సగానికి పైగా 12,941 కోట్ల రూపాయలు ఆదాయం సమకూరడం జరుగుతుంది. దేశంలో ఖనిజంలో 66 శాతం, 26 శాతం తగరం నిల్వలు, దాదాపు పది లక్షల టన్నుల బాక్సైట్ నిలువలు, లక్షా ముప్పైవేల టన్నుల వజ్రాల నిల్వలు, నాలుగు లక్షల ఎనభైవేల టన్నుల బంగారు నిల్వలు, నలభై అయిదు లక్షలకు పైగా బొగ్గు నిల్వలు కేవలం ఛత్తీస్ ఘడ్లోనే నిక్షిప్తమై ఉన్నవని ఇండియన్ మినరల్ ఇయర్బుక్ 2021 పేర్కొనడం గమనార్హం. ఇది ఒక్క ఛత్తీస్ ఘడ్ కథ మాత్రమే కాదు. దానితో సరిహద్దులు పంచుకుంటున్న ఒడిషా, ఝార్ఖండ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్రల వ్యధ కూడా. ఇటువంటి విధ్వంసకర అభివృద్ధి విధానాలకు, నిర్బంధాలకు వ్యతిరేకంగా ఆదివాసీ ప్రజలు మడమ తిప్పని పోరాటాలను కొనసాగిస్తున్నారు. ఒక్క దక్షిణ బస్తర్ లోనే, రాంపురం, నంబి, వెచ్చాపాల్, సహోది, బెచ్చాఘాట్, ఓర్చా, సిల్గేర్ లాంటి నిరసన శిబిరాలు దాదాపు 25 వరకు మాడ్ బచావో మంచ్, మూల్వాసీ బచావో మంచ్, సర్వ ఆదివాసీ సమాజ్ వంటివి శాంతియుత పద్ధతులలో ఈ నిరసన ఉద్యమాలకు నాయకత్వం వహిస్తున్నాయి. "జల్, జంగల్, జమీన్, ఇజ్జత్", "ఆదివాసీ అస్తిత్వం, స్వయంపాలనా" నినాదాలతో 1910లో బ్రిటీష్వారి విధానాలకు వ్యతిరేకంగా పోరాడిన నాటి గుండాదూర్ కాలంనుండి, బిర్సాముండా, కొమరం భీం, కానూసిద్దుల పోరాట మార్గంలో భారత పాలకవర్గాలకు వ్యతిరేకంగా | పోరాడుతున్న నేటి దండకారణ్య ఆదివాసుల పోరాట పరంపర కూడా. ఈ దేశసంపద విదేశీ కంపనీలకు కాకుండా, దేశ అభివృద్ధికి ఉపయోగపడాలని, పర్యావరణ విధ్వంసానికి, బలవంతపు నిర్వాసిత్వానికి వ్యతిరేకంగా, తమ చట్టబద్ధ హక్కుల సాధనకై అలపెరుగని పోరాటం చేస్తున్న వారిని మావోయిస్టులుగా, అభివృద్ధి నిరోధకులుగా ముద్రవేస్తూ పారామిలిటరీ బలగాలతో నింపివేస్తున్నారు. ప్రభుత్వ గణాంకాల ప్రకారమే, దండకారణ్యంగా పిలువబడే ఈ ప్రాంతం కాశ్మీర్ తరువాత దేశంలో (దాదాపు ఆరు లక్షల సాయుధబలగాలు, 300 లకు పైగా సైనిక క్యాంపులతో) రెండవ స్థానంలో ఉన్నది. మధ్యభారత అడవుల్లోని లక్షలకోట్ల విలువైన ఖనిజ సంపదను విదేశీ కంపనీలకు ధారపోయాలంటే ఆ ప్రాంతంలోని ఆదివాసులను అక్కడినుండి తరిమేయక తప్పదు. మావోయిస్టులు ఒక సాకు మాత్రమే.

డెబ్బై అయిదు సంవత్సరాలుగా తమకు రాజ్యాంగం హామీ పడ్డ హక్కుల సాధనలో అలుపెరుగని పోరాటంలో ఉన్న వారికి మద్దతుగా నిలబడడం మైదాన ప్రాంతాల ప్రజల, ప్రజాస్వామిక వాదుల, సామాజిక ఉద్యమకారుల, మేధావుల, పర్యావరణవాదుల.... రాజకీయపార్టీల, నాయకుల కనీస బాధ్యత. ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగవిలువలను, రాజ్యాంగ పీఠిక స్ఫూర్తి గొప్పదనాన్ని, అక్షరాలలో, మాటలలో కాకుండా ఆచరణలో చూపవలసిన బాధ్యత దానిని నమ్మే ప్రతి ఒక్కరిది. రాజ్యాంగం పట్ల నమ్మకాన్ని కోల్పోయిన ప్రజల ఆగ్రహ ప్రకటన సమాజం భరించక గత 10 సంవత్సరాలకు పైగా మనువాద, బ్రాహ్మణీయ, సంఘ్ కనుసన్నల్లో బిజెపి పార్టీ ఫాసిస్ట్ పాలన కొనసాగిస్తున్నది. ప్రజాస్వామ్యమంటేనే విభిన్న రాజకీయాల సంవాదం అన్న సూత్రాన్ని కాలరాస్తూ, తమతో విభేదించిన వారిని తన పంచమాంగ దళాలతో దాడులు చేయిస్తుంది. ముస్లింలు, క్రిస్టియన్లు, కమ్యూనిస్టులను శత్రువులుగా ప్రకటించిన గోళ్వాల్కర్ బాటలో, మనువాదానికి, కులవ్యవస్థ కు వ్యతిరేకంగా పోరాడే దళితులను, అదివాసీ అస్తిత్వం, స్వయంపాలన అంటున్న ఆదివాసులను సైతం శతృవులుగా పరిగణిస్తూ, "వికసిత్ భారత్ 2047" లక్ష్యంతో పయనిస్తుంది. మతాన్ని, రాజకీయాలను కలగలిపి అధికారంలోకి వచ్చి నేడు కార్పోరేట్లతో జతకట్టి చట్టబద్ధంగా కార్పోరేట్, మనువాద, బ్రాహ్మణీయ, ఫాసిస్ట్" హిందూరాష్ట్ర" ఉద్దేశంతో, మనుస్మృతిని దేశరాజ్యాంగంగా ప్రకటించేందుకు దృఢ సంకల్పంతో సాగుతుంది. అనన్య త్యాగాలతో బ్రిటీష్ వలనవాదులను తరిమికొట్టి సాధించుకున్న స్వేచ్ఛా, స్వాతంత్ర్యం, సమానత్వాలను, లౌకిక, ప్రజాస్వామిక విలువల పునాదిగా, డా. బి.ఆర్. అంబేద్కర్చే రాయబడిన భారత రాజ్యాంగానికి సంభవించ బోతున్న ప్రమాదాన్ని నివారించడం, జాతీయ, అంతర్జాతీయ చట్టాలను, 5వ, 6వ షెడ్యూల్డ్ ప్రాంతాల రక్షణలను తుంగలో తొక్క, మధ్యభారతంలో మావోయిస్టులపై పోరాటం పేరుతో జరపబోతున్న ఆదివాసీ జాతిహననాన్ని అడ్డుకునేందుకు, రాజకీయ పార్టీలు, దేశభక్తులు, పౌర, ప్రజాస్వామిక హక్కుల సంఘాలు, సంస్థలు, మేధావులు ఒక్కటిగా కదలవలసిన చారిత్రక సందర్భం ఇది. భారత్ బచావో అధ్వర్యంలో, ఏప్రిల్ 18, 2025న సుందరయ్య విజ్ఞాన కేంద్రం" వేదికగా, ఆదివాసీ జాతి హననాన్ని అడ్డుకుందాం, షెడ్యూల్డ్ ప్రాంతాలను కాపాడుకుందాం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టు పార్టీ కాల్పుల విరమణ పాటించాల"నే డిమాండ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఆదివాసీ హక్కుల నాయకులు, సామాజిక వేత్తలు, పలు సంఘాల నాయకులు, ప్రతినిధులు పాల్గొనే ఈ సదస్సును విజయవంతం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాము.

ఆంగ్లేయులపై తిరగబడ్డ వీరుడు తాంతియా తోపే..

"తాంతియా తోపే... 1857 నాటి మొదటి ప్రపంచ సంగ్రామంలో అత్యంత ముఖ్యమైన నాయకులలో ఒకరు. అధికారికసైనిక శిక్షణ లేకుండా, అతను తిరుగుబాటు దళాల అత్యంత సమర్థుడైన జనరల్లలో ఒకరిగా బయటకు వచ్చాడు. అతను కాన్పూర్ తిరుగుబాటు సమయంలో నానా సాహెబ్కు కుడిభుజంగా ఉన్నారు. అతను తన చిన్ననాటి స్నేహితురాలు ఝాన్సీకి చెందిన రాణి లక్ష్మీ బాయికి బ్రిటిష్ దళాలతో పోరాడటానికి సహాయం చేసాడు. తరువాత ఇద్దరూ కలిపి కోట నగరమైన గ్వాలియర్ను స్వాధీనం చేసుకున్నారు. గ్వాలియ ర్లో ఓటమిని చవిచూసిన తరువాత, రాణి లక్ష్మీ బాయి బలిదానం అనంతరం అతను గెరిల్లా యుద్ధాన్ని అనుసరించాడు. బ్రిటిష్ వారితో ప్రత్యక్ష పోరాటం నుంచి తప్పించుకున్నాడు. దాదాపు ఒక సంవత్సరం పాటు, బ్రిటీష్ దళాలు, వారి అత్యంత సమర్థులైన జనరల్స్ నేతృత్వంలో, నిరంతరం అతనిని వెంబడించాయి. అయినప్పటికీ, వారు అతనిని పట్టుకోలేకపోయారు. చివరగా, దగ్గరి సన్నిహితుడు ద్వారా జరిగిన మోసం అతని అరెస్టుకు దారితీసింది. దీని తరువాత హడావుడిగా సైనిక విచారణ, అతని ఉరితీత జరిగింది. అయితే అతని వారసులు మాత్రం అతను కొన్ని నెలల క్రితం యుద్ధంలో మరణించాడని పేర్కొన్నారు.

నేడు ఆయన దేశం కోసం ప్రాణత్యాగం చేసిన దినం

తాంతియా తోపే 1814లో పాండురంగ్ రావ్ తోపే, రుఖ్మాబాయి దంపతులకు నాసిక్లోని యోలాలో మరాఠా వశిష్ట బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. రామచంద్ర పాండురంగ యవల్కర్ అతని అసలు పేరు. తాంతియా అనేది అతని చిన్నప్పటి ముద్దుపేరు. దీని అర్థం జనరల్. తోపే అతనికి తరువాత ఇవ్వబడిన బిరుదు. దీని అర్థం 'కమాండింగ్ ఆఫీసర్.

అతని తండ్రి బితూర్లోని బహిష్కరించబడిన పీష్వా బాజీ రావ్ ఇల్ కోర్టులో ప్రముఖ ఉన్నతాధికారి. పేష్వా దత్తపుత్రుడు నానా ధోండు పంత్ (నానా సాహెబ్), రావ్ సాహెబ్, రాణి లక్ష్మి బాయి కి తాంతియా తోపే అత్యంత సన్నిహితులు. నానా సాహెబ్, పీష్వా బాజీ రావ్ II సొంత కుమారుడు కానందున అతని తండ్రి పింఛన్ తొలగించడంతో తాంతియా తోపే బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా మారాడు. కాన్పూర్ తిరుగుబాటు సమయంలో, నానా సాహెబ్ తిరుగుబాటు నాయకుడిగా బాధ్యతలు స్వీకరించాడు. బ్రిటిష్ దళాల లొంగిపోయిన తర్వాత, జూన్ 25 1857న, పీష్వా అయ్యాడు. తాంతియా తోపే అతని సర్వ సైన్యాధ్యక్షుడిగా వ్యవహరించాడు. జనరల్ హేవ్లాక్ నానా సాహెబ్ను ఓడించి 1857 జూలై లో కాన్పూర్ ను తిరిగి స్వాధీనం చేసుకోగలిగాడు. నవంబర్ చివరి నాటికి తాంతియా తోపే ప్రధానంగా గ్వాలియర్ దళం నుండి సైన్యాన్ని స్వాధీనం చేసుకుని, జనరల్ చార్లెస్ యాష్ విండ్హామ్ నుండి కాన్పూర్ను తిరిగి తీసుకున్నాడు. అయితే, అదే సంవత్సరం డిసెంబరులో, అతను సర్ కోలిన్ కాంప్బెల్ చేతిలో ఓడిపోవడంతో కల్పిని వెనుదిరగవలసి వచ్చింది. మార్చి 1858లో, సర్ హ్యూ రోజ్ నేతృత్వంలోని బ్రిటిష్ దళాలచే దాడి చేయబడిన ఝాన్సీకి చెందిన రాణి లక్ష్మీ బాయికి సహాయం చేశాడు. యుద్ధంలో ఓడిపోయిన తర్వాత, తప్పించుకోవడానికి రాణి లక్ష్మీ బాయికి సహాయం చేసాడు. కల్పిలో ఆమెను స్వాగతించాడు. కల్పిని బ్రిటిష్ వారు స్వాధీనం చేసుకున్నప్పుడు, రాణి లక్ష్మీబాయి, తాంతియా, రావు సాహెబ్ గ్వాలియర్కు వెళ్లారు.

తాంతియా తోపే గ్వాలియర్ సైనికులను ఉద్యమంలో చేరమని ఒప్పించాడు. వారు గ్వాలియర్ కోట బాధ్యతలు స్వీకరించారు. హైందవి స్వరాజ్ (స్వేచ్ఛా సామ్రాజ్యం)గా ప్రకటించారు. తిరుగుబాటుదారులు నానా సాహెబ్ను తమ పీష్వాగా ప్రకటించారు. జనరల్ రోజ్ ఆధ్వర్యంలో బ్రిటిష్ వారితో జరిగిన యుద్ధంలో 1858 జూన్ 17న రాణి లక్ష్మీ బాయి ప్రాణాలు కొల్పోయింది. కాగా మిగిలిన వారు కూడా తప్పించుకున్నారు. గ్వాలియర్ ఓటమి తరువాత. తాంతియా తోపే మధ్య భారతదేశం, మాల్వా, బుందేల్ఖండ్, రాజ్ పుతానా, ఖాందేష్లోని విస్తారమైన ప్రాంతంపై గెరిల్లా యుద్ధం ప్రసిద్ధ వ్యూహాన్ని అనుసరించాడు.

దీని వల్ల బ్రిటీష్ వారు చాలా ఇబ్బందులు పడ్డారు. అతను నర్మదా నదిని దాటి, దక్షిణం వైపుకు వెళ్లి, పీష్వా పేరుతో పాలకులు, ప్రజల నుండి ప్రజాదరణ పొందాలని అనుకున్నాడు. ఇలా జరగాలని బ్రిటిష్ వారు ఎప్పుడూ కోరుకోలేదు. కల్నల్ హోమ్స్ ఆధ్వర్యంలో జనరల్ రాబర్ట్స్, జనరల్ మిచెల్, బ్రిటీష్ దళాలు అతనిని అనేక ప్రదేశాలలో వెంబడించి దాడి చేశాయి. కానీ ప్రతిసారీ అతను విజయవంతంగా తప్పించుకున్నాడు.

అనేక ప్రాంతాలలో, అతను తిరుగుబాటుకు మద్దతుగా చిన్నరాజ్య పాలకులను ఒప్పించాడు. ఇతర ప్రదేశాలలో, అతను ఓడించి జరిమానా విధించాడు. దీని కారణంగా, అతను సైన్యాన్ని సేకరించగలిగాడు. బ్రిటీష్ వారు కొండలు, లోయలు, అడవుల గుండా దాదాపు 2800 మైళ్ల వరకు అతనిని వెంబడించారు కానీ ప్రతిసారీ అతన్ని పట్టుకోవడంలో విఫలమయ్యారు.

నార్వార్ రాజు మాన్ సింగ్ బ్రిటిష్ వారికి బయపడి అతని కుటుంబాన్ని కాపాడుకోవడం కోసం తాంతియ తోపేను అప్పగించారు. చివరకు ఏప్రిల్ 1859లో తాంతియా తోపేను బ్రిటిష్ వారు అధీనంలోకి తీసుకున్నారు. ఒక సైనిక కోర్టులో విచారించారు. అక్కడ అతను బ్రిటిష్ పౌరుల ఊచకోతలలో ఎలాంటి పాత్రను అంగీకరించడానికి నిరాకరించాడు. తన యజమాని నానా సాహెబ్ అని, బ్రిటిష్ వారు కాదని ప్రకటించే దేశద్రోహ ఆరోపణలను కూడా అతను సవాలు చేశాడు. ఏప్రిల్ 18, 1859న మధ్యప్రదేశ్, శివపురిలో వేలాది మంది ప్రజల సమక్షంలో అతడికి ఉరిశిక్ష అమలు చేశారు.

తెలంగాణ భవన్ లో ప్రెస్ మీట్
- కేటీఆర్ తో ఎంపీ వద్దిరాజు

విశ్వంభర, హైదరాబాద్ ; రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావుతో కలిసి హైదరాబాద్ తెలంగాణ భవన్ లో విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ గురువారం తెలంగాణ భవన్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఎంపీ రవిచంద్ర, మాజీ ఎంపీ మాలోతు కవిత,మాజీ మంత్రులు మహమూద్ అలీ, డాక్టర్ లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేష్,అనిల్ జాదవ్ తదితర ప్రముఖులు హాజరయ్యారు.

ఘనంగా జన్మదిన వేడుకలు

విశ్వంభర, షాబాద్: షాబాద్ మండల పరిధిలోని పెదవేడు గ్రామ మాజీ సర్పంచ్ (రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు) గౌండ్ల శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దామర్లపల్లి మాజీ సర్పంచ్ బోకుల లింగం యాదవ్, చందన వెల్లి యువ నాయకుడు వడ్ల మల్లేష్, షాబాద్ మండల బీసీ సంఘం ఉపాధ్యక్షుడు వడ్ల దయాకర్ చారి తదితర్గులు పాల్గొన్నారు.

లక్ష్మీపురంలో కాంగ్రెస్ యాత్ర
రాజ్యాంగాన్ని రక్షించుకుందామని పిలుపు..

విశ్వంభర, ఇనుగుర్తి: మండలంలోని లక్ష్మీపురంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ ఎమ్మెల్యే డా. మురళి నాయక్,డిసిసి అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో వీధివీధిన రాజ్యాంగాన్ని కాపాడుకుందామని నినాదాలు చేస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. అనంతరం జరిగిన సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడారు.పార్టీ గ్రామ అధ్యక్షుడు ముదిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. గత10 సం.లలో గ్రామాభివృద్ధి జరగలేదని, ఎమ్మెల్యే మురళి నాయక్ గ్రామం పై దృష్టి పెట్టి చిన్న ముప్పారం నుంచి లక్ష్మీపురం వరకు బిటి రోడ్డు సాంక్షన్,గ్రామంలో సిసి రోడ్లు,మంగలి తండాకు మంచినీటి సౌకర్యం తదితర అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారన్నారు. కార్యక్రమం లో ఏఎంసి డైరెక్టర్ కొట్టం రాము,నాయకులు కూరెల్లి సతీష్,-బైరు అశోక్ గౌడ్,చిన్నాల కట్టయ్య,కదిరె జగన్,రావుల మల్లేశం,కర్నెకంటి వెంకటరెడ్డి,భూక్య ప్రభాకర్,సతీష్ చారి వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

దుబ్బాకలో ముందస్తు బడిబాట

విశ్వంభర, రామన్నపేట: యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, దుబ్బాక గ్రామంలో గురువారం రోజు ముందస్తు బడిబాట కార్యక్రమంలో భాగంగా "మన ఊరి బడిలోనే మన పిల్లలను చేర్పించండి" "ప్రైవేటు బడి వద్దు ప్రభుత్వ- బడి ముద్దు" అనే నినాదంతో ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని మునిపంపుల కాంప్లెక్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొడ్డి స్వామి కరపత్రం ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న సౌకర్యాల గురించి, ఉపాధ్యాయుల గురించి తెలుపుతూ పాఠశాల కార్యక్రమాలను గుర్తు చేస్తూ, ఊరి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడానికి అందరూ కృషి చేయవలసిందిగా కోరారు. పాఠశాల ప్రదానోపాధ్యాయులు కొలను లలిత, ఏ.ఏ.పిసి చైర్మన్ తుమ్మల పల్లవి మాట్లాడుతూ, గత సంవత్సరంలో ఇచ్చిన హామీలను నెరవేర్చినందుకు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలను తెలుపుతూ, ఈ సంవత్సరం కూడా మంచి ఫలితాలను సాధించే విధంగా కృషి చేయగలరని కోరినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పి.రేణుక, డి.ధనమ్మ, సి.హెచ్.రవి, అంగన్వాడి టీచర్ సరళ, గ్రామ ప్రజలు, యువతీ యువకులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగం దేశానికి దిక్సూచి
రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి- కల్వకుర్తి ఎమ్మెల్యే

విశ్వంభర, ఆమనగల్లు: భారతదేశానికి దిక్సూచి అనబడే భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన అవసరం మనదే అని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆమనగల్ మండలంలోని ఆకుతోటపల్లి గ్రామంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ గద్దర్ వెన్నెల పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో పర్యటించి సంవిధాన్ అభియాన్ గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేపించారు కార్యక్రమంలో పిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ అధ్యక్షుడు యాట నరసింహ, మాజీ జెడ్పిటిసిశ్రీనివాసరెడ్డి, మండల అధ్యక్షుడు తెల్గమల్ల జగన్, పట్టణ అధ్యక్షుడు మానయ్య, మాజీ సర్పంచులు వెంకటరమణారెడ్డి, బలరాం సత్యం , అంజన్ రెడ్డి, మాజీ ఎంపీపీ అనిత విజయ్, శ్రీశైలం ,ప్రసాద్ , కొప్పు శేఖర్ రాజు గోవింద్, కొండయ్య, షఫీ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియా కన్వీనర్ గా ఏలె మహేష్ నేత

- పద్మశాలి సంఘం ఎల్బీనగర్ సర్కిల్
- నూతన కమిటీ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం

విశ్వంభర, ఎల్బీనగర్ : నూతనంగా ఎన్నిక అయిన పద్మశాలి సంఘం ఎల్బీనగర్ సర్కిల్ వారి కమిటీలో సోషల్ మీడియా కన్వీనర్ గా ఏలె మహేష్ నేత ఎన్నికయ్యారు. ఎల్బీనగర్ మన్సురాబాద్ లోని స్పందన పాలాది పాపయ్య పరమేశ్వర్ వృద్ధాశ్రమంలో ఏర్పాటు చేసిన నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంలో ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షుడు కమర్తపు మురళి సమక్షంలో అధ్యక్షుడు పున్న గణేష్ నేత ప్రమాణ స్వీకారం చేయించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి సోషల్ మీడియా కన్వీనర్ గా ఎంపిక చేసిన కమిటీకి , నాకు ఎల్లవేళలా సహకారం అందిస్తున్న తెలంగాణ ప్రాంత, ఎల్బీనగర్ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు గుర్రం శ్రవణ్ కుమార్ నేత కు ధన్యవాదాలు తెలిపారు. పద్మశాలి సంఘ సంఘటితం కోసం , పద్మశాలి విద్యార్థి, యువజన సమస్యల పరిష్కార మార్గాల కోసం ప్రభుత్వానికి , సామాజిక వర్గానికి వారధిగా ఉండి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా సంఘ మార్గ దర్శకులు సీత ఆంజనేయులు, గజం అంజయ్య, కర్నాటి ధనంజయ, బొమ్మ రఘు రామ్ నేత, మనోహర్, కర్నాటి వెంకటేశం, పున్న శ్రీశైలం, రాపోలు సత్యనారాయణ, రామ్ చందర్, రవి, కమిటీ సభ్యులు , వివిధ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు హాజరయ్యారు.

ఆలయ ప్రతిష్టకు భంగం కలిగిస్తే సహించేది లేదు

- శ్రీరామనవమి బ్రహ్మోత్సవములు - 2025
- విజయవంతంగా ముగిసిన ఉత్సవాలు
- అసత్య ప్రచారాలపై ఖండన
- శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం

విశ్వంభర, భద్రాచలం – భద్రాద్రి కొత్తగూడెం జిల్లా : - శ్రీరామనవమి బ్రహ్మోత్సవములు ప్రతి సంవత్సరం లక్షలాది భక్తులు వేచిచూసే పవిత్ర సందర్భం. 2025 సంవత్సరానికి సంబంధించి ఈ బ్రహ్మోత్సవాలను ఎంతో భక్తిశ్రద్ధలతో, సంప్రదాయాలను కాపాడుకుంటూ ఘనంగా నిర్వహించేందుకు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి మరియు ఉద్యోగ సిబ్బంది గత మూడు నెలలుగా నిరంతరంగా శ్రమించారు. ప్రతికూల వాతావరణ పరిస్థితులు, జనసందర్శన, భద్రతా ఏర్పాట్లు, తలంబ్రాల తయారీ, పంపిణీ వంటి అనేక అంశాల్లో సవాళ్లు ఎదురైనా, సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా ఉత్సవాలను విజయవంతంగా ముగించగలగడం జరిగింది.
అయితే, ఇటీవలి కొన్ని రోజులుగా కొన్ని సోషల్ మీడియా వేదికలలో మరియు ఇతర ప్రచార మాధ్యమాలలో తలంబ్రాల పంపిణీ విషయంలో తప్పుడు సమాచారాన్ని , ఈ దేవస్థానం ప్రతిష్ఠను దిగజార్చే విధంగా కామెంట్లు, పోస్టులు రావడం బాధాకరం. కొందరు వ్యక్తులు తమ స్వార్థపరమైన ప్రయోజనాల కోసమో లేక ఇష్టానుసారంగా దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ని మరియు దేవస్థాన సిబ్బందిని బ్లాక్‌మెయిల్ చేసే విధంగా దుష్ప్రచారానికి పాల్పడిన తీరు దేవస్థాన ఉద్యోగ సంఘం తీవ్రంగా ఖండిస్తుంది.

తలంబ్రాల పంపిణీ పట్ల వాస్తవ సమాచారం ఇదే:
శ్రీరామనవమి రోజు నుండి మొదలుకుని ముత్యాల తలంబ్రాల ప్యాకెట్లను భక్తులకు, మీడియా ప్రతినిధులకు, ప్రముఖులకు అందించేందుకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయబడ్డాయి. దేవస్థాన విశేష శాఖలైన ఆన్లైన్, కార్గో, పోస్టల్ మరియు ప్రచార విభాగాల సహకారంతో 06.04.2025నుంచి పంపిణీ ప్రారంభమైంది. ముత్యాల తలంబ్రాల పంపిణీకి గాను ప్రత్యేక సిబ్బందిని నియమించి, ప్రతీ దశలో పర్యవేక్షణతో పంపిణీ జరగనది. ఇంకా తలంబ్రాలు అందని వారికి బియ్యం రూపంలో భద్రాచలంలోని కౌంటర్ల ద్వారా అందజేయడం ఇప్పటికీ కొనసాగుతోంది.
జిల్లా కలెక్టర్ సూచనల మేరకు శక్తికొలది భక్తులకు అందించేందుకు యత్నించినప్పటికీ, తలంబ్రాల లభ్యత పరిమితంగా ఉండటం వల్ల కొందరికి ఆలస్యంగా అందడం జరిగినదేగానీ, అవకతవకలేమీ జరగలేదు. అయినప్పటికీ తప్పుడు సమాచారంతో సోషల్ మీడియాలో పోస్టులు చేయడం, వీడియోలు రూపొందించడం, అసత్య ఆరోపణలు చేయడం హేయకృత్యం.

నా భూమి నాకు ఇప్పించండి అక్రమంగా నా భూమిని ఆక్రమించారు -రిటైర్డ్ ఆర్మీ జవాన్

విశ్వంభర, షాబాద్: రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలో ని చందనవెల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో గల సర్వేనెంబర్ 19/300/4 లో గల ఐదు ఎకరాల భూమిని కేంద్ర ప్రభుత్వం రిటైర్డ్ ఆర్మీకి చెందిన రెడ్డయ్య అనే వ్యక్తికి 2005లో కేటాయించడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చందన వెల్లి హైతాబాద్ భూములను ప్రవేట్ పరం చేయడంతో అందులో భాగంగానే రెడ్డయ్య రిటైర్డ్ ఆర్మీ వ్యక్తి యొక్క భూమిని కూడా తీసుకోవడం జరిగింది. కానీ ఆయనకు ఎలాంటి నష్టపరిహారం చెల్లించలేదు. అందుకుగాను ఆయన తన భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి తన పొలంలో జెసిబి తో చదును చేస్తున్న సందర్భంలో అతను వెళ్లి వారిని అడ్డుకోగా వాళ్ళు వెళ్లిపోయినట్టు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ తాను రిటైర్ అయిన తర్వాత తనకు ప్రభుత్వం రిటైర్మెంట్ తర్వాత 5 ఎకరాల భూమిని కేటాయించిందని, అది చందనవెల్లి రెవెన్యూ పరిధిలో ఉన్న సర్వేనెంబర్ 190 /300/4 నెంబర్లు 5 ఎకరాలను కేటాయించినట్లు తనకు ఎమ్మార్వో ఆర్డర్ కాపీని కూడా చూపించాడు. కానీ ఇప్పుడు టిజి ఐఐసి వాళ్ళు వచ్చి ఈ భూమి కంపెనీ కొన్నదని చెప్పి తనను రానివ్వడం లేదని ఆయన మీడియాతో వాపోయారు. దయచేసి నా భూమి నాకు ఇప్పించగలరని లేదా దానికి రావలసిన నష్టపరిహాన్ని అయినా చెల్లించవలసిందిగా ఆయన తెలంగాణా ముఖమంత్రి రేవంత్ రెడ్డిని ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను ఆయన కోరారు. లేనిపక్షంలో నేను నా కుటుంబ సభ్యులు ఈ భూమిలోని ఆత్మహత్య చేసుకుని చనిపోతామని తెలిపాడు. నేనొక రిటైర్డ్ ఆర్మీ ఆఫీసర్ని నాకు ఎలాంటి భూమి లేదు. దీనిని నమ్ముకుని ఉన్నాను అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చందనవెల్లిలో భూములు లేకుండా వారి ఖాతాలో డబ్బులు ఎలా పడ్డాయని ఆయన అన్నారు అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం టీఎస్ ఐసీసీ కేటాయించిన సమయంలో భూములు లేని వారు కూడా భూమి రాసి నష్టపరిహారం వాళ్లకు చెల్లించారని భూమి ఉన్న వారికి మాత్రం మొండి చేయి చూపించారని ఆయన వాపోయారు. ఎన్నిసార్లు అధికారుల చుట్టూ తిరిగిన నష్టపరిహారం వస్తుందని చెప్పడమే తప్ప ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా అందలేదని తన కుటుంబం ఎలా కొనసాగాలో తనకు అర్థం కావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి తన భూమికి రావలసిన నష్టపరిహారాన్ని తనకు అందించాలని లేదా తన భూమి తనకు ఇప్పించాలని ఆయన రాష్ట్ర నాయకులను కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తనకు న్యాయం జరిగేలా చూస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

అంబెడ్కర్ జయంతి చేయని ఉద్యోగులను సస్పెండ్ చేయాలి

విశ్వంభర, మల్లాపూర్ :- జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలో సుమారు 14 గ్రామాలలో పంచాయితీ కార్యదర్శులు దళిత సంఘ నాయకులతో కలుపుకొని అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహించాలని ఆదేశాలు ఉన్న బేకాతారు చేశారని దళిత సంఘ నాయకులు మండిపడ్డారు. ఈ సందర్భంగా దళిత సంఘ నాయకులు మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,ఎస్సీ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశాలతో భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చిన వాటిని బేకాతరు చేస్తూ జయంతి ఉత్సవాలను నిర్వహించలేదని ఆరోపించారు. మండలంలో సుమారు 14 గ్రామాలలో కార్యదర్శులు కార్యక్రమాలు నిర్వహించలేదని సమాచారం ఉందన్నారు. మండల అధికారులకు పంచాయతీ కార్యదర్శులకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై ఎందుకు వివక్షత, దళితులు అంటే ఎందుకు చిన్న చూపు అని మండిపడ్డారు.దళిత ఆర్గనైజేషన్లను కలుపుకొని కార్యక్రమాలు చేయాలని కలెక్టర్ ఆదేశాలు ఉన్నప్పటి కూడా ఎవరికి ఇన్ఫర్మేషన్ ఇవ్వలేదని అన్నారు. కాబట్టి 14 గ్రామాలలో అధికారికంగా కార్యక్రమాలు నిర్వహించని కార్యదర్శిలను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. సస్పెండ్ చేయని యెడల ఆందోళనలు,నిరసనలు చేపడుతామని మండల పరిషత్ అధికారికి వినతి పత్రం అందజేశారు.

అపోహలు వీడండి - కొనో కార్పస్ మొక్కలను సంరక్షించండి

విశ్వంభర, మాడుగుల: మానవాళి మనుగడకు ఆధారమైన మొక్కలను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మాడుగుల మండలం నర్సంపల్లి మాజీ సర్పంచ్ హనుమాన్ రాథోడ్ అన్నారు. గత ప్రభుత్వ హయాంలో తెలంగాణకు హరితహారం, పల్లె ప్రగతి లాంటి అద్భుతమైన కార్యక్రమాలలో భాగంగా నాటిన కోనో కార్పస్ మొక్కలపై లేనిపోని అపోహలు సృష్టించి వాటిని తొలగించడం దారుణమని అన్నారు. ఏ విధమైన శాస్త్రీయ ఆధారాలు లేకుండా ఏపుగా పెరిగిన కోనో కార్పస్ మొక్కలను నరికి వేయడం చాలా బాధాకరమైన విషయమని వాపోయారు.కోనో కార్పస్ మొక్కలపై కొన్ని సంవత్సరాలుగా వృక్ష శాస్త్రవేత్తలు ఏ ఆర్ రెడ్డి, మోహన్ రావు, బి.యన్.రెడ్డి, లక్ష్మణ రెడ్డి పరిశోధనలు చేసి ఈ మొక్కల వలన మానవ మనుగడకు ఎలాంటి ప్రమాదం లేదని స్పష్టం చేసినట్లు తెలిపారు. కోనో కార్పస్ మొక్కలు మిగతా మొక్కల కంటే ఎక్కువగా కార్బన్ డయాక్సైడ్ ను తీసుకొని మానవ మనుగడకు ఆధారమైన ఆక్సిజన్ ను ఎక్కువ మోతాదులో అందిస్తుందని వివరించారు. భూగర్భ జలాలను అధికంగా తీసుకుంటుందని, అదేవిధంగా ఆక్సిజన్ ను తీసుకొని కార్బన్ డయాక్సైడ్ ను విడుదల చేస్తుందనే కృత్రిమ అపోహలను ఎవరు నమ్మొద్దని సూచించారు. తెలుగు రాష్ట్రాలలో ఈ అపోహలను నమ్మి ఇప్పటికే చాలా మొక్కలు నరికారని ఇకపై ఇలాంటి చర్యలకు స్వస్తి పలకాలని కోరారు. మొక్కలను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పచ్చదనం భవిష్యత్తు తరాలకు మనమందించే వరమని హనుమాన్ రాథోడ్ సూచించారు.

ఐసిడిఎస్ అంగన్వాడి వారి సహకారంతో పోషణ్ పకవాడ

విశ్వంభర, నందిగామ : నర్సప్పగూడ గ్రామంలో ఐ సి డి ఎస్ అంగన్వాడీ వారి సహకారంతో,జిమ్స్ హోమియో పత్రిక్ మెడికల్ కళాశాల మరియు ఆసుపత్రి ఎన్ ఎస్ ఎస్ (నేషనల్ సర్వీస్ స్కీం) విభాగం వారు పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో జిమ్స్ ల మెడికల్ కళాశాల నుంచి హాజరైన డాక్టర్ ఫనీష్ మరియు డాక్టర్ దివ్యా, సిబ్బంది. డాక్టర్ పనిష్,డాక్టర్ దివ్య ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ గర్భవతులు, బాలింత లకు శిశువులు మరియు చిన్నపిల్లల మనుగడ,పోషణ మరియు అభివృద్ధికి మరియు తల్లుల ఆరోగ్యానికి తల్లిపాలు మరియు పౌష్టిక ఆహారం చాలా కీలకం. తల్లి పాలు మరియు పౌష్టిక ఆహారం, నవజాత శిశువులను అంటువ్యాధుల నుండి రక్షిస్తుంది, రోగనిరోధక శక్తిని పెంపొందించడంలో సహాయపడుతుంది. ప్రసవించిన తర్వాత, మొదటి ఆరు నెలల్లో శిశువుకు ప్రత్యేకంగా తల్లిపాలు ఇవ్వాలని తెలియచేసారు.చైల్డ్ డెవలప్మెంట్ ప్రోగ్రాం సూపర్వైసర్ లక్ష్మి భాయ్ మాట్లాడుతూ ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్న ప్రాషణ మరియు అక్షరాభ్యాసం నిర్వహించారు. తల్లి పాలు పిల్లలకు ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ జానకీ రామ్,అంగన్వాడీ టీచర్స్ శోభా రాణి, సౌభాగ్య, మహిళ గ్రామ సంఘం అధ్యక్షురాలు సువర్ణ,జిమ్స్ వైద్యలు పాల్గొన్నారు.

సూక్ష్మ, చిన్న, మధ్యతరగతి పరిశ్రమల భేటీలో మల్లు రవి

విశ్వంభర, కల్వకుర్తి: తమిళనాడు రాష్ట్రం చెన్నైలోని పరిశ్రమలపై స్టాండింగ్ కమిటీ భేటీలో తెలంగాణ రాష్ట్ర ఎంపీల ఫోరం రాష్ట్ర కన్వీనర్ నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి పాల్గొన్నారు. ఈ సమావేశంలో సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా సంస్థల గురించి రుణాలు అందజేసే బ్యాంకులు, మరియు టాటా, ఓలా, బజాజ్, పి ఆర్ వి టి, ఇండస్ట్రీస్, పరిశ్రమల పై చర్చించారు.నాగర్ కర్నూల్ పార్లమెంటు పరిధిలో ఉన్నటువంటి ఏడు నియోజకవర్గాలలో నిరుద్యోగ వ్యవస్థ లేకుండా ఉద్యోగ మేళాలు నిర్వహించడం మరియు నిరుద్యోగులుగా ఉన్నటువంటి వారికి పరిశ్రమల స్థాపన కోసం అలాగే స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్స్ పెట్టి శిక్షణ ఇచ్చామని,అదే విధంగా నిన్న యంగ్ ఇండియా స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కార్యక్రమాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద నాగర్కర్నూల్ పార్లమెంటు పరిధిలో నిర్వహించాలని ప్రతిపాదనలో యంగ్ ఇండియా స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ రిజిస్టర్ అండ్ ఓ ఎస్ డి చమన్ మోతకి ఎంపీ మల్లు రవి తన ప్రతినిధి ద్వారా వినతి పత్రాలు అందజేశారు.

పోషకాహారం తీసుకోవాలి

విశ్వంభర, ఆమనగల్లు: ఆకుతోటపల్లి సెక్టార్ పోలేపల్లి అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూపర్వైజర్ రాధిక హాజరయ్యారు. కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ముఖ్యంగా పోషకాహారం లోపం నుండి మనం ఆరోగ్యంగా ఉండాలంటే ఆకుకూరలను తినాలి అదేవిధంగా పాలు ,గుడ్లు ,గర్భిణి బాలింతలు ప్రతిరోజు తీసుకోవాలి సంపూర్ణ ఆహారం తీసుకుంటేనే ఆరోగ్యంగా ఉంటామని తెలియజేశారు .అదేవిధంగా తక్కువ ధరలకు దొరికే మన చుట్టూ ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవాలి. బాలామృతం యొక్క ప్రాముఖ్యత గురించి తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ అలివేలు మరియు గర్భిణి, బాలింతలు మరియు తల్లులు, పాల్గొన్నారు.

జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు

విశ్వంభర, మహేశ్వరం: మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచెన్న గారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మహేశ్వరం మండలం కోళ్లపడకల్, పొరండ్ల. గాంధీ తండా గ్రామాలలో నిర్వహించిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ సమావేశనికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి సభ్యులు దేప భాస్కర్ రెడ్డి ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ. జై భీమ్ జై బాబు జై సంవిధాన్ నినాదంతో కాంగ్రెస్ రాజ్యాంగాన్ని పరిరక్షిస్తుందని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని అవహేళన చేస్తున్న మోడీ ప్రభుత్వం విధానాలను ప్రజలు వివరించాలని పార్టీ నేతలు కార్యకర్తలుకు పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీ భారత్ జోడయాత్ర ద్వారా దేశ ప్రజలను సమనత్వం చైతన్యవంతం చేశారని అన్నారు. 11 ఏళ్లగా రాజ్యాంగాన్ని రాజ్యాంగ విలువలని కాలగర్భంలో కలిపేసే ప్రయత్నం బిజెపి చేస్తుందని మండిపడ్డారు.

పండిత పరిషత్ కృతజ్ఞత సభ పోస్టర్ ఆవిష్కరణ

విశ్వంభర, నిజామాబాద్ జిల్లా : స్కూల్ అసిస్టెంట్లుగా ప్రమోషన్లు పొందిన తెలుగు, హిందీ, ఉర్దూ భాషోపాధ్యాయులంతా ప్రభుత్వానికి కృతజ్ఞత చాటుకోవడం అభినందనీయమని జిల్లా విద్యాశాఖ అధికారి పి అశోక్ అన్నారు. ఆయన గురువారం నాడు తన కార్యాలయంలో ఏప్రిల్ 20 ఆదివారం నాడు న్యూ అంబేద్కర్ భవన్లో జరగనున్న రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ , తెలంగాణ కృతజ్ఞత సభ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమోషన్ల వల్ల పాఠశాలలు బలోపేతం అయినాయని, ప్రమోషన్లు పొందిన వారంతా బాధ్యతాయుతంగా పనిచేసి జిల్లా విద్యాశాఖను అగ్రస్థానంలో నిలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్, తెలంగాణ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మహమ్మద్ జమీలుల్లా, కె.వి. రమణాచారి, రాష్ట్ర సహాధ్యక్షులు ఘనపురం దేవేందర్, సంఘ బాధ్యులు

టెట్ పరీక్ష పెన్ పేపర్ తో నిర్వహించాలి..
ఫీజు రూ.200 కు తగ్గించాలి.

విశ్వంభర,నెల్లికుదురు: టెట్ పరీక్షలో కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ తొలగించి పెన్ పేపర్ విధానంలో నిర్వహించాలని బి.ఇ.డి అభ్యర్థుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటగిరి కిరణ్ కుమార్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సి.బి.టి విధానంలో వ్యాల్యుయేషన్ సులభమైనప్పటికీ టెట్ పరీక్ష రాసే అభ్యర్థులకు ఎగ్జామ్ సెంటర్లు దూర ప్రాంతాలలో కేటాయిస్తున్నారన్నారు.దీంతో పరీక్షలకు హాజరయ్యేవారు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టెట్ పరీక్ష ఫీజు గతంలో పేపర్ కు కేవలం రూ.200 ఉండేదని,ప్రస్తుతం రూ.750 నిర్ణయించడం నిరుద్యోగులపై తీవ్ర భారమన్నారు.ప్రజా పాలనలో ఫీజులను తగ్గించాల్సింది పోయి పెంచడం దారుణమన్నారు. పెంచిన భారాన్నైనా తొలగించి గతంలో తరహా పేపర్ కు రూ.200 గా నిర్ణయించాలని కోరారు.లేని పక్షంలో ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు.

వరంగల్ మహాసభను విజయవంతం చేయాలి

- మాజీ కోశాధికారి డివిపి సుబ్బారావు.

విశ్వంభర, మిర్యాలగూడ : ఈనెల 27న వరంగల్ లో నిర్వహించనున్న టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని మిర్యాలగూడ పట్టణ బిఆర్ఎస్ మాజీ కోశాధికారి డివిపి సుబ్బారావు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ అబద్ధపు హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజా సమస్యలను, హామీలను పట్టించుకోవడంలేదని అన్నారు. ఉచిత బస్సు సౌకర్యాన్ని అందించమంటూ మహిళల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీశారని, తులం బంగారం హామీని తప్పుగా మలిచారని మండిపడ్డారు. రుణమాఫీ రైతు భరోసా పథకాలు ఇంక నెరవేరే లేదని తెలిపారు. గులాబీ సైనికులారా లక్షలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. రజతోత్సవ మహాసభల్లో పార్టీ పటిష్టత ప్రజా ఉద్యమ నిర్మాణం కొరకు అధినేత కేసిఆర్ దిశా నిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. పార్టీ క్యాడర్ ఎలాంటి అందోళన చెందకుండా ప్రజాక్షేత్రంలోనే ఉంటూ ప్రధాన ప్రతిపక్షంగా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ప్రజా వ్యతిరేఖ విధానాలను ఎండగడుతూ వారికి అండగా ఉందామన్నారు.

చైతన్యపురి లో గావ్ చలో బస్తి చలో కార్యక్రమం.

విశ్వంభర, చైతన్యపురి :- చైతన్యపురి డివిజన్ లో గావ్ చలో బస్తి చలో కార్యక్రమం బీజేపీ డివిజన్ అధ్యక్షులు నవీన్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం కు ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ రంగా నరసింహ గుప్త , జిల్లా కార్యక్రమ ఇంచార్జి శ్యామల పాల్గొన్నారు. డివిజన్ లోని వినాయక్ నగర్ బస్తీ లో బీజేపీ కార్యకర్త సోదరులతో గావ్ చలో బస్తి చలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ ఎల్లమ్మ దేవాలయ లో పరిశుభ్రత కార్యక్రమం , బస్తీలో బస్తి వాసులతో కలిసి సహపంక్తి భోజనం చేయడం , బీజేపీ సీనియర్ నాయకులను సన్మానించడం జరిగింది .

గురువులు బోధించిన మార్గంలో విద్యార్థులు పయనించాలి.

దుద్యాల ఆశ్రమ పీఠాధిపతి సర్వేశ్వర మహారాజ్.

విశ్వంభర, పెద్ద శంకరంపేట: గురువులు బోధించిన మార్గంలోని విద్యార్థులు పయనించాలని దుద్యాల ఆశ్రమం పీఠాధిపతి సర్వేశ్వర మహారాజ్ అన్నారు. గురువారం పెద్ద శంకరంపేటలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పిజిహెచ్ఎం కంది రాజేశ్వర్ పదవి విరమణ సన్మాన సభలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు సనాతన ధర్మాన్ని విలువలను కూడా నేర్చుకోవాలి అన్నారు. గురువులు నేటి సమాజానికి ఎంతో అవసరమని జ్ఞాన సంపదకు పుట్టినిల్లు గురు బోధనలే అని ఆయన వివరించారు. క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యను ఉపాధ్యాయులు విద్యార్థులకు అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటేశం, ప్రధానోపాధ్యాయులు సత్యకుమార్, ఆయా ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు రామచంద్ర చారి, బి శ్రీనివాస్, విజయ్ కుమార్, ప్రసన్నకుమార్, మారుతి, కె.వి రవీందర్, గోపి, రామకృష్ణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

దేశంలో ఉన్న పార్టీలు ఒకే గొడుగు కింద పనిచేస్తున్నాయి

డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్

విశ్వంభర, బషీర్ బాగ్: దేశంలో ఆధిపత్యం కులాల దోపిడి రాజ్యాలను, పార్టీలను కూల్చాలని బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ అన్నారు. గురువారం బీసీ కులాల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ దేశంలో ఉన్న అన్ని పార్టీలు ఒకే గొడుగు కింద పనిచేస్తున్నాయన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు గడుస్తున్న 90 శాతం మంది ప్రజలు ఆర్థికంగా, సామాజికంగా, విద్యా, రాజకీయ రంగాలలో వెనకబడి ఉన్నారన్నారు. దీనికి ప్రధాన కారణం 90 శాతం ఉన్న ప్రజలు ఐక్యత లేకపోవడమే అన్నారు. అణగారిన వర్గాల ప్రజల మధ్య ఐక్యత లేకుండా ఆధిపత్య వర్గాల వారు నిరంతరం ప్రయత్నం చేస్తున్నారన్నారు. బిజెపి కాంగ్రెస్ పార్టీలు అగ్రకులాల నాయకత్వంలో పనిచేస్తున్నాయన్నారు. రాజ్యాధికారం కొరకు రాష్ట్రంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలు దండు కట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ జన చైతన్య వేదిక రాష్ట్ర యువత అధ్యక్షుడు బోయినీ మహేష్ యాదవ్, బీసీ జన చైతన్య వేదిక జిల్లా అధ్యక్షుడు అంకం గోపాల్ యాదవ్, ఆంజనేయులు, మాసయ్య, నాగేష్, రమేష్, వీరాంజనేయులు ముదిరాజ్, బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వ వైద్యులు

బాలుడు మృతికి కారణమైన వైద్యులను సస్పెండ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి చనిపోయిన బాలుడు కుటుంబానికి 10 లక్షల ఎక్స్ గ్రేసియా చెల్లించాలి



విశ్వంభర, జనగాం జిల్లా : ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ బాలుడు మృతికి కారణమైన వైద్యులను సస్పెండ్ చేసి,వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చనిపోయిన బాలుని కుటుంబానికి 10 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న మండల కార్యదర్శి మాచర్ల సారయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పాలకుర్తి మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న అర్చన కుటుంబాన్ని పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ హాస్పిటల్ ముందు బీఎస్పీ వారితొ కలిసి ధర్నా చేసి అనంతరం ప్రభుత్వ వైద్యాధికారి డిఎంహెచ్వో గారి దృష్టికి జరిగిన సంఘటన విషయాన్ని గతంలో జరిగిన సంఘటనలన్నీ కూడా వారికి వివరించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్పందించిన డిఎంహెచ్వో గారు మాట్లాడుతూ సంఘటనపై నలుగురితో కూడిన బృందం ఎంక్వైరీ చేసి కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు అన్నారు. ఈ సందర్భంగా సోమన్న సారయ్య మాట్లాడుతూ మంగళవారం మొదటి కాన్పు డెలివరీ కోసం ప్రభుత్వ ఆసుపత్రిలో చేరిన పాలకుర్తి మండలంలోని లక్ష్మీనారాయణ పురం గ్రామానికి చెందిన గర్భిణీ యాట అర్చన పురిటి నొప్పులతో బాధపడుతూ గత మూడు రోజుల క్రితం ఆస్పత్రిలో చేరగా. వైద్యుల నిర్లక్ష్యంతో కడుపులోనే బాలుడు మృతి చెందారని విషయం చాలా బాధాకరమని వారన్నారు. గతంలో హాస్పిటల్లో ఇలాంటి సంఘటనలు జరిగాయని పాలకులు మారిన ప్రభుత్వ ఆసుపత్రిలో ఇలాంటి ఘటనలు జరగడం వారి చేతకానితనానికి నిదర్శనం అన్నారు. గర్భిణీ వైద్యం పట్ల ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు నిర్లక్ష్యం చేయడంతో జనగామలో గల ఎంసీఏ తరలించాలని వారి కుటుంబ సభ్యులు కోరినప్పటికీ స్థానిక వైద్య సిబ్బంది స్పందించలేదని వారి కుటుంబ సభ్యులు తెలిపారు అన్నారు. పాలకుర్తి మండల కేంద్రంలో ఆసుపత్రికి ప్రజలు రావాలంటేనే జంకుతున్నారని ప్రజల్లో భయాందోళన పోవాలంటే బాలుని మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకుంటానని మిగతా సిబ్బంది భయంతో వైద్యం అందిస్తారని అన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వ ఆసుపత్రిలో ఇలాంటి సంఘటనలు పునర్వతం కాకుండా చూడాలని ఇలాంటి ఘటనలకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో అన్ని ప్రజాసంఘాలను ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మదార్, బెల్లి సంపత్, భాష బోయిన కుమార్ తదితరులు పాల్గొన్నారు

యూనివర్సిటీ కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులర్ చేయాలి

యూనివర్సిటీ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల మహా ధర్నా ఎమ్మెల్యే కూనంనేని, ఎంపి ఆర్ కృష్ణయ్య, ప్రొఫెసర్ హరగోపాల్

విశ్వంభర, హైదరాబాదు : తెలంగాణ యూనివర్సిటీలలో పని చేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ లు అందరిని రెగ్యులరైజ్ చేయాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, రాజ్యసభ సభ్యులు ఎంపీ ఆర్ కృష్ణయ్య, ప్రొఫెసర్ హరగోపాల్ లు డిమాండ్ చేశారు. తెలంగాణ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ 12 యూనివర్సిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ల అందరిని రెగ్యులర్ చేయాలి అని ఆ తర్వాతనే యూనివర్సిటీ రిక్రూట్మెంట్ జరపాలని డిమాండ్ తో ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద నాయకులు డా. వేల్పుల కుమార్ డా. ఉపేందర్ అధ్యక్షతన మహా ధర్నా నిర్వహించారు. ఈ మహా ధర్నాలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఎం పార్టీ కార్యదర్శి కార్యవర్గ సభ్యుడు నరసింహ, రాజ్యసభ సభ్యులు ఎంపీ ఆర్ కృష్ణయ్య, ప్రొఫెసర్ హరగోపాల్ , శాసనమండలి ప్రతిపక్ష నాయకులు బి ఆర్ ఎస్ పార్టీ చెందిన మధుసూదనాచారి , బీజేపీ ఎమ్మెల్సీ అంజిరెడ్డి , బీజేపి ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు , బిసి వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, పిడబ్ల్యు సంధ్య, మార్క్సిస్ట్ లేని జాతీయ అధ్యక్షులు పద్మ, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, పి ఒ డబ్ల్యు రాష్ట్ర అధ్యక్షులు అనసూయ, ఆల్ యూనివర్సిటీ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ కోఆర్డినేటర్ సభ్యులు డాక్టర్ సామల్ల విజయేందర్ రెడ్డితదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ. కాంట్రాక్టు అధ్యాపకుల న్యాయమైన డిమాండ్ ను గతంలో పరిష్కరించడంలో పాలక పక్షాలు విఫలమయ్యాయి. ప్రస్తుతమున్న అధికారపక్షం వెంటనే మీ సమస్యను పరిష్కరించాలి. దానికోసం మీరందరూ కూడా ఐక్యమై ఉద్యమం చేయాలి. మీ డిమాండ్ నెరవేరే వరకు మీకు మా పార్టీ తరఫున అండగా ఉంటామన్నారు. .ప్రొఫెసర్ హరగోపాల్ ,సిపిఎం పార్టీ కార్యదర్శి కార్యవర్గ సభ్యుడు నరసింహ మాట్లాడుతూ. 1990లో మొదలైన ఈ కాంట్రాక్టు వ్యవస్థ ఇప్పటికీ అనేక మంది జీవితాలను ఆగం చేసిందని, అసలు కాంట్రాక్టు వ్యవస్థ పెద్ద అన్యాయమని ప్రభుత్వాలు వెంటనే ఈ కాంట్రాక్టు వ్యవస్థ లేకుండా అందర్నీ వన్ టైం సెటిల్మెంట్ కింద రెగ్యులరైజ్ చేయాలని అందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సమన్వయంగా పనిచేయాలని తెలిపారు.

రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దు

ధాన్యానికి మంచి ధర అందించాలి - మార్కెట్ వైస్ చైర్మన్

విశ్వంభర, సూర్యాపేట : సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కు రైతులు తీసుక వచ్చే ధాన్యంకు మంచి ధర అందించి వారి కళ్లలో ఆనందం నింపాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ గుప్తా సంబంధిత మార్కెట్ అధికారులను ఆదేశించారు. గురువారం సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ ను ఆయన సందర్శించి రైతుల ధాన్యాన్ని పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మార్కెట్ కార్యాలయంలో రైతులకు పడిన ధరలను పరిశీలించి రైతులకు మంచి ధర వేయాలని అధికారులకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పాటుపడుతుందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల చర్యలను తీసుకుంటుందన్నారు. ఇప్పటికే ప్రతి గ్రామంలో ఐకెపి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేయడంతో పాటు కొనుగోలు చేసిన ధాన్యంకు మూడు రోజుల్లో రైతుల డబ్బులను వారి అకౌంట్లో జమ చేస్తుందన్నారు. అలాగే సన్న. ధాన్యానికి బోనస్ క్వింటాకు రూ. 500 చెల్లిస్తుందని వివరించారు

సమాజ సేవకుడికి దక్కిన అరుదైన గౌరవం

స్ఫూర్తి ప్రదాత దైద నాగరాజుకు గౌరవ డాక్టరేట్

విశ్వంభర, హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ మహానగరంలో ఆబిడ్స్ నందు సూర్య లేక్ కాంప్లెక్స్ లో గురువారం గాడ్ సన్ హోలీ స్పిరిట్ థియోలాజికల్ అకాడమీ చైర్మన్ అండ్ డైరెక్టర్ డాక్టర్ ఎం వి ప్రసాద్ అధ్యక్షతన అవార్డు ఫంక్షన్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్ పర్సన్ డాక్టర్ జీవి వెన్నెల గద్దర్ ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ సమాజంలో ఎంతోమంది జన్మిస్తారు కానీ ప్రజల గుండెలలో కొద్ది మంది మాత్రమే స్థిర స్థాయిగా నిలుస్తారు. వారే మీరు మనం చేసే మంచి పనులే శాశ్వతంగా నిలుస్తాయి. సమాజ సేవ సాంస్కృతిక ,కళా , మరియు సాహిత్య రంగానికి విశిష్ట సేవలందించిన వారికి ఈరోజు గౌరవ డాక్టరేట్ స్వీకరించిన వారందరికీ ప్రత్యేకంగా అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ప్రోత్సహించారు. తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక కళారంగాలను ప్రపంచ పటంలో శాశ్వతంగా ఉండే విధంగా చూడాలన్నారు ఈ సందర్భంగా పలు రంగాలలో విశిష్ట సేవలు అందించిన ప్రతిభావంతులను గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు అందులో భాగంగా నల్గొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం నార్కెట్ పల్లి మండలంకి చెందిన దళిత నిరుపేద కుటుంబానికి చెందిన దైద లింగయ్య సాయమ్మ నర్సమ్మ ల దంపతుల కుమారుడు దైద నాగరాజు కు సామాజిక సేవ సాంస్కృతిక సాహిత్య కళారంగానికి అందించిన సేవలను గుర్తించి హానరి డాక్టరేట్ ఇన్ సోషల్ సర్వీస్ విభాగంలో డే స్ప్రింగ్ తీయలాజికల్ యూనివర్సిటీ టాక్సెస్ అమెరికా వారిచే తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక చైర్ పర్సన్ డాక్టర్ జీవి వెన్నెల గద్దర్ చేతులమీదుగా దైద నాగరాజు కు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసి ఘనంగా సన్మానించారు .

బీఎస్ఎన్ఎల్ సలహా సంఘం సమావేశంలో ఎంపీ వద్దిరాజు

విశ్వంభర, నల్గొండ : బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) నల్లగొండ బిజినెస్ ఏరియా సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంపీ రవిచంద్ర నల్లగొండ పానగల్ రోడ్డులో ఉన్న బీఎస్ఎన్ఎల్ ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ కార్యాలయంలో గురువారం మధ్యాహ్నం జరిగిన టెలికాం సలహా సంఘం సమావేశానికి హాజరై సంస్థ పురోభివృద్ధికి పలు సూచనలు సలహాలిచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ,బీఎస్ఎన్ఎల్ వినియోగదారులకు విశేష సేవలందిస్తున్నదన్నారు. అయితే,ఈ రంగంలో ఎప్పటికప్పుడు చోటు చేసుకుంటున్న మార్పులను నిశితంగా గమనిస్తూ,పరిశోధనలకు ప్రాధాన్యతనిస్తూ పోటీ ప్రపంచాన్ని తట్టుకుని ముమ్ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వినియోగదారులకు సత్వరమే ఎటువంటి అంతరాయం లేని మెరుగైన సేవలందించేందుకు అధికారులు,ఉద్యోగులు,క్షేత్ర స్థాయి సిబ్బంది మరింత కృషి చేయాల్సిందిగా ఎంపీ వద్దిరాజు సలహానిచ్చారు. ఈ సమావేశానికి హాజరయ్యేందుకు విచ్చేసిన ఎంపీ రవిచంద్రకు బీఎస్ఎన్ఎల్ ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ పాశ్యం వెంకటేశ్వర్లు, డిప్యూటీ జనరల్ మేనేజర్ గురువయ్య, అధికారులు రవి ప్రసాద్, మురళీ కుమార్ తదితరులు పుష్పగుచ్ఛమిచ్చి హృదయపూర్వక స్వాగతం పలికారు.ఈ సమావేశం అనంతరం అధికారులు ఎంపీ వద్దిరాజుకు మొక్కను అందజేసి శాలువాతో సత్కరించారు,జ్ఞాపికను బహూకరించారు.

రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి మద్దతు ధర పొందాలి

విశ్వంభర, నాగారం: రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి ప్రభుత్వం మద్దతు ధర పొందాలి అని నాగారం మండల వర్ధమానుకోట వ్యవసాయ విస్తరణాధికారి సంధ్య అని అన్నారు. గురువారం మండల పరిధిలోని పేరబోయిన గూడెం గ్రామాలలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రానీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ధాన్యం తేమశాతం తక్కువ ఉండే విధంగా చూసుకోవాలి అని అన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించాలని రైతులకు సూచించారు. వేసవికాలం దృష్ట కొనుగోలుకేంద్ర లో మంచినీళ్లు ఏర్పాటు చేయాలి. ఈ కార్యక్రమంలో సిసి గిరి పేరబోయిన నాగరాజు, గండమల్ల లక్ష్మయ్య, తిగుళ్ల ప్రశాంత్, కడారి సత్తయ్య, కంచుగట్ల లింగయ్య, దొడ్డి ప్రేమయ్య, అవిలయ్య, రామ్మూర్తి, కిరణ్, సతీష్, వెంకన్న, అనీల్, నాగమణి, జానకి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూభారతి - రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

గత ప్రభుత్వం ధరణి తీసుకువచ్చి ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలం-ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

విశ్వాంబర, పరిగి : భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూ భారతి ఎంతగానో ఉపయోగపడుతుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం పూడూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతిని తీసుకరావటం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వం ధరణి తీసుకువచ్చి ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలం చెందిందని గ్రహించిన ప్రజా ప్రభుత్వం భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు భూభారతి-2025 చట్టాన్ని తీసుకురావడం జరిగింది అన్నారు. భూ భారతి ద్వారా కొత్త ఆర్ ఓ ఆర్ చట్టాన్ని తీసుకొని వచ్చి భూ సమస్యలు సులభతర పరిష్కారానికి నాంది వేయడం శుభ పరిణామని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ , అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ లు భూ భారతి కొత్త ఆర్ ఓ ఆర్ చట్టం విధి విధానాలను రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, ఆర్డీఓ వాసు చంద్ర, తహసిల్దార్ లు భరత్ గౌడ్, లక్ష్మీనారాయణ, రెవెన్యూ సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జై బాపు జై భీమ్ జై సంవిధాన్ ఇంటింటి ప్రచారం

మార్కెట్ కమిటీ చైర్మన్ సభవత్ కృష్ణ నాయక్

విశ్వంభర, మహేశ్వరం: కందుకూరు మండలం గ్రామంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ ప్రోగ్రామ్ లో దూసుకెళ్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ సభవత్ కృష్ణ నాయక్. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కందుకూరు మండలంలో ముచ్చర్ల, ఉట్ల పల్లి, ఆయిలకుంట తండా, బ్యాగర్ కంచ, గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మహేశ్వరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సభావత్ కృష్ణ నాయక్, జెడ్పి ఫ్లోర్ లీడర్ మాజీ ఏనుగు జంగారెడ్డి, కందుకూర్ మాజీ జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణా నాయక్ మాట్లాడుతూ హింసలేని స్వతంత్ర పోరాటంలో విజయం సాధించిన భారత దేశం నేడు మత విద్వేషాలకు బీజేపీ ప్రభుత్వం పునాది వేస్తోంది. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యం రాజ్యాంగాన్ని అడుగడుగునా అవహేళన చేస్తున్న మోదీ ప్రభుత్వం అన్నారు. రాజ్యంగాన్ని నిర్వీర్యం చేస్తూ దేశ ప్రజల హక్కులను హరించే కుట్రలో భాగమే అంబేద్కర్ అవమానించడం దేశ వ్యాప్తంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదం తో కాంగ్రెస్ పార్టీ రాజ్యంగాన్ని పరిరక్షిస్తుంది. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అండేకర్ సురేందర్, సులేమాన్, డైరెక్టర్ ప్రశాంత్, అంజు, సరికొండ పాండు, సరికొండ జగన్, పాండురంగారెడ్డి, యుగంధర్ గౌడ్, అబ్దుల్ వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

చిట్టుపాక అశోక్ మాదిగకు దళితరత్న అవార్డు

విశ్వంభర, రవీంద్రభారతి :- మలక్ పేట్ ముసారంబాగ్ కి చెందిన దళిత నేత చిట్టుపాక అశోక్ మాదిగకు దళితరత్న అవార్డు వరించింది. సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు ఎంఆర్పిఎస్ మలక్ పేట్ నియోజక వర్గం నాయకులుగా దళితుల హక్కుల కోసం చేస్తున్న కృషిని గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేశారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ,ఎస్సీ ఉప కులాల చైర్మన్ ఎంఆర్పిఎస్ అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ రవీంద్రభారతిలో బాబు జగ్జీవన్ , అంబే డ్కర్ జయంతి ఉత్సవాలలో చిట్టుపాక అశోక్ మాదిగ కు అందజేయడం జరిగింది. బాబు జగ్జీవన్ , అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ ఇటుక రాజు మాదిగ, టిఎంఆర్పిఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ గంట సుదర్శన్ మాదిగ, నాగరంలోని జరిగిన కార్యక్రమంలో పోలేపాక వెంకన్న మాదిగ, బ్యాగరి అన్నయ్య, కోయడ వెంకటస్వామి మాదిగ తదితరులు పాల్గొన్నారు.



విప్రధాని నరేంద్ర మోడీ, బీజేపీ పార్టీ రాజకీయ కక్ష సాధింపు ధోరణిని నిరసిస్తూ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ.డి కార్యాలయం ముందు నిరసన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. (విశ్వంభర, ఎల్బీనగర్)

పాదచారులకు చోటు ఎక్కడ ?

విశ్వంభర, హైదరాబాదు: ముషీరాబాద్ నియోజకవర్గం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం ప్రాంతాలలో అడ్డగోలు వాహనాల అక్రమ పార్కింగ్లు అటుగా రాకపోకలు సాగించే వారికి ఇబ్బందిగా మారింది. కొన్ని వాహనాలు నెలల తరబడి ఎవరికీ తెలవదు ఎందుకు ఇక్కడ పార్కింగ్ చేస్తారో అన్నట్టుగా అక్కడ చూస్తే కనిపిస్తుంది. రోజుల తరబడి అక్కడే ఉంటున్న వాహనాలు పాదచారులకు చోటు లేకుండా మారింది. ట్రాఫిక్ పోలీసులు చొరవచూపి అక్రమంగా పార్కింగ్ చేసిన వాహనాలను తొలగించాలని అక్కడికి వచ్చేవారు అంటున్నారు.

నిరసనలో పాల్గొన్న కుడా చైర్మన్ ఇనగాల

విశ్వంభర, అనుమకొండ: వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి హైదరాబాద్ ఈడీ కార్యాలయం ముందు నిరసనలో పాల్గొన్నారు. నేషనల్ హెరాల్డ్ కేసులో ఏఐసీసీ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను ఈడీ ఛార్జ్ షీట్ లో చేర్చడాన్ని నిరసిస్తూ టీపీసీసీ అధ్యక్షుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నిరసన వ్యక్తం చేసింది. గన్ పార్క్ నుంచి బషీర్ బాగ్ ఈడీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం ఈడీ కార్యాలయం ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ ధర్నాలో ఏఐసీసీ ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, పార్టీ నాయకులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా బీజేపీ ఫాసిస్టు పాలన కొనసాగిస్తోందని ధ్వజమెత్తారు. రాహుల్ గాంధీకి పెరుగుతున్న ఇమేజ్ ఓర్వలేక మోదీ సర్కార్ అక్రమ కేసుల కుట్రలకు తెరలేపిందన్నారు. తెలంగాణ ప్రజలకు నిజాలు తెలియాలనే ఈ ధర్నా కార్యక్రమం చేపట్టామన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన నేషనల్ హెరాల్డ్ పత్రికకు రూ.90 కోట్లు రుణం ఇస్తే మనీలాండరింగ్ జరిగినట్లు ఎలా అవుతుందని ప్రశ్నించారు. రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై అక్రమ కేసులు పెట్టి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. నేషనల్ హెరాల్డ్ పత్రికకి సంబంధించి ఎలాంటి లావాదేవీలు జరగలేదన్నారు. మోదీ హవా తగ్గుతున్న క్రమంలో రాహుల్ గాంధీ ఇమేజ్ ను దెబ్బ తీసేందుకు అక్రమ కేసులు బనాయిస్తున్నారని గాంధీ కుటుంబం ఏనాడు కేసులకు భయపడింది లేదన్నారు. రాహుల్ గాంధీ ఒక ఫైటర్ అని ఆయన దేశ ప్రజల గొంతుక అన్నారు. కుల గణనతో రాహుల్ గాంధీ మోదీకి రాజకీయ మరణ శాసనం రాశారని బీహార్ ఎన్నికల్లో ఓటమి భయంతోనే రాహుల్ గాంధీ, సోనియా గాంధీపై అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. ఎన్నికలు రాగానే ప్రతి పక్షాలపై ప్రభుత్వ దర్యాప్తు సంస్థలను వాడడం మోదీ, అమిత్ షాకు అలవాటుగా మారిందన్నారు. గుజరాత్ లో ఏఐసీసీ సమావేశాలతో బీజేపీ నేతల్లో వణుకు మొదలైందన్నారు. దేశం కోసం గాంధీ కుటుంబం చేసిన త్యాగాలు చేసిందని స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నవారు బీజేపీ పార్టీలో ఒక్కరైనా ఉన్నారా అని ప్రశ్నించారు.

మొక్కల సంరక్షణ పై ఆరా: డీఎఫ్ఓ కిష్టాగౌడ్

విశ్వంభర, జూలూరుపాడు: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల పరిధిలోని నల్లబండబోడు నుండి అనంతారం వరకు సుమారు నాలుగు కిలోమీటర్ల దూరం రోడ్డుకి ఇరువైపుల ఉన్న మొక్కలను జిల్లా అటవీశాఖ అధికారి కృష్ణ గౌడ్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ అధికారి ప్రసాద్ రావు ను మొక్కల పెంపకంపై ఆరా తీశారు. మొక్కలను సంరక్షించాలని అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. ఎనిమిదేళ్ల మొక్కల స్థానంలో మామిడి కుంకుడు చింత మొక్కలను నాటాలని సూచించారు. వేసవికాలం అయినందున రెండు నెలలు మొక్కల పరిరక్షణ బాధ్యత తీసుకోవాలని సూచించారు. రెండు నెలలు మొక్కలను కాపాడితే తర్వాత కాలంలో మొక్కలు ఏపుగా పెరుగుతాయని అన్నారు. వినోబా నగర్ ప్లాంటేషన్ లో పెరుగుతున్న మొక్కలను పరిశీలించారు. ప్లాంటేషన్ పై కొన్ని సలహాలు సూచనలు మండల అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ అధికారి ప్రసాద్ రావు, డిఆర్ఓ, ఎఫ్బిఓ, కిషన్ శరత్, రేఖలు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం

విశ్వంభర, మహాదేవపూర్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని నాలుగో అంగన్వాడి కేంద్రంలో గురువారం అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. పోషణ్ పక్వాడలో భాగంగా అంగన్వాడీ కేంద్రంలో చిన్నపిల్లలకు అక్షరాభ్యాసం మరియు అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించారు. ఏఎన్ఎం హేమలత మాట్లాడుతూ పోషకాహారం తీసుకోవడంలో గర్భిణీ స్త్రీలు బాలింతలు అంగన్వాడి టీచర్లు చెప్పిన విధంగా పోషకాహారం తీసుకొని వారి యొక్క పిల్లల ఎదుగుదలకు మరియు పిల్లలు ఆరోగ్యకరంగా ఉండుటకు దోహదపడాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడి సెంటర్ల ద్వారా పోషకాహారం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం వెంకటమ్మ, అంగన్వాడీ టీచర్ సునీత, ఆశా వర్కర్ మాధవి, పిల్లల తల్లులు, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూభారతి చట్టం

కలెక్టర్ ఇలా త్రిపాఠి

విశ్వంభర, నల్గొండ జిల్లా, దేవరకొండ రెవిన్యూ డివిజన్ పరిధిలోని చింతపల్లి మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన తెలంగాణ భూభారతి చట్టం (భూమి హక్కుల రికార్డు చట్టం)-2025 పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు కలెక్టర్ ఇలా త్రిపాఠి హాజరయ్యారు.

రైతులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల కోసం, ప్రత్యేకించి రైతులకు వారి భూముల పై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూభారతి చట్టం ద్వారా దొరుకుతుందని, జూన్ 2 నుండి ఆన్లైన్లో భూభారతి చట్టం పోర్టల్ పనిచేస్తుందన్నారు. భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు మీ -సేవలో లాగే దరఖాస్తు చేసుకోవచ్చని, ఏదైనా సమస్య పరిష్కారానికి దరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరించడం జరుగుతుందని, ఒకవేళ పరిష్కరించలేక పోతే చాలాన్ ద్వారా చెల్లించిన మొత్తాన్ని తిరిగి చెల్లించడం జరుగుతుందని వెల్లడించారు. ధరణిలో వ్యవసాయ సబ్ డివిజన్ పై ఎలాంటి ప్రస్తావన లేదని, భూభారతి చట్టంలో సబ్ డివిజన్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న భూభారతి చట్టంలోని నిబంధనల ప్రకారం రికార్డులను అప్డేట్ చేయడం జరుగుతుందన్నారు. రైతులు ఇకపై బ్యాంకు రుణాలకు వెళ్ళినప్పుడు భూములకు సంబంధించిన కాగితాలను సమర్పించాల్సిన అవసరం లేదని, భూభారతి పోర్టల్ లో నమోదైన రికార్డుల ఆధారంగానే బ్యాంకు రుణాలు ఇస్తారని తెలిపారు. భూభారతి చట్టంలోని ముఖ్యమైన అంశాలను ఆమె వివరిస్తూ భూభారతీ చట్టంలో మ్యుటేషన్లు ఆటోమేటిక్ గా అవుతాయని, 30 రోజుల్లో మ్యుటేషన్ కాకపోతే 31వ రోజు ఆటోమెటిగ్గా మ్యుటేషన్ జరుగుతుందన్నారు. రిజిస్ట్రేషన్ మ్యుటేషన్, సాదా బైనామా కు సంబంధించిన వివరాలు అన్నింటిని రైతులు ఇతర రైతులతో పంచుకోవాలని, చట్టంపై అందరికీ పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. భూభారతి చట్టంలోని అంశాలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే ఆర్డిఓ కార్యాలయాల్లో ఫిర్యాదుల విభాగాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇక్కడ ఫిర్యాదులను సమర్పించి పరిష్కరించుకోవచ్చని, ఒకవేళ రైతులకు ఎవరికైనా న్యాయసహాయం అవసరమైతే ఉచిత న్యాయ సహాయాన్ని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా భూములకు సంబంధించిన అవినీతిని అరికట్టి, రెవెన్యూ శాఖను బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుందన్నారు.సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ మాట్లాడుతూ భూ వివాదాలు లేని నియోజకవర్గంగా దేవరకొండ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దేందుకు భూ భారతి చట్టం ఉపయోగపడుతుందన్నారు. తమ ప్రభుత్వం 100 సంవత్సరాలు చెప్పుకునేలా ఒక గొప్ప చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. రైతులకు మేలు జరిగేలా, భూ వివాదాలు లేని చట్టంగా ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. భూములకు సంబంధించిన అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం దొరికిందని, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణిలో ఇలాంటి ఆకాశము లేదని, ధరణి వల్ల అనేక సమస్యలు వచ్చాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని నాలుగు జిల్లాలలోని నాలుగు మండలాలలో పైలెట్ ప్రాజెక్టుగా దీన్ని ప్రవేశపెట్టిన తర్వాత చట్టాన్ని తీసుకురావడం జరిగిందని, జూన్ 2 నుండి భూభారతి పోర్టల్ అమల్లోకి వస్తుందన్నారు. అంతేకాక ప్రభుత్వం గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన గ్రామ పరిపాలన రెవెన్యూ వ్యవస్థను తిరిగి బలోపేతం చేసే విధంగా పదివేల మంది గ్రామ పాలనా అధికారులను నియమించనున్నామని, దీని ద్వారా రెవెన్యూ వ్యవస్థను పటిష్టం చేయడం జరుగుతుందని చెప్పారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ భూభారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలపై రైతులకు అవగాహన కల్పించారు. గతంలో ధరణిలో రికార్డుల నిర్వహణ లేదని, ఇప్పుడు రికార్డుల నిర్వహణ ఉంటుందని, భూమి కలిగిన ప్రతి రైతుకు ఆధార్ కార్డు లాగే భూధార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని, గతంలో ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే అప్పిల్ వ్యవస్థ లేదని, ఇప్పుడు మూడంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని, ప్రతి అంశం భూభారతి పోర్టల్ ఉంటుందని, ఎవరైనా వారి భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకోవచ్చు అని తెలిపారు. దేవరకొండ ఆడిషనల్ ఎస్పీ మౌనిక, దేవరకొండ డిఓ రమణారెడ్డి, తహసిల్దార్ రామకాంత్ శర్మలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అలివేలు, మాజీ శాసనసభ్యులు యాదగిరి రావు
తదితరులు పాల్గొన్నారు.

యంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సమావేశం విజయవంతం

రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి

విశ్వంభర, హైదరాబాదు: ఏప్రిల్ 16,17 తేదీలలో యంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సమావేశం లు బాగ్ లింగంపల్లి హైదరాబాద్ ఓంకార్ భవన్ యంసిపిఐయు రాష్ట్ర కార్యాలయంలో కామ్రేడ్ పల్లె మురళి అధ్యక్షతన జరిగినాయి.ఈ సందర్భంగా యంసిపిఐ (యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ కమ్యూనిస్టు ల ఐక్యత కోసం నిరంతరం కృషి చేస్తూ, ఈ దేశంలో ఉన్న అగ్రవర్ణ ఆదిపత్య పాలకులకు వ్యతిరేకంగా నూటికి తొంబై మూడు శాతం ఉన్న బహుజన సమాజం అదికారంలోకి వచ్చినప్పుడు మాత్రమే ఈ దేశంలో గణతంత్ర, సెక్యులర్ ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ జరుగుతుంది అని దాని కోసం అహర్నిశలు ఉద్యమించిన యంసిపిఐ(యు) అఖిలభారత కార్యదర్శి గా బాధ్యతలు నిర్వహిస్తూ అమరత్వం పొందిన కామ్రేడ్ యండి గౌస్ 4 వర్ధంతి సభలను ఏప్రిల్ 19 వ తేదీన ఘనంగా నిర్వహించాలని యంసిపిఐ (యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి రాష్ట్ర కమిటీ లో పిలుపు నిచ్చారు. ఈ దేశం లో ఆర్థిక అసమానతలు, దోపిడీ పోయి ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని సాగినా ప్రజా ఉద్యమాలలో మరణించిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల, మలిదశ పోరాట అమరవీరుల, దొరలకు దోపిడీ దారుల వారి గుండాలచే హత్య కావించ బడిన ఉమ్మడి కమ్యూనిస్టు ఉద్యమ అమరవీరుల, యంసిపిఐ(యు) అమరవీరుల-అమరజీవుల సంస్మరణ వారోత్సవాలు ఏప్రిల్ 24 నుంచి మే 1 వరకు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిర్వహించాలని పిలుపునిచ్చారు.మేడే ను సామ్రాజ్యవాద యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా ప్రపంచ కార్మిక వర్గ హక్కుల పరిరక్షణ దినంగా జరుపాలని కోరినారు. మే 9 వ తేదీన యంసిపిఐ (యు) పోలిట్బ్యూరో సభ్యులు వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట సేనాని అమరజీవి కామ్రేడ్ భీంరెడ్డి నర్సింహా రెడ్డి 17వ వర్ధంతి సభలను రాష్ట్ర వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక కార్పోరేట్ అనుకూల ఫాసిస్టు పాలనకు వ్యతిరేకంగా జరుపాలని పిలుపు నిచ్చారు. మే 12 న యంసిపిఐ(యు) వ్యవస్థాపక నేత అసెంబ్లీ టైగర్ అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాల ప్రారంభ సభ కామ్రేడ్ ఓంకార్ స్మారకార్ధం నిర్మాణం చేసిన 105 ఫీట్ల స్తూపం మచ్చాపూర్ వద్ద మధ్యాహ్నం 12 గం ల నుండి నిర్వహించాలని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మే 20న కార్మిక, రైతు వ్యతిరేక కేంద్ర ప్రభుత్వ విధానాలను ఉపసంహారణ చేయాలని జరుగుతున్న సార్వత్రిక సమ్మె, గ్రామీణ బందు ను పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి, గోనె కుమారస్వామి, వస్కుల మట్టయ్య, హెన్ రెడ్డి హంసా రెడ్డి, పెద్దారపు రమేష్, మంద రవి, వాంకుడోతు తుకారాం నాయక్, రాష్ట్ర కమిటీ సభ్యులు గుండబోయిన చంద్రయ్య, వస్కుల సైదక్క, కర్రోళ్ళ శ్రీనివాస్, గాదె మల్లేష్, నర్రా ప్రతాప్, కన్నం వెంకన్న, తుడుం అనిల్ కుమార్, పోతుగంటి కాశీ, అంగడి పుష్ప, తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి భూభారతి గొప్ప చట్టం

నూతన చట్టం అవగాహన సదస్సులో ఎమ్మెల్యే నాగరాజు

విశ్వంభర, హనుమకొండ: రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం గొప్పదని వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్. నాగరాజు అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా హసన్పర్తి మండలం ఎర్రగట్టుగుట్ట సమీపంలోని బాలాజీ గార్డెన్స్లో భూభారతి చట్టం, రైతుల చుట్టం కార్యక్రమంలో భూభారతి చట్టంపై రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించేందుకు రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా భూభారతి- నూతన ఆర్వోఆర్ చట్టానికి సంబంధించిన పలు అంశాలు, మార్గదర్శకాలపై వీడియో సందేశాన్ని ప్రదర్శించారు. నూతన చట్టానికి సంబంధించి ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్ చదివి వినిపించారు. భూ సమస్యల పరిష్కారం, యాజమాన్య హక్కుల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన భూభారతి చట్టం ద్వారా పరిష్కారమవుతాయని ఆశిస్తున్నట్లు తెలిపారు. సదస్సులో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు అడిగిన భూ సమస్యలపై ఆర్డీవో రాథోడ్ రమేష్, స్థానిక తహసీల్దార్ చల్లా ప్రసాద్ సమాధానమిచ్చారు.

ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కెఆర్. నాగరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ధరణి విషయమై ఒక మాటిచ్చారని, మాట ప్రకారం రైతులు, ప్రజలకు ఉపయోగపడే నూతన చట్టం భూభారతి ని తీసుకువచ్చారని అన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద హనుమకొండ జిల్లాలోని హసన్పర్తి మండలంలో చేయడం సంతోషకరంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం భూ సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. ఈ చట్టం ద్వారా సమస్యలు ఒక్క పైసా ఖర్చు లేకుండా నిజమైన రైతులకు, ప్రజలకు భూహక్కులు లభిస్తాయన్నారు. కార్పొరేషన్ పరిధిలో విలీన గ్రామాలలో చాలా విలువైన భూములు ఉండడంతో భూసమస్యలు వస్తున్నాయని, వాటిని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ చట్టం ద్వారా ఏవైనా న్యాయపరమైన సమస్యలు తలెత్తినప్పుడు కమిషన్ ఏర్పాటు చేస్తారని, తద్వారా వాటి పరిష్కారానికి చర్యలు చేపడతారని అన్నారు. ఈ సదస్సులో హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన భూభారతి చట్టం మార్గదర్శకాలను రైతులు ప్రజలకు తెలియజేసేందుకు జిల్లాలో తొలిసారిగా హసన్ పర్తిలో అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. భూభారతి చట్టంలో భూ సమస్యల పరిష్కారం కోసం కొత్త రూల్స్ వచ్చాయన్నారు. నూతన చట్టం రూల్స్ గురించి తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లకు, ఆర్ఐలకు కలెక్టరేట్లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. రైతులు, ప్రతి ఒక్కరికీ నూతన చట్టం భూభారతి, దానిలోని అంశాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలన్నారు. సదస్సులో పాల్గొన్న రైతులు, ప్రజలు ఇంతకు ముందు ధరణి లో ఎలాంటి హక్కులు ఉన్నాయి, ఇప్పుడు భూభారతి చట్టంలో ఎలాంటి రైట్స్ ఉన్నాయనేది అడిగారని, అడిగిన ప్రతి ఒక్కరికీ ఆర్డీవో, తహసీల్దార్ లు వివరించారని అన్నారు. సదస్సుకు హాజరైన ప్రతి ఒక్కరు తమ తమ గ్రామాల్లో నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం గురించి ప్రజలకు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. నూతన చట్టం ద్వారా తప్పులు సవరించుకోవడానికి అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహరెడ్డి, ఆత్మకూరు మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ తంగళ్ల పల్లి తిరుపతి, కార్పోరేటర్ దివ్యరాణి, పిఎసిఎస్ ఛైర్మన్లు బిల్లా ఉదయ్ రెడ్డి, మేర్గు రాజేష్ గౌడ్, చల్లా గోపాల్ రెడ్డి, ఇతర అధికారులతో పాటు మండలంలోని వివిధ గ్రామాల రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

హసన్పర్తి 66 డివిజన్ సమస్యలపై సిపిఎం ధర్నా

విశ్వంభర, హనుమకొండ: హన్మకొండ జిల్లా హసన్పర్తి 66వ డివిజన్లో ప్రజలు తాగునీటి సమస్య, శునకాల బెడద, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం వంటి సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలం మొదలైనా డ్రైనేజీలు శుభ్రం చేయకపోవడం వల్ల నీటి నిల్వలు, దుర్వాసనలు, దోమల బెడద వంటి సమస్యలు గణనీయంగా పెరిగాయి. ఈ నేపథ్యంలో సిపిఎం హసన్పర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ప్రజల ప్రాథమిక అవసరాలు పట్టించుకోకుండా అధికారుల నిర్లక్ష్య ధోరణిని సిపిఎం నాయకులు తీవ్రంగా వ్యతిరేకించారు. వెంటనే సమస్యలు పరిష్కరించకపోతే, పోరాటాన్ని ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ రాస్తా రోకోలో సిపిఎం మండల కార్యదర్శి గుమ్మరాజుల రాములు ఆధ్వర్యంలో మండల కమిటీ సభ్యులు అశోక్, మంద సుచందర్, వేలు సుమన్, వేలు రజిత, నాంపల్లి మౌనిక తదితరులు పాల్గొన్నారు.

రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి మద్దతు ధర పొందాలి

విశ్వంభర, నాగారం: రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి ప్రభుత్వం మద్దతు ధర పొందాలి అని నాగారం మండల వర్ధమానుకోట వ్యవసాయ విస్తరణాధికారి సంధ్య అని అన్నారు. గురువారం మండల పరిధిలోని పేరబోయిన గూడెం గ్రామాలలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రానీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ధాన్యం తేమశాతం తక్కువ ఉండే విధంగా చూసుకోవాలి అని అన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించాలని రైతులకు సూచించారు. వేసవికాలం దృష్ట కొనుగోలుకేంద్ర లో మంచినీళ్ల ఏర్పాటు చేయాలి. ఈ కార్యక్రమంలో సిసి గిరి పేరబోయిన నాగరాజు, గండమల్ల లక్ష్మయ్య, తిగుళ్ల ప్రశాంత్, కడారి సత్తయ్య, కంచుగట్ల లింగయ్య, దొడ్డి ప్రేమయ్య, అవిలయ్య, రామ్మూర్తి, కిరణ్, సతీష్, వెంకన్న, అనీల్, నాగమణి, జానకి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఈడీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ నేతల నిరసన

- పెద్ద ఎత్తున ర్యాలీగా బయలుదేరిన కూకట్పల్లి కాంగ్రెస్ నేతలు
- నాంపల్లి ఈడి కార్యాలయం ముట్టడికి యత్నం

విశ్వంభర, హైదరాబాదు:నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను ఈడీ చార్జీషీట్లో చేర్చిన ఘటనపై టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమాలు చేపట్టింది. ఈ నేపథ్యంలో కూకట్ పల్లి నియోజకవర్గం వై జంక్షన్ వద్ద మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా సమీకరమయ్యారు. ఈ నిరసన కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై, ఈడీ ఆఫీసు ముట్టడికి కార్యకర్తలకు నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలైన సీబీఐ, ఈడీలను బీజేపీ ప్రభుత్వం తమ రాజకీయ ప్రత్యర్థులపై కక్షసాధించేందుకు ఉపయోగిస్తోందని విమర్శించారు. ప్రతిపక్షాలను అణచివేసేందుకు బీజేపీ అవి జేబు సంస్థలుగా మారుస్తోందని మండిపడ్డారు. ప్రజలు ఈ కుట్రలను గమనిస్తున్నారని, త్వరలోనే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కూకట్పల్లి నుంచి భారీ సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు ఈడి డౌన్ డౌన్

డి సిల్ట్ పనిని ప్రారంభించిన మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్

విశ్వంభర, సూర్యాపేట: రానున్న వర్షా కాలం దృష్ట్యా వర్షపు నీరు నిలువ ఉండ కుండా ఉండుటకు గాను ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా పట్టణంలోని పెద్ద మురికి కాలువలు, నాలాలో సిల్ట్ ను తొలిగించుట కు గాను మున్సిపల్ నిధులు రూ 25.00 లక్షలు కేటాయించి సిల్ట్ తీయు పనులు చెప్పట్టుట జరుగుతుంది అని మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్ తెలిపారు. గురువారం పట్టణంలోని ఎస్.వి. ఇంజనీరింగ్ కళాశాల వద్ద సిల్ట్ తీయు పనిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి.ఈ సత్యారావు, శానిటరీ ఇన్స్పెక్టర్ సారగాండ్ల శ్రీనివాస్, ఏ.ఇ తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు

సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



విశ్వంభర, తలకొండపల్లి:ప్రజా సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తలకొండపల్లి బీఆర్ఎస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడారు. అధికారంలోకి రావడానికి అమలు కాని హామీలను కాంగ్రెస్ పార్టీ ఇచ్చి ఇప్పుడు ప్రజలను మోసం చేస్తూ ఉందని అన్నారు. రైతులకు రుణమాఫీ రైతు బంధు వివాహం జరిగిన మహిళలకు తులం బంగారం ఇస్తామని మోసం చేసిందని అన్నారు.ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చే వరకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల తరఫున పోరాటం చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ఏదుల రాజు, ఉపాధ్యక్షుడు జంగయ్య, నాయకులు మండల కృష్ణయ్య, రవీందర్, అశోక్ గౌడ్, కొండల్, వెంకటేష్, వెంకటయ్య, మల్లేష్, నర్సింహా, లింగం యాదవ్, రాఘవేందర్, జాను, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించండి ఎంఈఓ లావూరి బాలు.

విశ్వంభర, నల్గొండ: మిర్యాలగూడ పట్టణ పరిధిలోని గాంధీ పార్క్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంఈఓ లావూరి బాలు సుందర్ నగర్ కాలనీలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు డిజిటల్ క్లాసులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు కురువనాయక్, ఉపాధ్యాయులు ప్రవీణ్, రామ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సంధ్యారాణి, సలీమా, రజియా, శ్రీనివాస్ చారి, మధు, సౌమ్య, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్ తో యువకుడు మృతి

విశ్వంభర, సంస్థాన్ నారాయణపురం: విద్యుత్ షాక్ తో యువకుడు మృతి చెందిన ఘటన మండలంలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చిమిర్యాల గ్రామానికి చెందిన కొల్లూరి పవన్ ప్లంబర్గా పనిచేస్తున్నాడు. పవన్ రోజువారి విధిగా మండలంలోని కొత్తగూడెం గ్రామంలో నూతన ఇంటిలో ప్లంబర్ పనికి వెళ్లగా అనుకోకుండా విద్యుత్ షాక్ తగిలింది. గమనించిన చుట్టుపక్కల వారు పవన్ ను చౌటుప్పల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అప్పటికే కొల్లూరి పవన్ మృతి చెందాడని వైద్యులు తెలిపారు. చేతికొచ్చిన కొడుకు మృతి చెందడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జగన్ తెలిపారు.

అన్ని బ్రాహ్మణ సంఘాల సమన్వయ కర్తగా బసవరాజు శ్రీనివాస్.

విశ్వంభర, సంస్థాన్ నారాయణపురం: నారాయణపురం మండలంలోని పుట్టపాక గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, విదార్థులు నేడు ఉదయం గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. సుమారు 150 మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇందులో భాగంగా గ్రామ వీధుల్లో విద్యార్థులు మానవ హారం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు విద్యార్థులు ప్లకార్డులు, ఫ్లెక్సీలతో బడిబాట సందేశాన్ని గ్రామస్థులకు తెలియజేశారు. విద్యార్థులు గ్రామ కూడళ్ళలో సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ ఆకట్టుకొన్నారు. కార్యక్రమం ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగింది. గ్రామస్థులు ఉపాధ్యా యులను, విద్యార్థులను అభినందిస్తూ కార్యక్రమానికి సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ ఎమ్ ఎన్..సి.యల్లయ్య, స్థానిక హైస్కూల్ హెచ్ ఎమ్ హనుమంతు, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విమల, హేమలత, పద్మావతి, అంతటి శ్రీనివాసులు, సునీత పాల్గొన్నారు.

గోశాల వార్తలకు ఖండించిన అన్నవరపు సత్యనారాయణ

విశ్వంభర, జూలూరుపాడు: గత కొన్ని రోజులుగా టీటీడీ ప్రతిష్టను హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరిస్తున్న తీరును వందే గోభారతి ఇన్చార్జి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అన్నవరపు సత్యనారాయణ ను వందే భూభారతి జాతీయ చైర్పర్సన్ ఉదయలక్ష్మి పూర్తి సమాచారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ త్వరలో తిరుమల గోశాలను సందర్శించి నిజానిజాలు తెలుసుకుని పూర్తి నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి, వందే గో భారతి చైర్ పర్సన్ ఉదయలక్ష్మి దృష్టికి తీసుకెళ్తామని ఆయన అన్నారు.

పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో టీకాలు

విశ్వంభర, త్రిపురారం: పశువులకు వ్యాధినివారణ టీకాలు సకాలంలో వేయించి నివారణ చర్యలు చేపట్టాలని మండల పశువైద్యాధికారి సిహెచ్. నాగేంద్ర తెలిపారు. త్రిపురారం మండల పరిధిలోని సత్యనారాయణపురం గ్రామంలో గురువారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల ఖమ్మం చేపట్టి పశువులకు టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 14ఆవులకు, 234 గేదెలకు టీకాలు వేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి సి.హేచ్. నాగేంద్ర, డాక్టర్ శశికళ, సిబ్బంది ఎల్. రామ్ కోటి, యండి. అసీమ్, రేణుక, గోపాల మిత్రలు సైదులు, అశోక్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రం పరిధిలో "పోషణ పక్షం"

విశ్వంభర, మిర్యాలగూడ: మిర్యాలగూడ(యు) ప్రాజెక్ట్ చిల్లాపురం సెక్టార్ పరిధి తుంగపాడు అంగన్వాడీ కేంద్రం పరిధిలో గురువారం ఐసీడీఎస్ "పోషణ పక్షం" కార్యక్రమం ను గురువారం సీడీపీఓ మమత ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ.. అక్కడకు విచ్చేసిన గర్భిణీలకు, బాలింతలకు, లబ్ధిదారులకు వివిధ రకాల పౌష్టికాహార ప్రాముఖ్యతను వివరించడం జరిగింది. అదేవిధంగా పరిసర ప్రాంతాలలో చౌకగా లభించే చిరుధాన్యాలను ఉపయోగించి ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలను తీసుకోవాలని, ఆహార భద్రత పాటించవలెనని చెప్పడం జరిగింది. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా పౌష్టికాహార ప్రాముఖ్యతను వివరిస్తూ, గర్భిణీలు, బాలింతలు తగు ఆహార నియమాలు పాటిస్తూ, సమతుల ఆహారాన్ని తీసుకుంటూ, రోజువారీ జీవితంలో చిరుధాన్యాలను ఒక భాగంగా చేసుకోవాలని వివరించడం జరిగింది. అదేవిధంగా గర్భిణీలు మరియు బాలింతలు కూల్ డ్రింక్స్ లాంటివి తీసుకోకూడదని, పిల్లలకు జంక్ ఫుడ్స్ తినే అలవాటు మాన్పించాలని, వాటి వలన కలిగే నష్టాలను వివరించడం జరిగింది. రోజువారీ నిత్య జీవితంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, అధిక ప్లాస్టిక్ వినియోగం వలన కాన్సర్ తదితర వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని, కావునా తగు జాగ్రత్తలు పాటించాలని అవగాహన కల్పించడం జరిగింది. ఈకార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ వాణి, రూప శ్రీ, రాగ్యా నాయక్, మంగమ్మ, కవిత, జయరాణి, రెహనా, పేరమ్మ, జ్యోతి, పద్మ, ప్రమీల, నాగమ్మ మరియు హెల్పర్స్, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు, లబ్ధిదారులు, స్థానిక మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

ఇకపై డే బై డే మున్సిపల్ పనులపై రివ్యూ..
ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా పని చేయాలి.. ఎమ్మెల్యే హుకుం

విశ్వంభర, మిర్యాలగూడ: మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయం నందు గురువారం అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ పాల్గొన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని పారిశుధ్యం, డ్రైనేజ్, వాటర్, ఎలక్ట్రికల్ సప్లయ్, స్ట్రీట్ లైట్స్ ఇతర కార్యక్రమాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలోని ప్రజలు రద్దీగా ఉండే ప్రధాన ప్రాంతాలైన డాక్టర్స్ కాలని, కూరగాయల మార్కెట్, బస్టాండ్, ఇతర ప్రదేశాలలో డ్రైనేజ్ గానీ, చెత్త గానీ లేకుండా శుభ్రంగా ఉంచాలని సూచించారు. అలాగే పట్టణంలో స్ట్రీట్ లైట్స్ లేని ప్రతీ వార్డ్ లో అతి త్వరగా స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేయాలని సూచించారు.పట్టణంలో దోమలు కూడా అధికంగా ఉన్నాయని ప్రజలు ఫిర్యాదు చేస్తున్నారు. కావున పట్టంలోని ప్రధాన కాలువ నీ జెసిబి లు పెట్టి పూర్తిగా శుభ్రం చేయాలని సూచించారు. అలాగే పట్టణంలో నీటి సమస్యలు ఎక్కడ ఉన్నా తక్షణమే పరిష్కరించాలి అని అన్నారు. ప్రతిసారి మీటింగ్ లో చెప్పడం పోవడం అవుతుంది గాని పట్టణంలో ఎలాంటి మార్పు కనిపించట్లేదు, అధికారులు, సిబ్బంది పనులలో నిర్లక్ష్యం చేస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

48 గంటలకు ఒకసారి డే బై డే మున్సిపల్ ఆఫీస్ లో రివ్యూ మీటింగ్ పెడతాము. రోజూ మీరు చేసిన పనుల అప్డేట్స్ మాకు తెలియజేయాలి. మూడు నెలల్లో పట్టణంలో మార్పు కనిపించాలి. ప్రజల్లో ఎలాంటి ఫిర్యాదులు లేకుండా పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, బి ఎల్ అర్ బ్రదర్స్, తదితరులు పాల్గొన్నారు.

స్వాతి రెసిడెన్సీ దగ్గర ఆగిన ట్రంక్ లైన్ పనులు ప్రారంభం.

విశ్వంభర, ఎల్బీనగర్ :-స్వాతి రెసిడెన్సీ దగ్గర ఆగిన ట్రంక్ లైన్ పనులు సకాలంలో పూర్తి చేయాలి అని ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. గురువారము ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి బాలాజీ నగర్,ఫేస్.2,లక్ష్మీ భవాని కాలనీ,టీ నగర్,కె.వి.ఎస్.రెడ్డి కాలనీ,శ్రీరామ్ నగర్ కాలనీ,అంజలి రెసిడెన్సీ,స్వాతి రెసిడెన్సీ,లక్ష్మీ ప్రసన్న కాలనీ,ఆదర్శ నగర్,పవన్ గిరి,ఎల్లారెడ్డి ఫేస్.2 తదితర కాలనీల లో పర్యటించారు. సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ట్రంక్ లైన్ పనుల్లో భాగంగా పక్కన ఉన్న ఒక ప్రైవేట్ స్థలంలో నుంచి డ్రైన్స్ వెళుతున్న నేపథ్యంలో ప్రైవేటు స్థల యజమానిని ఒప్పించి ట్రంక్ లైన్ నిర్మాణం కోసం మీ యొక్క సహాయ,సహకారాలు అందించాలని కొరడం జరిగింది.దానికి వారు సానుకూలంగా స్పందించి స్థలం ఇవ్వడానికి ఒప్పుకోవడం జరిగింది అని అన్నారు. కొందరు నాయకులు స్థల యజమానిని బెదిరించి స్థలం ఇవ్వొద్దని వారికి తెలిపినా నేపథ్యంలో వారు ట్రంక్ లైన్ పోవడానికి నిరాకరించారు అని తెలిపారు.మరోసారి అట్టి ప్రైవేటు యజమానులచే పలు దఫాలుగా మాట్లాడి స్థలం ఇవ్వడానికి ఒప్పించడం జరిగింది.ఎన్నో అడ్డంకులు అధిగమించి ప్రస్తుతం పనులు ప్రారంభం కావడం ఎంతో సంతోషంగా వుందని తెలిపారు.కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,మాజీ అధ్యక్షులు పోచపోయిన జగదీష్ యాదవ్,చంద్రారెడ్డి,నర్సింగ్ గౌడ్,అనిల్ కుమార్,నాగార్జున రెడ్డి మరియు వాటర్ వర్క్స్ అధికారులు రాజు,బిల్డర్ జగన్ మోహన్ రెడ్డి,పలు కాలనీ అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదివి సమాజానికి తల్లిదండ్రుల కు మంచి పేరు తీసుకురావాలీ : ఉప్పల శ్రీనివాస్ గుప్త.

విశ్వంభర, నాగోల్ :- విద్యార్థులు కష్టపడి చదివి సమాజానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలీ అని టి పీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ ఛైర్మెన్ ,అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ , రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. గురువారం నాగోల్ లో నీ జిల్లా పరిషత్ పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయుల మీద వుంది అని, విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా వుండి కష్టపడి చదవాలి అని అన్నారు. విద్యా రంగానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు.చదువుల్లో , క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి , సి ఐ సూర్య నాయక్, చంద్ర శేఖర్ అజాద్, సత్యనారాయణ గౌడ్ , కన్న గౌడ్, చిరంజీవి గౌడ్ , రవి కుమార్ , ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీదేవి, ఉపాధ్యాయులు రవికుమార్ తదితరులు పాల్గోన్నారు.

భూభారతి చట్టం చారిత్రాత్మకం నూతన ఆర్ ఓ ఆర్ చట్టంపై అవగాహన
పాల్గొన్న కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఎమ్మెల్యే రేవూరి

విశ్వంభర, హన్మకొండ: రాష్ట్రంలో భూ సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం చారిత్రాత్మకమైనదని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా గీసుగొండ మండలం కొనాయిమాకుల, సంగెం మండలం కేంద్రంలోని రైతు వేదికల వద్ద గురువారం రైతులు, ప్రజలకు నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సు లో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూ భారతి-నూతన ఆర్వోఆర్ చట్టానికి సంబంధించిన పలు అంశాలు, మార్గదర్శకాలపై వీడియో సందేశాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని అన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన భూభారతి చట్టం ప్రయోజనాలు సామాన్య ప్రజలకు చేరినప్పుడేదానికిసార్ధకతఏర్పడుతుందనిఅన్నారు. ఈచట్టాన్నితీసుకువచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సదస్సులో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ఈ పోర్టల్లో రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, ఆర్ఓఆర్ కరెక్షన్, నాలా, అప్పీల్, భూముల వివరాలు, భూముల మార్కెట్ విలువ, నిషేధిత భూములు, ఈ చలాన్ అప్లికేషన్ స్టేటస్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ వివరాలు, ఇతరాల పేరిట ప్రత్యేక మాడ్యూల్స్, సెక్షన్స్ గురించి కలెక్టర్ వివరించారు. భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన భూభారతి చట్టం మార్గదర్శకాలను రైతులు ప్రజలకు తెలియజేసేందుకు గురువారం నుండి 25వ తేదీ వరకు జిల్లాలో ప్రతిరోజు రెండు మండలాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన చట్టం, తమ భూ సమస్యల గురించి ఆయా గ్రామాల రైతులు, ప్రజలు అభిప్రాయాలను వెల్లడించారు. సదస్సులో సంగెమ్, గీసుగొండ మండలాలలోని వివిధ గ్రామాలకు చెందిన భూ సమస్యలపై రైతులు, ప్రజల సందేహాలను రెవిన్యూ అధికారులు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, తహసీల్దార్ లు రియజోద్దీన్, గణిపాక రాజ్ కుమార్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ గ్రామాల రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

బీఎస్ఎన్ఎల్ సలహా సంఘం సమావేశం హాజరైన ఎంపీ రవిచంద్ర

విశ్వంభర, హన్మకొండ: బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) నల్లగొండ బిజినెస్ ఏరియా సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంపీ రవిచంద్ర నల్లగొండ పానగల్ రోడ్డులో ఉన్న బీఎస్ఎన్ఎల్ ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ కార్యాలయంలో గురువారం మధ్యాహ్నం జరిగిన టెలికాం సలహా సంఘం సమావేశానికి హాజరై సంస్థ పురోభివృద్ధికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. బీఎస్ఎన్ఎల్ వినియోగదారులకు విశేష సేవలందిస్తున్నదన్నారు. అయితే, ఈ రంగంలో ఎప్పటికప్పుడు చోటు చేసుకుంటున్న మార్పులను నిశితంగా గమనిస్తూ, పరిశోధనలకు ప్రాధాన్యతనిస్తూ పోటీ ప్రపంచాన్ని తట్టుకుని మున్ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మారుమూల ఏజెన్సీ, కొండ ప్రాంతాలకు వారికి కూడా సేవలను విస్తరించాల్సి ఉందని, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనివ్వాలని ఎంపీ రవిచంద్ర సూచించారు. వినియోగదారులకు సత్వరమే ఎటువంటి అంతరాయం లేని మెరుగైన సేవలందించేందుకు అధికారులు,ఉద్యోగులు,క్షేత్ర స్థాయి సిబ్బంది మరింత కృషి చేయాల్సిందిగా ఎంపీ వద్దిరాజు సలహానిచ్చారు. ఈ సమావేశానికి హాజరయ్యేందుకు విచ్చేసిన ఎంపీ రవిచంద్రకు బీఎస్ఎన్ఎల్ ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ పాశ్యం వెంకటేశ్వర్లు, డిప్యూటీ జనరల్ మేనేజర్ గురువయ్య, అధికారులు రవి ప్రసాద్, మురళీ కుమార్ తదితరులు పుష్పగుచ్ఛమిచ్చి హృదయపూర్వక స్వాగతం పలికారు.

సూచిక ఏర్పాటు చేశారు.. పనులను పూర్తి చేసేది ఎప్పుడో ?

విశ్వంభర, హైదరాబాదు:అంబర్పేట నియోజకవర్గం బర్కత్పుర బస్ డిపో దారిలో గత కొన్ని రోజులుగా ఎగుడు దిగుడుగా మారి మ్యాన్ హోల్ కృంగిపోయి ఉన్నది. సమస్యను గుర్తించి సూచిక ఏర్పాటు చేశారు. కానీ మరమ్మత్తులు చేయక ఈ విధంగా పాదాచార్లకు, వాహనదారులకు ఇబ్బందిగా ఉన్నది. అసలే ఇరుకు దారి బస్సులు వెళ్లే మార్గం కావడంతో మరి ఇబ్బందిగా మారింది. సంబంధిత అధికారులు సమస్య నుండి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా పనులు పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ఇనుగుర్తిలో ఐసిడిఎస్ పోషణ పక్షం

విశ్వంభర, ఇనుగుర్తి: మానుకోట జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రం ఎస్సీ కాలనీలోని 5 వ, అంగన్వాడి సెంటర్లో ఐసిడిఎస్ పోషణ పక్షోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు ప్రదర్శించిన అర్థవంతమైన చిత్రాలు ఆకట్టుకున్నాయి. గర్భిణులు బాలింతలు తల్లిదండ్రులతో ప్రతిజ్ఞ చేయించారు. సూపర్వైజర్ దుర్గ చిరుధాన్యాలపై గర్భిణీలకు, తల్లులకు, కిశోర బాలికలకు అవగాహన కల్పించారు. కూరగాయలు పండ్లు చిరుధాన్యాలలోనే అధిక పోషకాలు ఉంటాయని, వీటిని భుజించి సంపూర్ణ ఆరోగ్యం పొందాలని సూచించారు. కార్యక్రమంలో పోషణ అభియాన్ టీం, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

ఈడీ ఛార్జిషీట్ను ఖండిస్తున్నాం
ఎండీ నయీమొద్దీన్

విశ్వంభర, మహాదేవపూర్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నయీమొద్దీన్ మాట్లాడుతూ నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై ఈడీ ఛార్జ్ షీట్ దాఖలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఇది రాజకీయ కక్ష సాధింపు చర్యలో భాగమని, బీజేపీ ప్రభుత్వం ఇలాంటి ధోరణి అవలంబించడం మంచి పద్ధతి కాదని ఆయన విమర్శించారు. ఈడి ని అడ్డు పెట్టుకుని బెదిరింపులకు పాల్పడుతున్న బిజెపి, మోదీని బంగాళాఖాతం లో కలవడం ఖాయమన్నారు. చివరికి సత్యమే గెలుస్తుందని, సోనియా గాంధీ, రాహుల్ గాంధీలు విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

పాఠశాల తాళాలు పగలగొట్టి దొంగలు హల్ చల్



విశ్వంభర, జూలూరుపాడు: మండల కేంద్రంలోని న్యూకాలనీ పాఠశాల తాళాలు పగలగొట్టి అందులో ఉన్న సామాగ్రి విలువైన వస్తువులను దొంగలు ఎత్తుకెళ్లారు. ఉదయం పాఠశాల కు వచ్చిన ప్రధానోపాధ్యాయుడు జరపల కృష్ణ. తలుపులు తెరిచి చూడగా వస్తువులు చల చదురు పడి ఉన్నాయని అన్నారు. పాఠశాలలో దొంగతనం జరిగిన విషయాన్ని స్థానిక ఎంఈఓ జుంకీలాలల్ కు సమాచారం అందించమని తెలిపారు. పాఠశాలలో రెండోసారి దొంగతనం జరిగినట్లు ప్రధానోపాధ్యాయుడు కృష్ణ తెలిపారు. ఇలా వరుస దొంగతనాలు జరుగుతా ఉంటే పిల్లలు స్కూల్ కి రావడానికి భయపడుతున్నారని అన్నారు. ఇట్టి విషయాన్ని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చామని ఆయన పేర్కొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత

విశ్వంభర, నాగారం: రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత అని జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నాగారం మండల కోఆర్డినేటర్ పానుగంటి నరసింహ రెడ్డి అన్నారు. గురువారం నాగారం మండలం పార్టీ అధ్యక్షుడు తోడుసు లింగయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రం తో పాటు నాగారం బంగ్లా గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిధన్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాసే విధంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్ర పన్నుతోంది అన్నారు. ప్రజాస్వామ్యవాదులు మేల్కోని బి జె పి కుట్రలను తిప్పికొట్టలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగం మార్పు వలన దేశానికి జరిగే నష్టాన్ని రాహుల్ గాంధీ ముందుగానే పసిగట్టి ఈ నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చిబాబు, వీరయ్య, యాదవరెడ్డి, రజనీకర్ రెడ్డి, వెంకటబిక్షం, దశరథ, మల్లేష్, వెంకన్న, అంజయ్య, పరమేశ్వర్, మలుసూర్, శ్రీను, సోమయ్య, ప్రతాప్, బాలకృష్ణ, ఏక స్వామి, వెంకటరెడ్డి, వెంకన్న, ఉపేందర్, సోమయ్య, మహేష్, నరేష్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీ రేట్లకు అమ్మకపోతే కఠిన చర్యలు

-జిల్లా వ్యవసాయ అధికారి నర్సింగరావు

విశ్వంభర, ఆమనగల్లు: ఆమనగల్లు మండలం కేంద్రంలో జిల్లా వ్యవసాయ అధికారి బి.నర్సింగరావు ఆకస్మికంగా పర్యటించారు. పట్టణంలోని ఎరువుల విత్తనాల దుకాణాలల్లో తనిఖీ చేపట్టి బిల్స్, రిజిస్టర్లను పరిశీలించారు. ఎమ్మార్పీ రేట్లకే విత్తనాలు, ఎరువులు, మందులు అమ్మాలని దుకాణాదారులకు సూచించారు. లేదంటే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాబోవు వర్షాకాలం సీజన్ కు సంబంధించిన విత్తనాలను, ఎరువులను సకాలంలో తెప్పించుకోవాలని వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్ కు సూచించారు.

ఆర్థిక సహాయం అందజేసిన డాక్టర్ కాళీ ప్రసాద్



విశ్వంభర, హనుమకొండ: వరంగల్ జిల్లా పరకాల నియోజకవర్గం నడికుడ మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన పోలు శ్రీకాంత్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆర్థిక సహాయం అందజేసిన బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డా. పగడాల కాళీ ప్రసాద్ రావు. ఈ సందర్భంగా కాళీ ప్రసాద్ మాట్లాడుతూ కుటుంబ సభ్యులను ఓదార్చారు ధైర్యాన్ని వారి మనసులో నింపారని తెలిపారు. అధైర్యపడవద్దని కార్యకర్తలకు పరకాల నియోజకవర్గ ప్రజలకు నేనున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎరుకల దివాకర్, మండల ఉపాధ్యక్షులు మామిడాల కుమారస్వామి, పెద్ది తిరుపతి, సుదర్శన్ రెడ్డి, ఐలయ్య, మాతి సుదర్శన్ రెడ్డి, ముదిరాజ్ సంఘం కుల పెద్ద బండి కుమారస్వామి, పరకాల సోషల్ మీడియా కన్వీనర్ బీజేవైఎం మండల అధ్యక్షులు సుధీర్, సీనియర్ నాయకులు అశోక్, కుమారస్వామి, దేవేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో నే చేర్పించండి

శంతన్ రామరాజు పిలుపు

విశ్వంభర, మహబూబాబాద్: మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని బీసీ కాలనీ (శ్రీరామ్ నగర్ కాలనీ), లో గురువారం శంతన్ రామరాజు ఉపాధ్యాయులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి, మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శంతన్ రామరాజు మీడియాతో మాట్లాడుతూ పిల్లల్ని కచ్చితంగా ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించండి అని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేస్తూ గత ప్రభుత్వం కంటే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేట పాఠశాలలతో దీటుగా అన్ని రంగాలలో ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తున్నాయని, మంచి నాణ్యతైన విద్య, నాణ్యమైన మధ్యాహ్నం భోజనం, నిర్వహిస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక విద్యకు పెద్దపీట వేసిందని ఆయన అన్నారు. అంతేకాకుండా విద్యారంగానికి అత్యధిక నిధులతో పాత భవనాలకు మనుతులు నిర్వహిస్తూ, నూతన పాఠశాల భవనాలకు అత్యధిక నిధులతో నిర్మించి భవనాలకు మరమ్మతులు నిర్వహిస్తూ బడి వాతావరణాన్ని సుందరంగా తీర్చిదిద్దిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క విద్యార్థి యొక్క తల్లిదండ్రులు వినియోగించుకోవాలని ఆయన గుర్తు చేశారు. పిల్లలతో కలిసి నూతన అడ్మిషన్ల కొరకు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మంచాల రాజేష్, రజని విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన

విశ్వంభర, మహబూబాబాద్: మహబూబాబాద్ మండలం వి యస్ లక్ష్మీపురం గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీ నాయక్ సహకారంతో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మీసాల వెంకన్న ఆధ్వర్యంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల నుండి 5 లక్షల రూపాయలతో మంజూరైన సీసీ రోడ్డు కు శంకుస్థాపన జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు వెంకన్న మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో తెలంగాణ గ్రామ వ్యాప్తంగా ఉన్నటువంటి గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి జరగలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రతి ఒక్క గ్రామంలో సీసీ రోడ్డు అభివృద్ధి పనులు బాగా జరుగుతున్నాయని, రాబోవు రోజుల్లో మళ్ళీ కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధికంగా సీట్లు గెలిచి తీరుతుందని, నాయకులు, ప్రతి కార్యకర్త చురుకుగా పనిచేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొంక నర్సయ్య, పుణ్యపూర్ణి నర్సయ్య, బొర్రాజు యాదగిరి, వీరబోయిన రవి, ముదిరి బుచ్చయ్య, మట్టిపెల్లి లింగయ్య, పచ్చిపాల లింగన్న, నలమాస నాగన్న, పెద్ద శంకర్, ఏదునూరి పాపయ్య, పచ్చిపాల నరేశ్, పుణ్యపూర్ణి మహేష్, జక్కుల నాగరాజు, సురుగు ఆనందు, బుడిగె వెంకటరమణ, కొమ్ము పుల్లయ్య, పుణ్యపూర్ణ యాకన్న, పచ్చిపాల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

భూభారతి చట్టంతో భూ సమస్యలు పరిష్కారం

డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్

విశ్వంభర, మహబూబాబాద్: రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూ భారతి చట్టంతో భూ సమస్యలకు పరిష్కారం కానున్నట్లు ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం 2025 అవగాహన సదస్సు కార్యక్రమాన్ని గురువారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీర బ్రహ్మచారి, రెవెన్యూ డివిజన్ అధికారులు కృష్ణవేణి, గణేష్ సంబంధిత అధికారులతో కలిసి మరిపెడ, కురవి మండలాల రైతు వేదికలలో సదస్సులను రాష్ట్ర గీతం పాడి ఆయన ప్రారంభించారు. భూభారతి చట్టం పై రైతులకు అవగాహన కల్పించేందుకు గురువారం నుండి ప్రారంభమైన అవగాహన కార్యక్రమంలో పేద రైతుల కోసం భూ భారతి చట్టం వచ్చిందని, చట్టం తీసుకువచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి సి.ఎం.రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు మేలు జరిగేలా, ఎలాంటి భూ వివాదాలు లేని గ్రామాలను తీర్చిదిద్దేందుకు మేధావులు, అధికారులు అందరితో చర్చించి రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. పేద రైతులకు భూ భారతి చట్టం ద్వారా న్యాయం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ అధికారులు చిత్తశుద్ధితో భూ భారతి చట్టం ద్వారా పేద రైతుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. భూ భారతి చట్టం ను ఏప్రిల్ 14 న అంబేద్కర్ జయంతి సందర్భంగా అమలులోకి వచ్చిందని అన్నారు. సర్వే నెంబర్ లు మిస్ అవడం, తెల్ల కాగితం మీద రాసుకొని కొనుగోలు చేసిన భూములకు ఎటువంటి హక్కులు లేవని, ఇనాం భూములకు ఓ.అర్.సి, 38 ఈ సర్టిఫికెట్ మొదలగు మార్గాల ద్వారా భూమి హక్కులు సంక్రమించిన ప్పుడు ధరణి లో నమోదుకు ఎలాంటి నియమాలు లేవని తెలిపారు. అన్ని భూ సమస్యలకు భూ భారతి పరిష్కారం చూపుతుందని అన్నారు. భూ భారతి చట్టం ద్వారా రెవెన్యూ వ్యవస్థ బలోపేతం అవుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి చాలా మంచి వేదిక భూభారతి అని, భూ భారతి చట్టం లో భూమి రికార్డ్ లో లేకున్నా, తప్పులు ఉన్నా, సెక్షన్ 4, సబ్ సెక్షన్ 5,6 కింద దరఖాస్తు పెట్టుకొంటే సమస్య పరిష్కరించడం జరుగుతుందన్నారు. జూన్ 2 నుండి ఆగస్టు 17 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. రెవెన్యూ అధికారులు గ్రామాలకు వస్తారని తెలిపారు. గ్రామంలో నిర్ణీత రెండు పేజీల దరఖాస్తు పెట్టుకొంటే సమస్యను పరిష్కరిస్తారని తెలిపారు. 3,4 నెలల్లో రిజిస్ట్రేషన్ వ్యవస్థ లో విప్లవాత్మక మార్పులు రానున్నట్లు తెలిపారు. 6 వేల మంది లైసెన్స్ సర్వేయర్ లను నియమించి మ్యాప్ తయారు చేసి రిజిస్ట్రేషన్ చేసి రాబోవు రోజుల్లో పట్టాదారు పాస్ పుస్తకంలో కూడా మ్యాప్ పొందుపరచడం జరుగుతుందని అన్నారు. దేశంలో ఏ చట్టంలో లేని విధంగా భూ భారతి చట్టంలో నియమాలు ఉన్నవని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కే.వీర బ్రహ్మచారి, రెవెన్యూ డివిజన్ అధికారులు గణేష్, కృష్ణవేణి, ఏడి ఎస్ఎల్ఆర్ ఏ.నరసింహమూర్తి, తహసిల్దార్లు సైదులు, సునీల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

హాస్పిటలల్లో అగ్నిమాపక వారోత్సవాలు

విశ్వంభర, కొంపల్లి: తెలంగాణ ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్ ఎమర్జెన్సీ, సివిల్ డిఫెన్స్ అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా గురువారం స్టేషన్ ఫైర్ అధికారి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఫెయిర్ సిబ్బందితో కలిసి సురక్ష ఉమెన్స్ మరియు చిల్డ్రన్స్ హాస్పిటల్, కారుణ్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటలలలో అక్కడి సిబ్బంది మరియు యజమానులతో కలిసి ఫైర్ సేఫ్టీ పై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఫైర్ జరిగినప్పుడు స్థానికంగా ఉన్న సెక్యూరిటీ మరియు సిబ్బంది ఏ విధంగా జాగ్రత్తగా ఉంటూ ప్రజలను కాపాడాలి అనేదానిపై ప్రత్యేక్షంగా వారితో చేసి చూపించారు. అకస్మాత్తుగా చెలరేగిన మంటలను ఎలా అదుపుచేయాలో పలువురికి అవగహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ అగ్ని మాపక వారోత్సవాలు ప్రతి సంవత్సరం నిర్వహిస్తూ ప్రజలకు అవగహన కల్పిస్తున్నామని ఇందులో భాగంగా ఈనెల 14 నుండి ప్రారంభమైన ఈ వారోత్సవాల్లో నేడు ఆసుపత్రులలో పాటిచవలసిన అగ్ని నివారణ చర్యల కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ప్రమాదాలు జరిగినపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వారు వివరించారు. ఫైర్ అలారం మ్రోగగానే ఎవ్వరి అనుమతికోసం వేచిచూడకుండా భవనాన్ని వెంటనే కాళీచేయాలని పేర్కొన్నారు. అగ్ని ప్రమాదం జరిగినప్పుడు లిఫ్ట్ వాడరాదని ఎమర్జెన్సీ డోర్లను అందుబాటులో ఉంచుకోవాలని యజమానులకు విన్నవించారు. అనంతరం అగ్నిమాపక సిబ్బంది 101కి సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సురక్ష ఉమెన్స్ మరియు చిల్డ్రన్స్ హాస్పిటల్ యజమాని డా. ఎం.ఎస్.రెడ్డి, కారుణ్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ యజమాని డా. మణిరత్నం, హాస్పిటల్ సిబ్బందితో పాటు ఫైర్ అధికారులు జమిందార్ కర్ణాకర్, ఫైర్మెన్ కృష్ణ, శ్రీధర్ బాబు, డ్రైవర్ ఆపరేటర్ విరోజ్, హర్ష, తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు ఆదేశాలపై హర్షం వ్యక్తం చేసిన బీఆర్ఎస్ నేత రాకేశ్‌రెడ్డి

విశ్వంభర, హైదరాబాద్ః గ్రూప్-1 నియామక ప్రక్రియపై హైకోర్టు గురువారం కీలక ఆదేశాలు జారీ చేసింది. గ్రూప్-1 నియామక ప్రక్రియపై విచారణ పూర్తయ్యే వరకు ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను ఇవ్వొద్దని ఆదేశించింది. కోర్టు ఆదేశాలపై బీఆర్ఎస్ నేతల రాకేశ్‌రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. అంతిమ విజయం ధర్మానిదే అని మరోసారి నిరూపితమైందన్నారు. హైకోర్టు ఆదేశాలు రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటివని.. ఇది గ్రూప్-1 అభ్యర్థులు, విద్యార్థుల పోరాట ఫలితానికి వచ్చిన ఫలితమన్నారు. విద్యార్థులకు అండగా నిలిచిన బీఆర్ఎస్ పార్టీ నైతిక విజయమన్నారు. గ్రూప్-1లో అవకతవకలు జరిగాయంఏట.. అంటే టీజీపీఎస్సీలో కొందరు అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించి తనపై తప్పుడు ఆరోపణలు చేశారంటూ నోటీసులు ఇచ్చాని ఆరోపించారు. బ్లాక్ మెయిల్ చేస్తూ క్షమాపణలు చెప్పాలని అన్నారని.. ఇప్పుడు హైకోర్టు ఆదేశాలతో దిమ్మతిగిందన్నారు. బండారం అంతా బయటపడే సమయం ఆసన్నమైందని.. 15 నెలల కాంగ్రెస్ పాలనలో నిరుద్యోగులకు చేస్తున్న అన్యాయాన్ని ఎదిరించడంలో బీఆర్ఎస్ ప్రతీసారిపై చేయి సాధిస్తుందన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో లబ్ధి పొందడం కోసమే ఆగమేఘాలపై తీవ్ర అవకతవకలకు పాల్పడ్డారన్నారు. ఫలితాలతో పాటు, పరీక్షల నిర్వహణలో కూడా అనేక అనుమానాలు ఉన్నాయని.. అన్నింటినీ హైకోర్టు సునిశితంగా పరిశీలించి నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేస్తుందని, అవకతవకలకు పాల్పడ్డ ప్రభుత్వంలోని కీలక వ్యక్తులపై చర్యలు తీసుకుంటుందన్న నమ్మకం ఉందన్నారు. ఇది ఆరంభం మాత్రమే, ముందుంది ముసళ్ల పండగ.. ఒక్కొక్కటి అన్నీ బయటకి వస్తాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రులే మైకుల ముందు తనవాళ్లకు ఉద్యోగాలు ఇప్పించుకోవడంపై చర్చించుకుంటున్నారని.. కాంగ్రెస్‌లో ఈ సంస్కృతికి సర్వ సాధారణమన్నారు. మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కొండా సురేఖల మాటామంతీ నిరుద్యోగుల్లో, గ్రూప్-1 అభ్యర్థుల్లో ఇంకెక్కువ అనుమానాలు రేకెత్తిస్తుందన్నారు. అదే పద్ధతితో గ్రూప్-1లో కూడా ఫలితాలు వెల్లడి అయినట్లు అనుమానాలు ఉన్నాయని.. బీఆర్ఎస్ పార్టీ పక్షాన గ్రూప్-1 అభ్యర్థుల పక్షాన నిలపడి బలంగా కొట్లాడుతామన్నారు. అంతిమ విజయం సాధించే వరకు విశ్రమించే ప్రసక్తే లేదన్నారు.

ఉస్మానియా యూనివర్సిటీలో పార్ట్ టైం అధ్యాపకుల అరెస్ట్

విశ్వంభర, హైదరాబాద్ః ఉస్మానియా యూనివర్సిటీ : రాష్ట్రంలోని 12 యూనివర్సిటీలలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆల్ యూనివర్సిటీస్ పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. తమ డిమాండ్ల సాధన కోసం అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమానికి ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల నుంచి బయలుదేరబోయిన పార్ట్ టైం అధ్యాపకులను పోలీసులు అడ్డుకొని అదుపులోకి తీసుకున్నారు.ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా వెంటనే స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు. దశాబ్దాలుగా యూనివర్సిటీలలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. నియామకాలలో పార్ట్ టైం టీచర్లకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పార్ట్ టైం అధ్యాపకుల అనుభవానికి వెయిటేజీ మార్కులు ఇవ్వాలని కోరారు.

హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సుల పరీక్షా ఫీజు స్వీకరణ

విశ్వంభర, హైదరాబాద్ : ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సుల (బీహెచ్ఎంసీటీ, బీసీటీసీఏ) పరీక్షా ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సుల రెండు, నాలుగు, ఆరో సెమిస్టర్ మెయిన్, బ్యాక్ లాగ్, మొదటి, మూడు, ఐదో సెమిస్టర్ సప్లమెంటరీ పరీక్షా ఫీజును ఈనెల 28వ తేదీలోగా సంబంధిత కళాశాలలో చెల్లించాలని చెప్పారు. ఈ పరీక్షలను వచ్చే నెలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని తెలిపారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.in లో చూసుకోవాలని సూచించారు.

సీఆర్పీఎఫ్ 86వ రైజింగ్ డే.. 2026 నాటికి నక్సలిజం ఇక చరిత్రే: అమిత్ షా

న్యూఢిల్లీ: నక్సలైట్లు కేవలం నాలుగు జిల్లాలకే పరిమితమై ఉన్నట్లు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. వచ్చే ఏడాది మార్చి 31వ తేదీ వరకు నక్సల్స్ అంతం అవుతారని ఆయన పేర్కొన్నారు. నక్సల్‌స్‌ను రూపుమాపడంలో.. సీఆర్పీఎఫ్ వెన్నుముఖగా నిలిచినట్లు ఆయన చెప్పారు. మధ్యప్రదేశ్‌లోని నీముచ్ జిల్లాలో ఇవాళ సెంట్రల్ రిజర్వ్ పోలీసు ఫోర్స్‌కు చెందిన 86వ రైజింగ్ డే ఫంక్షన్ జరిగింది. అక్కడ అమిత్ షా మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.దేశం నుంచి నక్సలైట్లను ఏరివేయడంలో సీఏపీఎఫ్(సెంట్రల్ ఆర్మ్ పోలీసు ఫోర్సెస్) తోపాటు సీఆర్పీఎఫ్‌కు చెందిన కోబ్రా బెటాలియన్ కీలక పాత్ర పోషిస్తున్నట్లు కేంద్ర మంత్రి అమిత్ షా తెలిపారు. కమాండో బెటాలియన్ ఫర్ రిజల్యూట్ యాక్షన్(కోబ్రా) యూనిట్.. భద్రతా దళాల్లో ప్రత్యేకంగా పనిచేస్తున్నది. గెరిల్లా, జంగిల్ యుద్ధాల్లో ఆ దళం ఆరితేరి ఉన్నది. నక్సల్‌స్‌ను ఎదుర్కోవడంలో కోబ్రా దళం ప్రత్యేక ఆపరేషన్ నిర్వహిస్తున్నదన్నారు. నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో సుమారు 400 ఫార్వర్డ్ ఆపరేటింగ్ బేస్‌లను ఏర్పాటు చేసినట్లు షా వెల్లడించారు. దీని వల్లే ఈ ప్రాంతాల్లో హింస తగ్గిందన్నారు. సుమారు 70 శాతం హింస తగ్గినట్లు చెప్పారు. ఇప్పుడు చివరి దశకు చేరుకున్నట్లు ఆయన తెలిపారు. దేశ భద్రత కోసం సీఆర్పీఎఫ్ చేసిన సేవలు అసాధారణమైనవని పేర్కొన్నారు. కశ్మీర్‌లో ఉగ్రవాదులతో పోరాడటంలోనైనా, ఈశాన్య రాష్ట్రాల్లో శాంతి నెలకొల్పాలన్నా, నక్సలైట్లను ఎదుర్కోవాలన్నా.. సీఆర్పీఎఫ్ చేస్తున్న పోరాటం అసామాన్యమైందన్నారు. ప్రతి అచీవ్‌మెంట్‌లో సీఆర్పీఎఫ్ జవాన్ల పాత్ర కీలకంగా ఉన్నట్లు చెప్పారు. సీఆర్పీఎఫ్ సాధించిన అతి గొప్ప విజయాల్లో.. నక్సలిజాన్ని పారద్రోలడమే అని తెలిపారు. కోబ్రా కమాండోల గురించి విన్నప్పుడు నక్సల్స్ వణికిపోతున్నారన్నారు. ధైర్యానికి ప్రతీకగా కోబ్రా బెటాలియన్ నిలిచిందన్నారు. 86వ రైజింగ్ డే సందర్భంగా కోబ్రా యూనిట్ జవాన్లకు కంగ్రాట్స్ చెబుతున్నట్లు షా వెల్లడించారు. మీ నేతృత్వంలో సీఆర్పీఎఫ్ జవాన్లు .. నక్సలిజం రూపుమాపడంలో ముందుకెళ్లినట్లు చెప్పారు. 2026 మార్చి 31వ తేదీ నాటికి దేశం నుంచి నక్సలిజం పూర్తిగా తుడిచిపెట్టుకుపోతుందని షా తెలిపారు. దేశం ఈ ప్రతిజ్ఞ తీసుకున్నదని, ఇక సీఆర్పీఎప్ వెన్నుముఖగా ఉందన్నారు. వాస్తవానికి ప్రతి ఏడాది మార్చి 19వ తేదీన సీఆర్పీఎఫ్ దినోత్సవాన్ని జరుపుకుంటారు. 1950వ సంవత్సరంలో ఈ రోజునే కేంద్ర హోంమంత్రి వల్లభాయ్ పటేల్ జెండాను దళానికి అందజేశారు. అయితే ఈ ఏడాది సంబరాలను పొడిగించిన నేపథ్యంలో ఏప్రిల్ 17వ తేదీన పరేడ్ నిర్వహించారు. మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ కూడా ఈ ఈవెంట్‌లో పాల్గొన్నారు. అయితే మధ్యప్రదేశ్‌లోని నీముచ్ జిల్లాలో 1939, జూలై 27వ తేదీన బ్రిటీష్ పాలకులు క్రౌన్ రిప్రజెంటేటివ్ పోలీసు శాఖను ఏర్పాటు చేశారు. దాన్నే 1949, డిసెంబర్ 28వ తేదీన సెంట్రల్ రిజర్వ్ పోలీసు ఫోర్స్‌గా హోంమంత్రి పటేల్ మార్చేశారు.

విద్యార్థుల క్షేత్ర ప్రదర్శన

విశ్వంభర, త్రిపురారం: మండల కేంద్రంలో క్షేత్ర పర్యటనలో భాగంగా ఎం పీ ఆర్ ఎస్, దుబ్బ క్వార్టర్స్, పాఠశాల విద్యార్థులు కార్యాలయాలను సందర్శించారు. ఈ క్రమంలో మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్, మండల వనరుల కేంద్రం, మండల పరిషత్ కార్యాలయం, మరియు తహసిల్దార్ కార్యాలయాలను విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. స్థానిక సంస్థల యొక్క ప్రాధాన్యతను, ఆవశ్యకతను విద్యార్థులకు వివరించడం జరిగింది. సందర్భంగా ఎస్ఐ వై. ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణగా మెలిగి చక్కగా చదువుకొని ఉన్నత స్థానాలకు వెళ్లాలని, సమాజంలో శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి అందించాలని వారు విద్యార్థులకు తెలిపారు. అలాగే తహసిల్దార్ విద్యార్థులను ఉద్దేశించి మీరంతా చక్కగా కష్టపడి చదువుకొని ఉన్నత ఉద్యోగాలు అందరూ చేయాలని ఆశీర్వదించారు. మండల విద్యాధికారి రవి నాయక్ మాట్లాడుతూ... పిల్లలందరూ చక్కని విద్యాబుద్ధులు అలవర్చుకుని క్రమశిక్షణతో చక్కగా చదువుకొని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. హనుమానాయక్, ఉపాధ్యాయులు ఎల్. వెంకట్రాం, సిహెచ్. శివశంకర్, కే. రామ నరసయ్య, రమేష్, మన్నెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

- కళ్యాణ లక్ష్మి-షాదీ ముబారక్ చెక్కుల పంపిణీలో ఉద్రిక్తత
- తులం బంగారం ఎక్కడని ప్రభుత్వాన్ని నిలదీసిన మహిళలు

విశ్వంభర, మహేశ్వరం: కందుకూరు మండలంలో నిర్వహించిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఉద్రిక్తతకు దారి తీసింది. ఈ కార్యక్రమంలో 105 మంది లబ్ధిదారులకు మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పాల్గొని చెక్కులను పంపిణీ చేశారు. అయితే, చెక్కులు అందుకున్న మహిళలు తులం బంగారం హామీ ఏమైంది అని వేదికపై ప్రశ్నలు గుప్పించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తులం బంగారం అందిస్తామని చెప్పిందని గుర్తు చేస్తూ ఆ హామీని నిలబెట్టుకోవాలని మహిళలు గట్టిగా డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఇప్పటికైనా ప్రభుత్వానికి బుద్ధి తెచ్చుకొని, హామీలను అమలు చేయాలని తీవ్రంగా విరుచుకుపడ్డారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రభుత్వ అధికారులు, స్థానిక నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

న్యాయవాదిపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

విశ్వంభర, రామన్నపేట: బుధవారం సూర్యపేట లో అడ్వకేట్ ఎం కిషోర్ పై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని మామిడి వెంకట్ రెడ్డి ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు సీనియర్ న్యాయవాది కే. రామదాసులు డిమాండ్ చేశారు. రామన్నపేటలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ న్యాయవాదులపై రోజురోజుకు దాడులు పెరిగిపోతున్నాయని దాడులను అరికట్టే విధంగా ప్రభుత్వం వెంటనే న్యాయవాద రక్షణ చట్టాన్ని తీసుకొని రావాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ దాడికి నిరసనగా సూర్యాపేట బార్ అసోసియేషన్, విధుల బహిష్కరణ మరియు వారు చేస్తున్న ఆందోళనకు సంపూర్ణ మద్దతును తెలియజేస్తున్నామని అన్నారు. న్యాయవాదులందరూ ఐక్యతగా ఉండి న్యాయవాద రక్షణ చట్టాన్ని సాధించుకోవాలని వారు అన్నారు. ఈ సమావేశంలో ఐలు జిల్లా ఉపాధ్యక్షులు పాల్వంచ జగతయ్య, యాదాసు యాదయ్య, గడ్డం నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు ముర్రుపాలు తాగించాలి

విశ్వంభర, సిద్దిపేట: పౌష్టికాహారంతోనే గర్భిణులు, బాలింతలు సంపూర్ణమైన ఆరోగ్యంతో ఉంటారని, 6నెలల్లోపు చిన్నారులకు తప్పకుండా ముర్రుపాలు తాగించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వసంత అన్నారు. నారాయణరావుపేట మండలంలోని జక్కాపూర్ గ్రామంలో పంచాయతీ కార్యదర్శి నర్సింహాచారి ఆధ్వర్యంలో గురువారం పోషణ పక్షోత్సం, చిన్నారుల గ్రాడ్యుయేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా వసంత మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం బాలింతలు తప్పకుండా వినియోగించుకోవాలని సూచించారు. గర్భిణీలు డాక్టర్ల సలహాలు, సూచనలు పాటించాలన్నారు. ప్రభుత్వం గర్భిణీలకు బలమైన పౌష్టికాహారం అందజేస్తోందని తెలిపారు. అనారోగ్య సమస్యలుంటే వైద్యులను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో సీఆర్పీ లావణ్య, ఏఎన్ఎం మంగమ్మ, అంగన్వాడీ టీచర్లు గీత, సంగీత, కనకలక్ష్మి, ఆశావర్కర్లు లలిత, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు

ఆ బెంగాల్ టీచర్లు కొంతకాలం ఉద్యోగాల్లో కొనసాగొచ్చు

○ సుప్రీంకోర్టు

ఢిల్లీ: పశ్చిమబెంగాల్‌లో ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో పని చేస్తున్న 25,753 మంది టీచర్లు, ఇతర సిబ్బంది నియామకం చెల్లుబాటు కాదంటూ ఇటీవల సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. అయితే ఈ వ్యవహారంలో కొందరు టీచర్లకు స్వల్ప ఊరట లభించింది. నియామక ప్రక్రియ ద్వారా ఎంపికై, ఎలాంటి ఆరోపణలు లేని, 912 తరగతి విద్యార్థులకు బోధించే ఉపాధ్యాయులను కొనసాగించడానికి అనుమతించింది. కొత్త నియామక ప్రక్రియ పూర్తయ్యేవరకు వారు బోధన కొనసాగించొచ్చని చెప్పింది. విద్యార్థులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకుంది. అలాగే బెంగాల్ స్కూల్ సర్వీస్ కమిషన్‌కు ఒక డెడ్‌లైన్ విధించింది. మే 31లోగా కొత్త రిక్రూట్‌మెంట్ డ్రైవ్ కోసం ప్రకటన ఇవ్వాలని ఆదేశించింది. అలాగే ఎంపిక ప్రక్రియ డిసెంబర్ 31లోగా పూర్తికావాలని స్పష్టంచేసింది. "దీనికి సంబంధించి మే 31లోగా రాష్ట్ర ప్రభుత్వం, కమిషన్ అఫిడవిట్ దాఖలు చేయాలి" అని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా ఆదేశాలు జారీ చేశారు. ఇక ఈ స్వల్ప ఊరట గ్రూప్‌సి, గ్రూప్‌డి ఉద్యోగులకు వర్తించదు.టీచర్ల నియమకాన్ని రద్దు చేస్తూ ఈనెల ప్రారంభంలో సుప్రీం తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే. వీరి నియామక ప్రక్రియ యావత్తూ అక్రమాలతో కూడుకొని ఉందని న్యాయస్థానం అభిప్రాయపడింది. టీచర్లు, ఇతర సిబ్బంది నియామకాన్ని రద్దు చేస్తూ కలకత్తా హైకోర్టు గత సంవత్సరం ఏప్రిల్‌లో వెలువరించిన తీర్పును సుప్రీం ధర్మాసనం సమర్థించింది. ఉద్యోగాలు కోల్పోయిన టీచర్లు, సిబ్బంది ఇప్పటివరకూ తాము పొందిన జీతభత్యాలను తిరిగి చెల్లించాల్సిన అవసరం లేదని పేర్కొంది. మానవీయ కారణాలరీత్యా కొందరు దివ్యాంగులకు, తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఈ తీర్పు నుంచి మినహాయింపు ఇచ్చి వారు ఉద్యోగంలోనే ఉంటారని స్పష్టంచేసింది. వివాదాస్పదంగా మారిన ఈ నియామకాలు 2016లోనే జరిగాయి. అయితే సుప్రీం ఆదేశాలతో పలు పాఠశాలల్లో టీచర్ల కొరత ఏర్పడింది. విద్యార్థుల చదువుకు అంతరాయం కలుగుతుందంటూ బెంగాల్ ప్రభుత్వం పిటిషన్ వేసిన నేపథ్యంలో ఈ తాజా ఆదేశాలు వెలువడ్డాయి.

ఆ మంత్రిపై కేసు నమోదు చేయండి..

లేకపోతే కోర్టు ధిక్కరణే: మద్రాస్ హైకోర్టు

చెన్నై : తమిళనాడు మంత్రి పొన్ముడి ఇటీవల చేసిన వివాదాస్పద వ్యాఖ్యల వ్యవహారంపై మద్రాస్ హైకోర్టు తీవ్రంగా స్పందించింది. వెంటనే ఆయనపై కేసు నమోదు చేయాలని పోలీసులను ఆదేశించింది. లేనిపక్షంలో కోర్టు ధిక్కార చర్యగా పరిగణిస్తామని హెచ్చరించింది. "ఈ వ్యవహారాన్ని కోర్టు తీవ్రంగా పరిగణిస్తోంది. దీనిపై ఫిర్యాదు లేకపోయినా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేయండి" అని జస్టిస్ ఎన్.ఆనంద్ వెంకటేశ్ పేర్కొన్నారు. అనంతరం కేసు విచారణను ఏప్రిల్ 23కి వాయిదా వేశారు.ఇటీవల చెన్నైలో ఓ కార్యక్రమంలో పొన్ముడి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. సెక్స్ వర్కర్, కస్టమర్ మధ్య సంభాషణ ఇలా ఉందంటూ.. అసభ్యకర పదజాలాన్ని ఉపయోగిస్తూ మాట్లాడిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. మంత్రి మాట్లాడిన తీరు మహిళలను కించపర్చేలా ఉందంటూ.. ఆయనపై సామాజిక మాధ్యమాల్లో తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. డీఎంకే ఎంపీ కనిమొళి, గాయని చిన్మయి, నటి ఖుష్బూతోపాటు పలువురు ప్రముఖులు ఆయన తీరును ఖండించారు. మరోవైపు.. డీఎంకే అధ్యక్షుడు స్టాలిన్ ఆయన్ను పార్టీ ఉప ప్రధాన కార్యదర్శి పదవి నుంచి తొలగించారు.

తాలిబన్లపై నిషేధం ఎత్తివేత.. రష్యా కీలక నిర్ణయం

విశ్వంభర, నేషనల్ బ్యూరో: 20 ఏళ్ల క్రితం తాలిబన్లను నిషేధిత సంస్థగా ప్రకటించిన రష్యా ఆ నిషేధాన్ని ఎత్తివేసింది. రష్యా అత్యున్నత న్యాయస్థానం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రాసిక్యూటర్ జనరల్ ఇగోర్ క్రాస్నోవ్ దాఖలు చేసిన పిటిషన్‌కు ప్రతిస్పందనగా గురువారం విచారణ జరిగిన తర్వాత కోర్టు తన తీర్పు వెల్లడించింది. ఇటీవలి కాలంలో రష్యన్ అధికారులు, తాలిబన్ ప్రతినిధుల మధ్య జరిగిన దౌత్యపరమైన మార్పిడి తర్వాత తాలిబన్‌ను ఉగ్రవాద జాబితా నుంచి తొలగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలోనే రష్యా నిషేధాన్ని ఎత్తివేయడం గమనార్హం. దీంతో తాలిబన్లకు పెద్ద దౌత్య విజయం లభించినట్టు అయింది.కాగా, 2003లో రష్యా తాలిబన్లను నిషేధించగా అప్పటి నుంచి ఈ బ్యాన్ అమల్లో ఉంది. ఆఫ్ఘనిస్తాన్ నుంచి మధ్యప్రాచ్యం వరకు అనేక దేశాల్లో ఉన్న ఇస్లామిక్ మిలిటెంట్ గ్రూపుల నుంచి భద్రతాపరమైన సమస్యలు ఎదుర్కొంటున్నందున, తాలిబన్లతో కలిసి పనిచేయాలని రష్యా భావిస్తోంది. 2021లో ఆఫ్ఘనిస్థాన్‌లో తాలిబన్లు అధికారం చేపట్టారు. ప్రస్తుతం ఏ దేశం కూడా తాలిబన్ ప్రభుత్వాన్ని అధికారికంగా గుర్తించలేదు. కానీ రష్యా మాత్రం క్రమంగా వారితో సంబంధాలు మెరుగుపర్చుకుంటోంది.

మేము హిందూస్..హిందీ కాదు

కేంద్రంపై ఎంఎన్ఎస్ చీఫ్ రాజ్ ఠాక్రే ఫైర్

ముంబయి : హిందీని మూడో భాషగా స్కూళ్లలో భోదించడంపై మహారాష్ట్ర నవ నిర్మాణ సేన చీఫ్ రాజ్ ఠాక్రే ఫైర్ అయ్యారు. మేం హిందూస్ కానీ హిందీ కాదు అని స్పష్టం చేశారు. జాతీయ విద్యా విధానం ఎన్ఈపీ అమలులో భాగంగా ప్రాథమిక పాఠశాలల్లో హిందీని తప్పనిసరి చేయడాన్ని ఠాక్రే వ్యతిరేకించారు. మహరాష్ట్రకు హిందీ రంగు వేయడానికి ప్రయత్నిస్తే రాష్ట్రంలో మరో పోరాటం తప్పదని హెచ్చరించారు. ఇదంతా చూస్తుంటే కేంద్రం కావాలనే ఇలా చేస్తుందని అర్థమవుతోందని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో మరాఠీలు, మరాఠీయేతరుల మధ్య విభేదాలు సృష్టించి లబ్ధి పొందడానికే ఋ ప్రయత్నం చేస్తోందా..? అని ప్రశ్నించారు.హిందీ రాష్ట్ర భాష కాదని అలాంటప్పుడు మహరాష్ట్రలోని విద్యార్థులకు ప్రాథమిక పాఠశాలల్లో ఆ భాష ఎందుకు భోదించాలని ప్రశ్నించారు. మీ త్రిభాషా ఫార్ములాను ప్రభుత్వ వ్యవహారాలకే పరిమితం అయ్యేలా చేయాలని కేంద్రానికి హితవు పలికారు. విద్యలోకి తీసుకురావద్దని, ఈ దేశంలో భాషా ప్రాంతీయకరణ జరిగిందని అన్నారు. చాలా ఏళ్లుగా ఇది కొనసాగుతోందని, ఇప్పుడు మహారాష్ట్రపై మరొక ప్రాంతం భాషను ఎందుకు రుద్దుతున్నారని నిలదీశారు. దీనివల్ల భాష ప్రాంతీయకరణ సూత్రం దెబ్బ తింటుందని మండిపడ్డారు.

మహారాష్ట్ర ముఖ్యమంత్రికి

బాంబే హైకోర్టు సమన్లు



విశ్వంభర, నేషనల్ బ్యూరో: మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ కు బాంబే హైకోర్టు సమన్లు జారీ చేసింది. 2024లో నాగ్‌పూర్ సౌత్ వెస్ట్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఎన్నికను సవాల్ చేస్తూ కాంగ్రెస్ అభ్యర్థి ప్రఫుల్ల వినోద్ రావ్ గుడాదే పిటిషన్ దాఖలు చేశారు. ఎన్నికల్లో జరిగిన విధానపరమైన లోపాలు, అవినీతిని ఆరోపిస్తూ ఫడ్నవీస్ విజయం చెల్లదని హైకోర్టు ప్రకటించాలని వినోద్ రావ్ కోరారు. "మే 8న జస్టిస్ ప్రవీణ్ పాటిల్ ధర్మాసనం సీఎం ఫడ్నవీస్‌కు సమన్లు జారీ చేసింది" అని గుడాధే న్యాయవాది పవన్ దహత్ వెల్లడించారు. బాంబే హైకోర్టు నాగ్‌పూర్ బెంచ్ గురువారం నోటీసులు పంపినట్లు పేర్కొన్నారు. గతేడాది నవంబర్‌లో జరిగిన ఎన్నికల పోలింగ్ సమయంలో నిబంధనలు పాటించలేదని వినోద్ రావ్ పేర్కొన్నారు.

మరో ఇద్దరికి..

కాగా.. నాగ్ పూర్ సౌత్ వెస్ట్ స్థానం నుంచి ఫడ్నవీస్ సహా కాంగ్రెస్‌కు చెందిన ప్రఫుల్ల వినోద్‌రావ్ గుడాదే పోటీ చేశారు. కాగా.. వినోద్ రావ్ ఫడ్నవీస్ చేతిలో 39,710 ఓట్ల తేడాతో ఓడిపోయారు. అంతేకాకుండా, ఇలాంటి ఎన్నికల పిటిషన్లపై మరో ఇద్దరు ఎమ్మెల్యేలకు కూడా కోర్టు సమన్లు జారీ చేసింది. నాగ్‌పూర్ వెస్ట్‌కు చెందిన బీజేపీ ఎమ్మెల్యే మోహన్ మేట్, చంద్రపూర్ జిల్లాలోని చిమూర్ స్థానానికి చెందిన కీర్తికుమార్ భాంగ్డియాలకు కూడా హైకోర్టు సమన్లు జారీ చేసింది. ఇకపోతే, గతేడాది మహారాష్ట్రలోని 288 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. మహాయుతి కూటమి 230 స్థానాలు సాధించి అధికారాన్ని కైవసం చేసుకుంది. ఆ తర్వాత దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్యమంత్రి పీఠమెక్కారు.

మహారాష్ట్రలో మూడో భాషగా హిందీ..

○ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

విశ్వంభర, నేషనల్ బ్యూరో: త్రి భాషా విధానంపై వివాదం కొనసాగుతున్న వేళ మహారాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 1 నుంచి ఐదో తరగతి వరకు హిందీ చదవడం తప్పనిసరి చేసింది. ఈ మేరకు గురువారం ఆదేశాలు జారీ చేసింది. ఈ నిర్ణయం రాష్ట్రంలోని అన్ని మరాఠీ , ఇంగ్లీష్ మీడియం పాఠశాలలకు వర్తించనుంది. ప్రస్తుతం ఈ స్కూళ్లలో ఒకటి నుంచి నాలుగో తరగతి వరకు మరాఠీ, ఇంగ్లీష్ మాత్రమే బోధిస్తున్నారు. తాజా ప్రభుత్వ ఆదేశాలతో ఈ స్కూళ్లలోనూ హిందీ బోధన తప్పనిసరి కానుంది. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్టు ప్రభుత్వం తెలిపింది. ఎన్ఈపీ ప్రకారం కొత్త పాఠ్యాంశాలు దశలవారీగా అమలులోకి రానున్నాయి. 202526 విద్యా సంవత్సరంలో 1వ తరగతితో ప్రారంభమై 2028 29 నాటికి అన్ని తరగతులకు విస్తరిస్తారు.అయితే ఈ పాఠశాలల్లో ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు ఇప్పటికే ఎన్ఈపీని అమలు చేస్తున్నట్టు సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ తెలిపారు. మరాఠీని ఇప్పటికే తప్పనిసరి చేశామని, దేశవ్యాప్తంగా హిందీ కమ్యూనికేషన్ సాధనంగా ఉన్నందున ఆ భాషను సైతం ప్రతి ఒక్కరూ నేర్చుకోవాలని సూచించారు. ప్రభుత్వ నిర్ణయంపై కాంగ్రెస్ నేత విజయ్ వాడెట్టివార్ విమర్శలు గుప్పించారు. ప్రభుత్వ చర్యలు మరాఠీ మనోభావాలకు వ్యతిరేకంగా ఉన్నాయని ఫైర్ అయ్యారు. 'హిందీ ఐచ్ఛిక భాష అయితే ఎటువంటి సమస్యా ఉండేది కాదు. కానీ తప్పనిసరి చేయడం అంటే బలవంతంగా రుద్దినట్టే. మరాఠీ మనోభావాలను దెబ్బతీయడం తప్పు. మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌లలో మరాఠీని మూడో భాషగా పెట్టాలని డిమాండ్ చేయొచ్చా' అని ప్రశ్నించారు.

వియత్నాంతో 700 మిలియన్ డాలర్ల రక్షణ ఒప్పందం..!

విశ్వంభర, నేషనల్ బ్యూరో: వియత్నాంతో భారత్ రక్షణ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణిని ఫిలిప్పీన్స్‌కు విజయవంతంగా అందించిన తర్వాత వియత్నాంతో 700 మిలియన్ డాలర్ల రక్షణ ఒప్పందాన్ని కుదుర్చుకునేందుకు రెడీ అయ్యింది. రాబోయే నెలల్లో ఒప్పందం కుదిరే అవకాశం ఉంది. ఈ ఒప్పందం వియత్నాం సముద్ర రక్షణ సామర్థ్యాలను గణనీయంగా పెంచుతుంది. ఫిలిప్పీన్స్ కొనుగోలు చేసిన బ్రహ్మోస్ కోస్టల్ బ్యాటరీ వ్యవస్థను కొనుగోలు చేసేందుకు వియత్నాం ఆసక్తి కనబరుస్తున్నట్లు సమాచారం. 290 కిలోమీటర్ల పరిధి కలిగిన ఈ క్షిపణి వియత్నాం తన సముద్ర సరిహద్దులను భద్రపరచుకోవడానికి, దక్షిణ చైనా సముద్రంలో చైనా యుద్ధనౌకల నుండి వచ్చే ఏదైనా సంభావ్య ముప్పును ఎదుర్కోవడానికి వీలు కల్పిస్తుంది.

రెండో దేశంగా..

ఫిలిప్పీన్స్ తర్వాత వియత్నాం తన నేవీ వ్యవస్థలో బ్రహ్మోస్ క్షిపణిని చేర్చుకున్న రెండవ దేశంగా అవతరిస్తుంది. 2022లో భారతదేశం ఫిలిప్పీన్స్‌తో 375 మిలియన్ల డాలర్ల ఒప్పందంపై సంతకం చేసింది. బ్రహ్మోస్ క్షిపణి తొలి దేశంగా ఫిలిప్పీన్స్ అవతరించింది. ఇండోపసిఫిక్ ప్రాంతంలో, ముఖ్యంగా చైనాతో ప్రాదేశిక వివాదాలను ఎదుర్కొంటున్న దేశాల్లో ఆయుధ వ్యవస్థకు పెరుగుతున్న డిమాండ్ ను నొక్కి చెబుతుంది. అంతేకాకుండా, బ్రహ్మోస్ క్షిపణి ఒప్పందం కోసం ఇండోనేషియాతో కూడా చర్చలు జరుగుతున్నాయి. 2016లో క్షిపణి సాంకేతిక నియంత్రణ పాలన (MTCR)లో భారతదేశం సభ్యత్వం బ్రహ్మోస్ పరిధిని విస్తరించడానికి మార్గం సుగమం చేసింది. భారతదేశం, రష్యా సంయుక్తంగా ఈ క్షిపణిని అభివృద్ధి చేశారు. అంతర్జాతీయ నిబంధనలకు అనుగుణంగా 300 కిలోమీటర్ల పరిధి కన్నా తక్కువగా.. 290 కిలోమీటర్లకు ఆ మిస్సైల్‌ని పరిమితం చేశారు.

'జైలు శిక్ష కాదు.. సెలవులు ఆస్వాదిస్తున్నారు'

○ ఇమ్రాన్‌పై పాక్ మంత్రి విసుర్లు

లాహోర్ : పాకిస్థాన్ మాజీ ప్రధాని, పీటీఐ పార్టీ వ్యవస్థాపకుడు ఇమ్రాన్ ఖాన్ ఆయా కేసుల్లో ప్రస్తుతం జైల్లో ఉన్న విషయం తెలిసిందే. కారాగారంలో తనపట్ల అన్యాయంగా ప్రవర్తిస్తున్నారంటూ ఆయన పలు సందర్భాల్లో ఆరోపించారు. అయితే, వీటిని పాకిస్థాన్ సమాచారశాఖ మంత్రి అతావుల్లా తరార్ తాజాగా తోసిపుచ్చారు. ఇమ్రాన్ ఖాన్ జైలు శిక్ష అనుభవించడం కంటే.. సెలవులు ఆస్వాదిస్తున్నట్లు కనిపిస్తున్నారని వ్యాఖ్యానించారు.

"మరే ఇతర రాజకీయ నేతకు దక్కని ప్రత్యేక హక్కులు ఇమ్రాన్‌కు లభించాయి. వారంలో అనేకమంది ఆయన్ను తరచూ సందర్శిస్తుంటారు. కారాగారంలో విస్తృత సౌకర్యాలు పొందుతున్నారు. నా దృష్టిలో ఆయన జైలు శిక్షను అనుభవించడం కంటే.. హాలీడేస్‌ను ఎంజాయ్ చేస్తున్నారు" అని ఓ వార్తాసంస్థ ఇంటర్వ్యూలో తరార్ తెలిపారు. 'పాకిస్థాన్ తెహ్రీక్‌ఎ ఇన్సాఫ్' పార్టీ అణచివేతకు సంకీర్ణ ప్రభుత్వం యత్నిస్తోందనే ఆరోపణలనూ కొట్టిపారేశారు. ఆ పార్టీ పతనానికి కుట్ర పన్నేందుకు తమ ప్రభుత్వం వద్ద అంత సమయం లేదన్నారు. ఆ పార్టీ అంతర్గత కలహాలే ప్రస్తుత సమస్యలకు కారణమని తెలిపారు.

"పీటీఐ ప్రస్తుతం రెండు వర్గాలుగా చీలిపోయింది. ఒకదానికి ఇమ్రాన్ సోదరి అలీమా ఖాన్, మరోదానికి ఆయన సతీమణి బుష్రా బీబీ నేతృత్వం వహిస్తున్నారు. ఆ పార్టీకి వ్యూహం లోపించింది. ఏయే సమస్యలపై పోరాడాలో, ఏ అంశాలను చర్చించాలో అనేదానిపైనా గందరగోళం చెందుతోంది" అని తరార్ వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా.. ఆయా కేసుల్లో 2023 నుంచి ఇమ్రాన్ ఖాన్ జైల్లో ఉన్నారు. అధికారులు ఆయనకు కనీస సౌకర్యాలు కల్పించడం లేదని, సమావేశాలను అడ్డుకుంటున్నారని పార్టీ ఆరోపిస్తోంది.

మస్క్ వంటి వారు అరుదుగా కనిపిస్తారు: పొగిడిన పుతిన్

మాస్కో : టెస్లా బాస్, డోజ్ సారథి ఎలాన్ మస్క్‌ను రష్యా అధినేత వ్లాదిమిర్ పుతిన్ పొగడ్తలతో ముంచెత్తారు. గతంలో సోవియట్ కాలం నాటి రాకెట్ శాస్త్రవేత్త సెర్గీకొరొలోవ్‌తో ఆయన్ను పోల్చారు. మాస్కోలోని బౌమన్ యూనివర్శిటీలో విద్యార్థులను ఉద్దేశించి పుతిన్ ప్రసంగించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మస్క్ వంటి వ్యక్తులు చాలా అరుదుగా కనిస్తారన్నారు."మీకు తెలుసా.. అమెరికాలో మస్క్ అనే వ్యక్తి ఉన్నాడు. అతడు అంగారక గ్రహం గురించిన కలలను గొప్పగా చెబుతుంటాడు. మానవ జాతిలో ఇలాంటి వారు చాలా అరుదు. అతడి కలలు కొంతకాలం తర్వాత వాస్తవరూపం ధరిస్తాయి. అలాంటి వ్యక్తులు చాలా అరుదుగా కనిపిస్తారు. ఈ రోజున నాకు నమ్మశక్యం కానివి భవిష్యత్తులో నిజాలు అవుతాయి.

అంతకుముందు జర్నలిస్ట్ టకర్ కార్ల్‌సన్‌తో మాట్లాడుతూ "ఎలాన్ మస్క్‌కు ఎదురులేదు" అని పుతిన్ వ్యాఖ్యానించారు. 2023 ఈస్టర్న్ ఎకనామిక్ ఫోరమ్‌లో పుతిన్ మాట్లాడుతూ ఎలాన్ ఓ అసాధారణ వ్యక్తి.. ప్రతిభావంతుడైన వ్యాపారవేత్త. ఈ విషయాన్ని ప్రపంచం మొత్తం గుర్తించింది అని పుతిన్ పేర్కొన్న సంగతి తెలిసిందే.

స్టార్‌లింక్‌కు రష్యా నుంచి ముప్పు..

ఓవైపు పుతిన్ మస్క్‌ను పొగుడుతున్నా.. మరోవైపు స్టార్‌లింక్ ప్రాజెక్టుకు రష్యా నుంచి ముప్పు పొంచి ఉందని సెక్యూర్ వరల్డ్ ఫౌండేషన్ సంస్థ విడుదల చేసిన రిపోర్టులో పేర్కొంది. 316 పేజీల ఈ నివేదికలో పలు అంశాలను ప్రస్తావించింది. ఉపగ్రహాలను కూల్చే సామర్థ్యం మొత్తం 12 దేశాలకు ఉన్నట్లు వెల్లడించింది. ఉక్రెయిన్ యుద్ధంలో 2022 నుంచి స్టార్ లింక్ వినియోగం మొదలుపెట్టినా.. 2024లో మాత్రం కొన్ని సమస్యలు ఎదురయ్యాయని వెల్లడించింది. రష్యా పరీక్షిస్తున్న ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ వ్యవస్థల కారణంగానే ఈ పరిస్థితి తలెత్తినట్లు వెల్లడించింది.

1000 కిలోల ఆలయాల బంగారాన్ని కరిగించిన తమిళనాడు

చెన్నై : తమిళనాడులోని 21 ఆలయాలకు భక్తులు సమర్పించిన, నిరుపయోగంగా ఉన్న 1,000 కిలోలకు పైగా బంగారు వస్తువులను కరిగించినట్లు అక్కడి ప్రభుత్వం వెల్లడించింది. వాటిని 24 క్యారట్ల కడ్డీలుగా మార్చి బ్యాంకులో డిపాజిట్ చేసినట్లు తెలిపింది. తద్వారా ఏటా రూ.17.81 కోట్లు వడ్డీ రూపంలో ఆదాయం వస్తోందని ప్రభుత్వం వెల్లడించింది. పెట్టుబడి ద్వారా వచ్చే వడ్డీని సంబంధిత ఆలయాల అభివృద్ధికే వినియోగిస్తామని తమిళనాడు ప్రభుత్వం పేర్కొంది. హిందూ మత, దేవాదాయ శాఖకు (హెచ్‌ఆర్&సీఈ) సంబంధించిన ఓ విధానపర పత్రాన్ని మంత్రి శేఖర్ బాబు అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఈ పథకం అమలును పర్యవేక్షించేందుకు రాష్ట్రంలో మూడు ప్రాంతాలకు ఒకరు చొప్పున ముగ్గురు రిటైర్డ్ న్యాయమూర్తులతో కమిటీలను ఏర్పాటు చేశామన్నారు.తిరుచ్చిరాపల్లి జిల్లాలోని మరియమ్మన్ ఆలయం నుంచి గరిష్ఠంగా 424 కేజీల బంగారం వచ్చినట్లు ప్రభుత్వం వెల్లడించింది. హెచ్‌ఆర్&సీఈ శాఖ నియంత్రణలో ఉన్న ఆలయాల్లో నిరుపయోగంగా ఉన్న వెండి వస్తువులను కూడా కరిగించేందుకు అనుమతి ఇచ్చామని తెలిపింది.

రాహుల్ గాంధీ అమెరికా పర్యటన ఖరారు

ఢిల్లీ : కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అమెరికా పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ ఖరారైంది. ఆయన ఈనెల 21 నుంచి 22 వరకు అగ్రరాజ్యంలో పర్యటించనున్నారు. ఆ పార్టీ నేత పవన్ ఖేడా గురువారం ఎక్స్ వేదికగా ఈ విషయాన్ని వెల్లడించారు. ఏప్రిల్ 21, 22 తేదీల్లో రాహుల్‌గాంధీ యూఎస్‌లో పర్యటిస్తారని ఖేడా తెలిపారు. ఈసందర్భంగా ఆయన రోడ్ ఐలాండ్‌లోని బ్రౌన్ యూనివర్సిటీని సందర్శిస్తారన్నారు. ఆ వర్సిటీలోని విద్యార్థులు, అధ్యాపకులతో మాట్లాడతారని తెలిపారు. దీనికి ముందు ఆయన ఎన్నారై సంఘ సభ్యులతో పాటు ఇండియా ఓవర్సీస్ కాంగ్రెస్ సభ్యులతోను సమావేశమవుతారని వెల్లడించారు. ఇక, గతేడాది సెప్టెంబరులో రాహుల్ మూడ్రోజులు యూఎస్‌లో పర్యటించారు. ఈ పర్యటన సమయంలో ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో రాహుల్ రిజర్వేషన్లు, భారత్‌లో మతస్వేచ్ఛ వంటి అంశాలపై మాట్లాడారు. ఈ వ్యాఖ్యలు దేశీయంగా తీవ్ర దుమారం రేపాయి. సిక్కులను ఉద్దేశిస్తూ చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. బీజేపీ ఆయన మాటలను ఖండించింది. విదేశాల్లో భారత్ పరువు తీస్తున్నారని మండిపడింది.

తైవాన్‌కు అత్యంత సమీపంలో చైనా జలాంతర్గాములు..!

తైవాన్: తైవాన్‌కు అత్యంత సమీపంలో చైనాకు చెందిన శక్తిమంతమైన జలాంతర్గాముల కదలికలు పెరిగాయి. తాజాగా గూగుల్ మ్యాప్స్‌లో ఈవిషయం వెల్లడైంది. తైవాన్ సమీపంలోని చైనా నౌకాదళ స్థావరమైన క్వింగ్‌డావ్‌లో కనీసం ఆరు శక్తిమంతమైన జలాంతర్గాములు దర్శనమిచ్చాయి. ఎల్లోసీలో ఉన్న దీనిని చైనా తొలి సబ్‌మెరైన్ బేస్‌గా వ్యవహరిస్తారు. ఈ చిత్రాలను ఆస్ట్రేలియాకు చెందిన నావికదళ నిపుణుడు అలెక్స్ లక్ సోషల్ మీడియాలో షేర్ చేశారు. జపాన్ సముద్రం, తూర్పు చైనా సముద్రజలాల్లోకి అత్యంత వేగంగా జలాంతర్గాములు ప్రవేశించేందుకు క్వింగ్‌డావ్ స్థావరం అనుకూలం. ఇక్కడ రెండు టైప్ 091, 093ఏ జలాంతర్గాములు నిలుపగా.. మరో గుర్తుతెలియని సబ్‌మెరైన్ కూడా ఉంది. ప్రస్తుతం దానిని విచ్ఛిన్నం చేస్తుండి ఉంటారని పేర్కొన్నారు. ఇక అదే చిత్రంలో టైప్092 జలాంతర్గామి కూడా కనిపిస్తోంది. దీని స్థానాన్ని సరికొత్త టైప్ 094తో భర్తీ చేయనున్నారు.

చైనా దాడిని ఎదుర్కొనేందుకు సిద్ధమవుతున్న తైవాన్..

బీజింగ్‌తో ఉద్రిక్తతలు పెరుగుతున్న వేళ తైవాన్ వార్షిక హన్‌కుయాంగ్ యుద్ధ విన్యాసాలు మొదలుపెట్టింది. ఇవి 14 రోజులపాటు జరగనున్నాయి. 2027లో చైనా ఆక్రమిస్తుందనే అంచనాలను దృష్టిలోపెట్టుకొని వీటిని నిర్వహిస్తున్నట్లు తైవాన్ రక్షణ మంత్రి వెల్లింగ్టన్ కూ పేర్కొన్నారు. ఈ విన్యాసాల్లో తైవాన్ ఎం1ఏ2టీ ట్యాంక్‌లను, హిమార్స్ రాకెట్ వ్యవస్థ, యాంటీషిప్ మిసైల్ వ్యవస్థలను పరీక్షించడంతోపాటు లైవ్ ఫైర్‌డ్రిల్స్ కూడా నిర్వహించనుంది.

ఇటీవల తైవాన్ సమీపంలో రెండ్రోజుల పాటు చైనా యుద్ధ విన్యాసాలను నిర్వహించింది. ఈసందర్భంగా తైవాన్‌లోకి చైనా ట్యాంకులు వెళ్లడాన్ని సాధన చేసేలా పెద్ద తేలియాడే వంతెనను నిర్మించారు. గతంలో చైనా దళాలు తైవాన్‌లో అడుగుపెట్టడంపై నిపుణుల్లో సందేహాలుండేవి. కానీ, సరికొత్త వంతెన వ్యవస్థ కారణంగా ఇప్పుడు అవి తేలిగ్గా ఆ ద్వీప దేశంలోకి అడుగుపెట్టగలవని చెబుతున్నారు.

మా లక్ష్యం 300 పరుగులు కాదు: ఇషాన్ కిషన్

ఢిల్లీ : ఈ ఐపీఎల్ 2025 సీజన్‌లో 300 పరుగుల మార్కును సన్‌రైజర్స్ హైదరాబాద్ టీమ్ అందుకోవాలని అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. కానీ తనకు కానీ, తన సహచరులకు కానీ, దాని మీద పెద్దగా ఆసక్తి లేదని హైదరాబాద్ బ్యాటర్ ఇషాన్ కిషన్ అంటున్నాడు. వ్యక్తిగత మైలురాళ్లు, రికార్డులు, గణాంకాల కన్నా... తాను జట్టు విజయానికే ప్రాధాన్యమని చెబుతున్నాడు.

పొట్టి ఫార్మాట్ అంటేనే పరుగుల ప్రవాహానికి పేరు. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఐపీఎల్‌లో గత సీజన్ నుంచి మరింతగా దూకుడు మంత్రాన్ని జపిస్తోంది. కానీ తాము 300 పరుగుల మార్కు గురించి అసలు ఆలోచించడం లేదని ఇషాన్ కిషన్ పేర్కొన్నాడు. 'ఛేజింగ్ చేస్తున్నప్పుడు, మనముందు ఒక లక్ష్యం ఉంటుంది. కానీ ముందుగా బ్యాటింగ్ చేస్తున్నప్పుడు ఆ అవకాశం ఉండదు. మొదటి ఆరు ఓవర్ల తర్వాతే ఎంత స్కోర్ చేయవచ్చో అని ఓ అంచనాకు రాగలము. అందుకే నేను రికార్డుల విషయంలో పెద్దగా దృష్టి పెట్టను. జట్టు విజయానికే ప్రాధాన్యం ఇస్తాను. కానీ మ్యాచ్‌లో మంచి ఆరంభం వస్తే... పెద్ద స్కోర్ సాధించడం మీద కూడా దృష్టి పెట్టి ఆడొచ్చు' అని ఇషాన్ ఓ షోలో అన్నాడు.ఈ సీజన్‌లో సన్‌రైజర్స్ తన మొదటి మ్యాచ్‌ను రాజస్థాన్ రాయల్స్‌తో ఆడింది. ఆ మ్యాచ్‌లో హైదరాబాద్ 286 పరుగుల భారీ స్కోర్ సాధించింది. రాజస్థాన్ 242 పరుగులకే పరిమితమైంది. ఈ మ్యాచ్‌లో ఇషాన్ కిషన్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. కేవలం 45 బంతుల్లోనే సెంచరీ సాధించాడు. కానీ ఆ తర్వాత జరిగిన మ్యాచుల్లో హైదరాబాద్ వరుస ఓటములను మూటగట్టుకుంది. అలాగే ఇషాన్ కిషన్ కూడా విఫలమయ్యాడు. సెంచరీ తర్వాత అయిదు మ్యాచుల్లో కలిపి కేవలం 30 పరుగులు మాత్రమే చేయగలిగాడు.

నన్ను ధోనీ 'షరపోవా'తో పోలుస్తాడు.. దానిక్కారణమదే: మోహిత్ శర్మ

ఢిల్లీ : ఢిల్లీ క్యాపిటల్స్ పేసర్ మోహిత్ శర్మ భారత జట్టులో చోటు సంపాదించలేకపోయినా.. ఐపీఎల్‌లో మాత్రం ప్రతి సీజన్‌లోనూ అదరగొట్టేస్తాడు. గత ఎడిషన్‌లో గుజరాత్ టైటాన్స్‌కు ప్రాతినిధ్యం వహించిన అతడు ఈసారి దిల్లీకి మారిపోయాడు. అంతకు ముందు 2013లో చెన్నై సూపర్ కింగ్స్‌తోనే అతడు తన కెరీర్‌ను ప్రారంభించడం గమనార్హం. ఈ సందర్భంగా కెప్టెన్ ఎంఎస్ ధోనీతో తనకున్న అనుబంధంపై మోహిత్ స్పందించాడు. బౌలింగ్ చేసేటప్పుడు స్పందించే తీరునుబట్టి ధోనీ తనకు నిక్‌నేమ్ పెట్టాడని గుర్తు చేసుకున్నాడు. టెన్నిస్ స్టార్ మారియా షరపోవాతో పోలుస్తూ.. తనను అలా పిలిచేవాడని మోహిత్ పేర్కొన్నాడు. "నేను బౌలింగ్ చేసేటప్పుడు సౌండ్ చేసేవాడిని. అందుకు నన్ను షరపోవాతో పోలుస్తూ మాహీ భాయ్ ఆటపట్టించేవాడు. నా వాయిస్ టెన్నిస్ ప్లేయర్ల మాదిరిగా ఉండేదని అనేవాడు. దానికి బదులుగా.. 'అలా అరుస్తూ బౌలింగ్ చేయడం వల్ల కొందరు బ్యాటర్లు నేనేదో 145 150 కి.మీ వేగంతో బంతులేస్తానని భావిస్తారు. బంతి చాలా నెమ్మదిగా వెళ్లేది. అది నా కోణంలో ప్లస్‌గా మారేది' అని చెప్పా" అని మోహిత్ వెల్లడించాడు.

బంతి మార్పు మంచిదే...

"ఐపీఎల్‌లో రెండో బంతి రూల్ బౌలర్లకు మంచిదే. తప్పకుండా ప్రయోజనం ఉంటుందని భావిస్తున్నా. గత మ్యాచ్‌లో 12 ఓవర్ల తర్వాత బంతి తడిచిపోయింది. దీంతో గ్రిప్ దొరకలేదు. అప్పుడు బంతి మార్పు వల్ల కర్ణ్ శర్మ స్పిన్ తిప్పగలిగాడు. గట్టిగా ఉండే బంతి తప్పకుండా ప్రభావం చూపిస్తుంది. ఇప్పుడు 15 లేదా 16వ ఓవర్ అయినాసరే మార్పు రూల్ కారణంగా బంతి ఒకేలా ఉండేందుకు ఆస్కారముంది" అని మోహిత్ వ్యాఖ్యానించాడు.

ఢిల్లీ 'సూపర్'కే సూపర్.. పంజాబ్‌ను వెనక్కినెట్టి సరికొత్త ఘనత!

ఢిల్లీ : ఐపీఎల్ చరిత్రలో ఇప్పటివరకు 15 'సూపర్' ఓవర్లు జరిగాయి.ఢిల్లీ క్యాపిటల్స్ మాత్రమే ఐదు మ్యాచుల్లో సూపర్ ఓవర్‌తోనే ఫలితం రాబట్టాయి. ఇందులో నాలుగు మ్యాచ్‌లను దిల్లీ విజయం సాధించడం విశేషం. ఇలా సూపర్ ఓవర్‌తో ఎక్కువ విజయాలు నమోదు చేసిన తొలి జట్టుగా దిల్లీ ఘనత సాధించింది. ఈ జాబితాలో పంజాబ్ కింగ్స్ (3 మ్యాచులు)ను దిల్లీ అధిగమించింది. పంజాబ్ నాలుగు మ్యాచుల్లో సూపర్ ఓవర్‌ను ఆడాల్సివచ్చింది.

అతడు రెండు ఓవర్ల యార్కర్లు వేస్తే గెలవకుండా ఉంటామా?: అక్షర్

"ముగింపు ఇలా ఉండటం చాలా బాగుంది. మా ఆరంభం, పవర్ ప్లే చూస్తే ఇంతటి స్కోరు చేస్తామని అనుకోలేదు. తొలి స్ట్రాటజిక్ టైమౌట్ సమయంలో ఎక్కువగా బ్యాటింగ్ గురించే మాట్లాడుకున్నాం. బ్యాటింగ్ చేయడానికి పిచ్ కష్టంగా ఉందనేది వారి మాట. కొత్త బ్యాటర్‌కు కష్టమేనని అర్థమైంది. అయితే, మెరుగైన స్కోరు సాధించి పెట్టగలిగాం. కానీ, మేం బౌలింగ్ వేసేటప్పుడు అసలైన పోరు ఉంటుందని భావించాం. అందుకుతగినట్టుగానే రాజస్థాన్ దూకుడుగా ఆడింది. ఒకటి, రెండు వికెట్లు పడగానే మాపై ఉన్న ఒత్తిడి తగ్గింది. వ్యక్తిగతంగా నేనూ బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో రాణించగలిగా. మా జట్టులో ఓ అద్భుతమైన బౌలర్ ఉన్నాడు. అతడు (స్టార్క్‌ను ఉద్దేశించి) 12 యార్కర్లు వేస్తే మా జట్టు గెలవకుండా ఉండగలదా? అందుకే, అతడు దిగ్గజంగా మారాడు" అని దిల్లీ కెప్టెన్ అక్షర్ పటేల్ వ్యాఖ్యానించాడు.

ఫోర్త్ అంపైర్‌తో వాగ్వాదం..

ఢిల్లీ బౌలింగ్ కోచ్‌కు భారీ జరిమానా

ఢిల్లీ : ఐపీఎల్ 2025 సీజన్‌లో మరో ఉత్కంఠ పోరు జరిగింది. ఈ లీగ్ టోర్నీలో నాలుగేళ్ల తర్వాత మళ్లీ సూపర్ ఓవర్ అవసరం కాగా.. ఆ రసవత్తర సమరంలో రాజస్థాన్‌ను ఓడించి అద్భుత విజయాన్ని అందుకుంది దిల్లీ క్యాపిటల్స్ . అయితే, ఈ మ్యాచ్ సమయంలో దిల్లీ బౌలింగ్ కోచ్, మాజీ క్రికెటర్ మునాఫ్ పటేల్ , ఫోర్త్ అంపైర్ మధ్య వాగ్వాదం చోటుచేసుకోవడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. ఈ ప్రవర్తనకు గానూ మునాఫ్‌పై బీసీసీఐ క్రమశిక్షణా చర్యలు తీసుకుంది.క్రీడా స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరించినందుకు గానూ దిల్లీ బౌలింగ్ కోచ్‌కు జరిమానా విధిస్తున్నట్లు బీసీసీఐ ఓ ప్రకటనలో వెల్లడించింది. మ్యాచ్ ఫీజులో 25శాతం కోతతో పాటు ఒక డీమెరిట్ పాయింట్ ఇస్తున్నట్లు తెలిపింది. దీన్ని లెవల్ 1 నేరంగా పరిగణించింది. ఈ ఉల్లంఘనలపై మ్యాచ్ రిఫరీదే తుది నిర్ణయమని చెప్పింది. ఈ జరిమానాకు కారణమేంటో బీసీసీఐ పేర్కొనలేదు. కానీ.. అంపైర్‌తో వాగ్వాదం వల్లే బోర్డు ఈ చర్యలు తీసుకుని ఉండొచ్చని తెలుస్తోంది. తన తప్పిదాన్ని మునాఫ్ ఒప్పుకొని మ్యాచ్ రిఫరీ నిర్ణయాన్ని అంగీకరించినట్లు బీసీసీఐ తమ ప్రకటనలో పేర్కొంది.

ఏం జరిగిందంటే..?

బుధవారం రాత్రి రాజస్థాన్‌తో జరిగిన మ్యాచ్ మధ్యలో డ్రింక్స్ బ్రేక్‌లో తమ ఆటగాళ్లకు మెసేజ్ ఇచ్చేందుకు దిల్లీ రిజర్వ్ ఆటగాడిని మైదానంలోకి వెళ్లమని మునాఫ్ పటేల్ చెప్పాడు. అయితే అతడిని బౌండరీ లైన్ వద్ద ఉన్న ఫోర్త్ అంపైర్ అడ్డుకున్నాడు. ఈ క్రమంలోనే అక్కడి అంపైర్‌తో మునాఫ్ వాగ్వాదానికి దిగాడు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టాయి. ఈ కారణం వల్లే బీసీసీఐ జరిమానా విధించినట్లు తెలుస్తోంది.

నిధుల దుర్వినియోగం.. హెచ్‌సీఏపై చర్యలకు బీసీసీఐ అంబూడ్స్‌మన్ ఆదేశం

హైదరాబాద్: ఇప్పటికే వరుస వివాదాలతో సతమతమవుతోన్న హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌కే మరో తలనొప్పి వచ్చి పడింది. ఈ క్రమంలోనే భారీ ఎత్తున నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారంటూ తాజాగా హెచ్‌సీఏపై బీసీసీఐ అంబూడ్స్‌మన్ కు ఫిర్యాదు అందింది. అయితే, గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికితీసేందుకు, క్రికెట్‌ను ప్రోత్సహించేలా 2018, 2021లో నిధులు కేటాయించాలంటూ హెచ్‌సీఏను బీసీసీఐ ఆదేశించింది. అయితే, ఆ ఆదేశాలను బుట్టదాఖలు చేస్తూ.. గత నాలుగేళ్లుగా తమకు ఎలాంటి నిధులు కేటాయించలేదని కరీంనగర్ క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆగంరావు ఆరోపించారు. అదే విధంగా బీసీసీఐ ఇచ్చిన సిఫార్సులను పాటించలేదని ఈ నెల 8న ఆగంరావు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి, బీసీసీఐ అంబూడ్స్‌మెన్ అరుణ్ కుమార్ మిశ్రాకు లేఖ రాశారు. హెచ్‌సీఏ కేటాయించిన నిధులతో సహా జిల్లాల్లో క్రికెటర్లు ఎదుర్కొంటున్న సమస్యలను అందులో ప్రస్తావించారు. ఈ మేరకు ఆ లేఖపై విచారణ జరిపిన బీసీసీఐ అంబూడ్స్‌మెన్.. నిబంధనల మేరకు వెంటనే హెచ్‌సీఏపై చర్యలు తీసుకోవాలని బీసీసీఐ అపెక్స్ కౌన్సిల్‌కు ఆదేశాలు జారీ చేశారు.

ట్రోఫీలు గెలవడమే ముఖ్యమని అప్పుడే అర్థమైంది : రోహిత్ శర్మ

విశ్వంభర, స్పోర్ట్స్ : పరుగులు చేయడం కంటే జట్టు గెలవడం, ట్రోఫీలు దక్కించుకోవడం ముఖ్యమని తెలుసుకున్నానని టీమ్ ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ వ్యాఖ్యానించాడు. తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న రోహిత్ చాంపియన్స్ ట్రోఫీ విజయం గురించి, ఆటపై తన ఆలోచనా విధానాన్ని పంచుకున్నాడు. ఈ సందర్భంగా వ్యక్తిగత ప్రదర్శన కంటే జట్టు సమిష్టి కృషి ముఖ్యని చెప్పిన రోహిత్ 2019 వరల్డ్ కప్‌ను ప్రస్తావించాడు. '2019 వరల్డ్ కప్‌లో నేను ఐదు సెంచరీలు చేశాను. కానీ, మేము సెమీస్‌లో ఓడిపోయాం. తర్వాతి రోజు నేను విమానంలో వస్తుండగా ఓ విషయం అర్థమైంది. ఈ పరుగులు అన్నీ వృథా. సమిష్టిగా ఆడకపోతే ఎలాంటి ఉపయోగం లేదని తెలుసుకున్నా. అప్పటి నుంచి నా మైండ్‌సెట్ మారిపోయింది. గేములు గెలవడం, టోర్నమెంట్‌లు గెలవడం, చాంపియన్‌షిప్ గెలవడంపైనే ఫోకస్ పెట్టా.' అని రోహిత్ తెలిపాడు.

ఈ సీజన్‌ను ఘనంగా మొదలుపెట్టిన నీరజ్.. ఆ టోర్నీలో స్వర్ణం కైవసం

విశ్వంభర, స్పోర్ట్స్ : భారత స్టార్ జావెలిన్ త్రోయర్, డబుల్ ఒలింపిక్ మెడలిస్ట్ నీరజ్ చోప్రా ఈ సీజన్‌ను ఘనంగా మొదలుపెట్టాడు. సౌతాఫ్రికాలో జరిగిన పోచెఫ్‌స్ట్రూమ్ ఇన్విటేషన్ మీట్‌లో స్వర్ణ పతకం దక్కించుకున్నాడు. బుధవారం రాత్రి జావెలిన్ త్రో ఈవెంట్‌లో నీరజ్ 84.52 మీటర్ల ప్రదర్శనతో టైటిల్ కైవసం చేసుకున్నాడు. లోకల్ అథ్లెట్లు డౌ స్మిత్, డంకన్ రాబర్ట్‌సన్‌లను నీరజ్ వెనక్కినెట్టాడు. ఆరుగురు పాల్గొన్న ఈ ఈవెంట్‌లో ఇద్దరు మాత్రమే 80 మీటర్ల మార్క్‌ను అందుకున్నారు. నీరజ్ తర్వాత డౌ స్మిత్ 82.44 మీటర్ల ప్రదర్శనతో రెండో స్థానంలో నిలిచారు. మరో సౌతాఫ్రికా అథ్లెట్ రాబర్ట్‌సెన్ 71.22 మీటర్ల త్రోతో మూడో స్థానంలో నిలిచి పోడియం ముగించాడు. నీరజ్ తన కొత్త కోచ్ మూడుసార్లు ఒలింపిక్, వరల్డ్ చాంపియన్ అయిన జాన్ జెలెజ్నీ ఆధ్వరంలో పోచెఫ్‌స్ట్రూమ్ శిక్షణ పొందుతున్నాడు. నీరజ్ మేలో జరగబోయే దోహా డైమండ్ లీగ్‌పై ఫోకస్ పెట్టాడు.

ముంబయి సమీపంలో టెస్లా మోడల్ Y పరీక్షలు..!

ముంబయి : విద్యుత్తు కార్ల తయారీ దిగ్గజం టెస్లా భారత్‌లో అడుగు పెట్టేందుకు వేగంగా సిద్ధమవుతోంది. దీనిలో భాగంగానే భారత్ రోడ్లపై 'మోడల్ Y' కారును పరీక్షిస్తోంది. తాజాగా ముంబయిపుణే జాతీయ రహదారిపై ఈ వాహనం దర్శనమివ్వడం చూపరులను ఆకర్షించింది. ఇది పూర్తిగా అప్‌డేట్ అయిన మోడల్ Y కారుగా నిపుణులు గుర్తించారు. దీని కోడ్‌నేమ్ జునిపెర్. సాధారణ మోడల్ Y కంటే దీనిలో ఎక్కువ ఫీచర్లు ఉంటాయి. అమెరికా, కెనడా మార్కెట్లలో వీటిని విక్రయిస్తున్నారు. దీని సీషేప్‌లోని ఎల్‌ఈడీ లైట్లు, ట్విన్ స్పోక్ అలాయ్ వీల్స్, టెస్లా ప్రత్యేకతను తెలిపే గ్లాస్ రూఫ్ ఉన్నాయి. ఇది భారత్‌లో ఆరు రంగుల్లో లభించవచ్చని భావిస్తున్నారు.ప్రపంచ వ్యాప్తంగా మోడల్ Y కారు ఆల్‌వీల్ డ్రైవ్‌గా లభిస్తోంది. వీటిల్లో లాంగ్ రేంజి బ్యాటరీ ప్రత్యేకత. ఒక్కసారి ఛార్జి చేస్తే 526 కిలోమీటర్లు ప్రయాణించవచ్చు. కేవలం 4.6 సెకన్లలో గంటకు 096 కిలోమీటర్ల వేగాన్ని అందుకొంటుంది. అత్యధికంగా గంటకు 200కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగలదు. దీనిలో భారీ 15.4 టచ్‌స్క్రీన్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్‌ను అమర్చారు. వెనుక సీట్లలోని ప్యాసింజర్ల కోసం 8 అంగుళాల ప్రత్యేకమైన స్క్రీన్ కూడా ఉంటుంది. అడాస్ ఫీచర్లు, వైర్‌లెస్ ఫోన్ ఛార్జింగ్ వంటి హంగులు ఇందులో కస్టమర్లకు లభించనున్నాయి.

ట్రంప్ టారిఫ్ కారణంగా.. ప్రపంచ వాణిజ్యంలో క్షీణత

విశ్వంభర, బిజినెస్ బ్యూరో: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన పరస్పర సుంకాల ప్రభావం కారణంగా ప్రపంచ వాణిజ్యం గణనీయంగా ప్రభావితమవుతుందని వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్(డబ్ల్యూటీఓ) వెల్లడించింది. ప్రస్తుతానికి ట్రంప్ టారిఫ్ అమలును 90 రోజుల పాటు తాత్కాలిక విరామం ప్రకటించినప్పటికీ ఈ ఏడాది ప్రపంచ సరుకుల రవాణా 0.2 శాతానికి తగ్గవచ్చని డబ్ల్యూటీఓ అభిప్రాయపడింది. ఇది ఇదివరకు అంచనా వేసిన 2.7 శాతం కంటే గణనీయమైన తగ్గుదల. 90 రోజుల విరామం అంశాన్ని కూడా పరిగణలోకి తీసుకుని ఈ అంచనాను వెల్లడిస్తున్నట్టు డబ్ల్యూటీఓ పేర్కొంది. ఒకవేళ గడువు తర్వాత సుంకాలను అమలు చేస్తే ప్రపంచ వాణిజ్య వృద్ధి అదనంగా మరో 0.6 శాతం తగ్గుతుంది. తద్వారా అమెరికా పరస్పర సుంకాలు, ఫలితంగా ఇతర దేశాలు కూడా ప్రతీకార సుంకాలను ప్రకటిస్తే ఈ క్షీణత 1.5 శాతం మేర ఉంటుందని గ్లోబల్ ట్రేడ్ ఔట్‌లుక్ అండ్ డేటా నివేదికలో డబ్ల్యూటీఓ పేర్కొంది. అయితే, ఆ తర్వాత పరిస్థితులు మెరుగుపడి 2026లో ప్రపంచ వాణిజ్యం 2.5 శాతం వృద్ధితో రికవరీ అవగలదని వెల్లడించింది. సేవల రంగంపై నేరుగా టారిఫ్ ప్రభావం ఉండకపోయినా, ప్రతికూల ప్రభావం మాత్రం తప్పదు. సేవల ఎగుమతులు 2025లో 4 శాతం, 2026లో 4.1 శాతం పెరుగుతుందని అంచనా. విలువ పరంగా ప్రపంచ సరుకుల ఎగుమతులు గతేడాది 2 శాతం పెరిగి 24.43 ట్రిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. ఇదే సమయంలో ప్రపంచ సేవల ఎగుమతులు 9 శాతం వృద్ధితో 8.69 ట్రిలియన్ డాలర్లకు పెరిగాయని డబ్ల్యూటీఓ నివేదిక పేర్కొంది.

మోటో నుంచి తొలి ల్యాపీ..

ముంబయి: లెనోవోకు చెందిన సబ్‌బ్రాండ్ అయిన మోటోరొలా తన తొలి ల్యాప్‌టాప్‌ను విడుదల చేసింది. మోటో బుక్ 60ని దేశీయ మార్కెట్లో లాంచ్ చేసింది. 14 అంగుళాల ఈ ల్యాపీ రెండు రంగుల్లో లభిస్తుంది. ఇంటెల్ కోర్ 5 సిరీస్ ప్రాసెసర్‌తో వస్తున్న మోటో 60 ల్యాపీ 16జీబీ ర్యామ్+512 జీబీ వెర్షన్ ధరను రూ.69,999గా కంపెనీ నిర్ణయించింది. ఆఫర్ కింద దీన్ని రూ.61,999కు విక్రయిస్తోంది. ఇంటెల్ కోర్ 7 సిరీస్ ప్రాసెసర్‌లో రెండు వేరియంట్లు ఉన్నాయి. 16జీబీ+512జీబీ వేరియంట్ ధర రూ.74,990గానూ, 16జీబీ+1టీబీ వేరియంట్ ధరను రూ.78,990గానూ కంపెనీ నిర్ణయించింది. వీటిపైనా ఆఫర్లు అందిస్తోంది. బ్రాంజ్ గ్రీన్, వెడ్జ్ వుడ్ రంగుల్లో లభిస్తుంది. ఏప్రిల్ 23 నుంచి ఫ్లిప్‌కార్ట్‌లో విక్రయాలు ప్రారంభం కానున్నాయి.

మోటో బుక్ 60 విండోస్ 11 హోమ్ ఆపరేటింగ్ సిస్టమ్‌తో పని చేస్తుంది. ఇందులో 14 అంగుళాల 2.8K ఓఎల్‌ఈడీ డిస్‌ప్లే ఇచ్చారు. ఇది 120Hz రిఫ్రెష్ రేటు, 500 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్‌తో వస్తోంది. డాల్బీ విజన్, హెచ్‌డీఆర్‌కు సపోర్ట్ చేస్తుంది. బటన్‌లెస్ మైలార్ టచ్‌ప్యాడ్ ఇచ్చారు. గ్రాఫిక్ కార్డుతో కూడిన ఇంటెల్ కోర్ 7 240H, ఇంటెల్ కోర్ 5 210H ప్రాసెసర్ ఆప్షన్‌తో ఈ ల్యాపీ వస్తోంది. ర్యామ్‌ను 32జీబీ వరకు, 1టీబీ వరకు ఎస్ఎస్‌డీ స్టోరేజీని పెంచుకోవచ్చు.

1080p వెబ్‌క్యామ్ ఇచ్చారు. ప్రైవసీ షట్టర్, ఫేస్ రికగ్నిషన్ కోసం ఐఆర్ కెమెరా ఉన్నాయి. డాల్బీ అట్మాస్‌తో కూడిన డ్యూయల్ స్టీరియో స్పీకర్స్, 2w ఆడియో ఔట్‌పుట్ ఉంది. బ్లూటూత్ 5.4, వైఫై 7తో వస్తోంది. ఇందులో రెండు యూఎస్‌బీ టైప్‌ఏ 3.2 జనరేషన్ పోర్టులు; రెండు యూఎస్‌బీ టైప్‌సి 3.2 జనరేషన్ 1 పోర్టులు; ఒక డిస్‌ప్లే పోర్టు 1.4; హెచ్‌డీఎంఐ పోర్ట్; మైక్రోఎస్‌డీ కార్డ్ స్లాట్; 3.5 ఎంఎం ఆడియో జాక్ వంటివి ఉన్నాయి. ఇందులో కొన్ని ఏఐ ఫీచర్లను కూడా కంపెనీ జోడించింది. స్మార్ట్ కనెక్ట్, స్మార్ట్ క్లిప్‌బోర్డ్, ఫైల్ ట్రాన్స్‌ఫర్ ఆప్షన్లు ఉన్నాయి. మోటో బుక్ 60లో 60Wh బ్యాటరీ ఉంది. ఇది 65W ఛార్జింగ్‌కు సపోర్ట్ చేస్తుంది. దీని బరువు 1.39 కేజీలు.

సెన్సెక్స్ 1500 పాయింట్లు జంప్.. ర్యాలీకి ఐదు కారణాలు

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా నాలుగో రోజూ లాభాల్లో ముగిశాయి. అమెరికా, చైనా మధ్య నెలకొన్న ఘర్షణ వాతావరణం, అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు ఉన్నా.. ఫైనాన్షియల్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు రాణించాయి. ముఖ్యంగా ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సూచీలను ముందుండి నడిపించాయి. దేశీయంగా కనిష్ఠ స్థాయికి రిటైల్ ద్రవ్యోల్బణ చేరడం, విదేశీ మదుపర్ల కొనుగోళ్లు కూడా పాజిటివ్ సెంటిమెంట్‌కు తోడయ్యాయి. దీంతో సెన్సెక్స్ 1500 పాయింట్ల మేర లాభపడి మళ్లీ 78 వేల మార్కును దాటగా.. నిఫ్టీ దాదాపు 400 పాయింట్ల మేర లాభపడి 23,800 ఎగువన ముగిసింది. మదుపర్ల సంపదగా వ్యవహరించే బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.4 లక్షల కోట్లకు పైగా పెరిగి రూ.419 లక్షల కోట్లకు చేరింది.

బీఎస్‌ఈ సెన్సెక్స్ ఉదయం 76,968.02 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 77,044.29) వద్ద స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది. తర్వాత క్రమంగా లాభాల్లోకి వెళ్లిన సూచీ.. ఇంట్రాడేలో 78,616.77 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 1508.91 పాయింట్ల లాభంతో 78,553.20 వద్ద ముగిసింది. నిఫ్టీ 414.45 పాయింట్ల లాభంతో 23,851.65 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ రూ.85.35గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టెక్ మహీంద్రా, మారుతీ సుజుకీ షేర్లు మినహా మిగిలిన షేర్లు లాభాల్లో ముగిశాయి. ఎటర్నెల్ (జొమాటో), ఐసీఐసీఐ బ్యాంక్, సన్‌ఫార్మా, భారతీ ఎయిర్‌టెల్, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 66 డాలర్ల వద్ద కొనసాగుతోంది. బంగారం ఔన్సు 3,324 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

కారణాలు ఇవీ..

బ్యాంకింగ్ స్టాక్స్ అయిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ, యాక్సిస్ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్ కలిసి సెన్సెక్స్‌ను దాదాపు 600 పాయింట్లు పెరగడంలో దోహదపడ్డాయి.

విదేశీ సంస్థాగత మదుపర్లు బుధవారం రూ.3,936 కోట్ల విలువైన ఈక్విటీలను కొనుగోలు చేశారు. రెండు సెషన్లలో ఈ మొత్తం దాదాపు రూ.10 వేల కోట్లుగా ఉంది. ఇది మన దేశీ ఈక్విటీ మార్కెట్లపై నమ్మకాన్ని పెంచింది.

అమెరికా కరెన్సీ అయిన డాలరు విలువ బలహీనపడడం మన మార్కెట్లకు సానుకూల పరిణామం అని అనలిస్టులు చెబుతున్నారు.టారిఫ్‌ల విషయంలో అమెరికా, జపాన్ మధ్య వాణిజ్య చర్చలు జరుగుతున్నాయి. ఇది సెంటిమెంట్‌ను బలపరిచింది. ఇదే తరహాలో భారత్‌తో కూడా సానుకూల ఒప్పందాలు కుదిరే అవకాశం ఉందన్న అంచనాలు దీనికి తోడయ్యాయి.

దీంతో పాటు అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ 66 డాలర్ల వద్ద కొనసాగుతోంది. దిగుమతులపై ప్రధానంగా ఆధారపడే భారత్‌కు ఎంతకాలం తక్కువ ధరల వద్ద క్రూడ్ లభిస్తే ఆ మేర ద్రవ్యలోటు తగ్గుతుంది.

తగ్గిన ఇన్ఫోసిస్ లాభం.. ఒక్కో షేరుకు రూ.22 డివిడెండ్

ఢిల్లీ: దేశీయ రెండో అతిపెద్ద ఐటీ సేవల సంస్థ ఇన్ఫోసిస్ త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. మార్చితో ముగిసిన త్రైమాసికానికి కంపెనీ రూ.7,033 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. అంతకుముందు ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.7,969 కోట్లతో పోలిస్తే 11.7 శాతం లాభం క్షీణించింది. సమీక్షా త్రైమాసికంలో కంపెనీ ఆదాయం రూ.40,925 కోట్లుగా నమోదైంది. గతేడాది రూ.37,923 కోట్లతో పోలిస్తే 7.9 శాతం మేర పెరిగింది. మునుపటి త్రైమాసికంతో పోలిస్తే లాభం 3.3 శాతం మేర పెరగ్గా.. ఆదాయం 2 శాతం మేర తగ్గింది. పూర్తి ఆర్థిక సంవత్సరానికి లాభం 1.8 శాతం పెరిగి రూ.26,713 కోట్లుగా నమోదు కాగా.. ఆదాయం 6.06 శాతం వృద్ధితో రూ.1,62,990 కోట్లుగా నమోదైనట్లు కంపెనీ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. వచ్చే ఆర్థిక సంవత్సరానికి ఆదాయంలో 03 శాతం వృద్ధి నమోదు కావొచ్చని కంపెనీ తన భవిష్యత్ అంచనాలను వెలువరించింది. 202425 ఆర్థిక సంవత్సరం నాటికి ఇన్ఫోసిస్‌లో ఉద్యోగుల సంఖ్య 323,578గా ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి తుది డివిడెండ్ కింద ఒక్కో షేరుకు రూ.22 చెల్లించేందుకు బోర్డు ఆమోదం తెలిపింది. ఫలితాల నేపథ్యంలో కంపెనీ షేరు గురువారం 0.51 శాతం లాభపడి రూ.1420.20 వద్ద ముగిసింది.

అలా చెప్పడం నాకు నచ్చదు: తమన్నా

'ఓదెల2'లో శివ శక్తిగా నటించి అందరి ప్రశంసలు అందుకుంటున్నారు నటి తమన్నా. అశోక్ తేజ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా నేడు ప్రేక్షకుల ముందుకువచ్చింది. ఈసందర్భంగా ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తమన్నా మాట్లాడుతూ 'మిల్కీ బ్యూటీ' ట్యాగ్‌పై మరోసారి స్పందించారు. "నేను ఎప్పుడూ ఒకేతరహా పాత్రలకు పరిమితం కావాలని అనుకోవడం లేదు. అందంగా ఉన్నాను కాబట్టి నాకు అవకాశాలు వస్తున్నాయి అని చెప్పడం నాకు నచ్చదు. అలా చెబితే వింతగా ఉంటుంది. మేము సినీ రంగంలో ఉంటున్నాం. ఈ పరిశ్రమలో ఉన్నవాళ్లకు అందం మీద శ్రద్ధ ఉండాలి.. కానీ, కథను ఎంచుకునేటప్పుడు పాత్ర గ్లామరస్‌గా ఉందా, లేదా అనేదానితో పాటు ఎన్నో విషయాలు చూసి ఎంపిక చేసుకుంటాం. 'మిల్కీ బ్యూటీ' అనే ట్యాగ్ నాకు అభిమానులు ఇచ్చారు. క్రమంగా అది వాడుకలోకి వచ్చింది. మీడియా దాన్ని మరింత ప్రచారం చేసింది. ఈ ట్యాగ్ నా సినిమాల ఎంపికలపై ప్రభావం చూపలేదు" అని చెప్పారు. ఇటీవల కూడా తమన్నా దీనిపై మాట్లాడిన విషయం తెలిసిందే. అలా పిలవడం వల్ల తనకేం ఇబ్బందిగా లేదని.. అయితే తన అందం వల్ల కాకుండా పాత్రలతో నటనా సామర్థ్యాన్ని, వైవిధ్యాన్ని చూపించడం తన లక్ష్యమని చెప్పారు. తన పనితనాన్ని చూడాలని కోరారు.

మోహన్‌లాల్‌కు చెలగాటం.. అజయ్ మూవీకి ప్రాణ సంకటం..

హైదరాబాద్: మోహన్‌లాల్ కథానాయకుడిగా జీతూ జోసెఫ్ దర్శకత్వంలో వచ్చిన 'దృశ్యం' చిత్రాలు ఘన విజయాలను నమోదు చేశాయి. వాటిని వివిధ భాషల్లో రీమేక్ చేయగా అక్కడి ప్రేక్షకులు కూడా ఆదరించారు. ముఖ్యంగా హిందీలో అజయ్ దేవ్‌గణ్, తెలుగులో వెంకటేశ్, తమిళంలో కమల్‌హాసన్ కీలక పాత్రల్లో రీమేక్ అయిన 'దృశ్యం' చిత్రాలకు విశేష ఆదరణ లభించింది. ఇటీవల 'దృశ్యం3'ని చేయబోతున్నట్లు మోహన్‌లాల్ ప్రకటించారు. మలయాళంలో రూపొందనున్న ఈ మూవీకి సంబంధించి చిత్ర బృందం ఓ కీలక నిర్ణయం తీసుకుందట. ఆ నిర్ణయం అజయ్ దేవ్‌గణ్ మూవీపై ప్రభావం పడే అవకాశం ఉందని చిత్ర వర్గాలు అంటున్నాయి.

మోహన్‌లాల్‌జీతూ జోసెఫ్ దర్శకత్వంలో రూపొందబోయే మూవీ మలయాళంలో పాటు, హిందీలోనూ ఏకకాలంలో విడుదల చేయాలని చిత్ర బృందం నిర్ణయించింది. 'దృశ్యం' చిత్రాలకు ఉన్న ఆదరణ దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు టాక్ వినిపిస్తోంది. ''దృశ్యం' రెండు చిత్రాలు విజయం సాధించిన నేపథ్యంలో మూడో భాగాన్ని పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయాలని నిర్మాత ఆంటోని పెరంబవూర్ ఆశిస్తున్నారు. ఇది అజయ్ దేవగణ్ మూవీపై ప్రభావం చూపవచ్చు'' అని చిత్రానికి పనిచేస్తున్న సన్నిహిత వర్గాలు అభిప్రాయపడ్డాయి. మరోవైపు అజయ్ దేవ్‌గణ్ 'దృశ్యం3'కి సంబంధించి వేరొక వెర్షన్ సిద్ధం చేసుకున్నారు. ప్రస్తుతం ఇది ఇంకా స్క్రిప్ట్ దశలో ఉంది. అదే సమయంలో మోహన్‌లాల్ 'దృశ్యం3' ప్రీప్రొడక్షన్ పనులు దాదాపు చివరి దశకు వచ్చేశాయి. మే చివరి నుంచి షూటింగ్ మొదలు పెట్టేందుకు సన్నాహాలు చేస్తున్నారు. తొలుత అనుకున్న షెడ్యుల్ కన్నా ముందే చిత్రీకరణ పూర్తి చేసి సినిమాను విడుదల చేయాలని గట్టిగానే ప్రయత్నిస్తున్నారు.

అదే జరిగితే, అజయ్ దేవ్‌గణ్ రూపొందించబోయే 'దృశ్యం3'పై ప్రభావం చూపుతుంది. దర్శకుడు అభిషేక్ పాఠక్ 'పార్ట్3' సంబంధించిన స్క్రిప్ట్‌నకు తుది మెరుగులు దిద్దుతున్నారు. ఇందుకు మరో నాలుగైదు నెలల సమయం పట్టవచ్చు. అంటే అక్టోబరు చివరి నాటికి ఓ కొలిక్కి వచ్చే అవకాశం ఉందని బాలీవుడ్ టాక్. మోహన్‌లాల్ సంగతి అందరికీ తెలిసిందే. సినిమా పట్టాలెక్కితే, వాయువేగంతో దూసుకుపోతోంది. హిందీలో మోహన్‌లాల్ మూవీ ముందుగా విడుదలైతే మొదటి చిత్రాలకు ఉన్న ఆదరణ దృష్ట్యా ప్రేక్షకులు కచ్చితంగా ఆసక్తి చూపుతారు. మోహన్‌లాల్ నటించిన ప్రతి చిత్రమూ దక్షిణాది భాషల్లో విడుదలవుతున్న నేపథ్యంలో 'దృశ్యం3' మలయాళం, హిందీకే పరిమితమవుతారా? తెలుగు, తమిళ, కన్నడ భాషల్లోనూ విడుదల చేస్తారా? అన్నది ఇప్పుడు సర్వత్ర చర్చనీయాంశమైంది.

'ఏఎల్‌సీసీ' సినిమా ట్రైయిలర్ విడుదల

సినీ అభిమానులకు సంతోషకరమైన వార్త! యెల్ ఆర్ ఫిల్మ్ సర్క్యూట్స్ బ్యానర్‌పై లీలాధర్ రావు కోలా దర్శకత్వంలో రూపొందిన 'ఏ ఎల్ సీ సీ' (ఓ యూనివర్సల్ బ్యాచిలర్) సినిమా ట్రెయిలర్ విడుదలైంది. కడపలోని కేఎస్ఆర్ఎమ్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల అధినేత డా.చంద్ర ఓబులరెడ్డి ట్రెయిలర్‌ను విడుదల చేశారు. ట్రెయిలర్ చూసిన ప్రేక్షకులు సినిమాను థియేటర్లలో చూసేందుకు ఉత్సాహంగా ఉన్నారు. దర్శకుడు లీలాధర్ రావు కోలా, హీరో జెపీ నవీన్‌లకు ఈ చిత్రం విజయాన్ని అందించాలని ఆశాభావం వ్యక్తమైంది. అదే సందర్భంలో, లీలాధర్ రావు తండ్రి జన్మదినోత్సవం సందర్భంగా జరిగిన శివానంద స్మరణ కార్యక్రమంలో వీరిద్దరిని సన్మానించారు. ఈ కార్యక్రమానికి కందుల గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, చిత్ర యూనిట్ సభ్యులతో సహా సుమారు 6,000 మంది హాజరయ్యారు. త్వరలో ఈ 'ఏ ఎల్ సీ సీ' సినిమా బాక్సాఫీస్ వద్ద సత్తా చాటడానికి సిద్ధంగా ఉంది. ఈ చిత్రంలో దనుష్ దేవర పోలి; శ్రీకర్ కొమాండూరి; కమల్; డి శ్రీనివాసులు రెడ్డి; శామ్ నాయక్; నేత్ర, రాజీవ్ కోలార్, ఈ రామేశ్వరం, హరినాధ రాజు తదితరులు నటించారు. ఈ సినిమాని ఏప్రిల్ 25 వ తేదీన రిలీజ్ చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

ఎన్టీఆర్‌పై ప్రశంసలు కురిపించిన రాజమౌళి



స్టార్ హీరో ఎన్టీఆర్‌పై దర్శక ధీరుడు రాజమౌళి ప్రశంసలు కురిపించారు. 'ఆర్ఆర్ఆర్: బిహైండ్ అండ్ బియాండ్' డాక్యుమెంటరీ జపాన్‌లో విడుదల కానుంది. దీని ప్రచారంలో భాగంగా జపాన్ వెళ్లిన రాజమౌళి అక్కడి మీడియాతో మాట్లాడుతూ ఎన్టీఆర్ నటనపై ప్రశంసలు కురిపించారు. 'ఆర్ఆర్ఆర్' సినిమాలోని 'కొమురం భీముడో' పాట గురించి ప్రస్తావించారు. ''కొమురం భీముడోలాంటి కష్టమైన పాటను చిత్రీకరించడం నాకు చాలా సులభమైందంటే దానికి కారణం ఎన్టీఆర్. అతడు గొప్ప నటుడని అందరికీ తెలుసు. కానీ, ప్రత్యేకించి ఆ పాటలో తారక్ నటన మరో స్థాయిలో ఉంటుంది. అతడి శరీరంలోని అణువణువుతోనూ హావభావాలు పలికించాడు. నేను ఆ పాట చిత్రీకరణలో అతడి ముఖంపై కెమెరా పెట్టి పాట ప్లే చేశాను అంతే. అది ఎంతో గొప్పగా వచ్చింది. ఈ పాట వెనక కొరియోగ్రాఫర్ ప్రతిభ కూడా ఉంది. తారక్‌ను ఎలా కట్టాలి, ఎలా వేలాడదీయాలో బాగా ఆలోచించి కొరియోగ్రఫీ చేశారు'' అని రాజమౌళి చెప్పారు. ఇక ఈ సినిమా తెర వెనక సంగతులతో రూపొందించిన 'ఆర్ఆర్ఆర్: బిహైండ్ అండ్ బియాండ్' డాక్యుమెంటరీ నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలై మంచి ఆదరణను సొంతం చేసుకుంది. ఇప్పుడు జపాన్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. ఇక ప్రస్తుతం ఎన్టీఆర్ బాలీవుడ్‌లోనూ తన సత్తా చాటేందుకు సిద్ధమయ్యారు. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో వార్2లో నటిస్తున్నారు. కియారా అడ్వాణీ కథానాయిక. దాదాపు చిత్రీకరణను పూర్తిచేసుకున్న ఈ మూవీ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా ఇది విడుదల కానుంది.

అందుకే దూరంగా ఉన్నా.. క్షమాపణలు చెప్పిన నజ్రియా

గతేడాది చివర్లో 'సూక్ష్మ దర్శిని'తో ప్రేక్షకులను పలకరించారు నటి నజ్రియా. దీని షూటింగ్ పూర్తయిన నాటినుంచి ఆమె సోషల్ మీడియాకు పూర్తిగా దూరంగా ఉన్నారు. దీంతో రకరకాల కామెంట్స్ మొదలయ్యాయి. తాజాగా నజ్రియా ఒక ఎమోషనల్ నోట్ విడుదల చేశారు. తాను మానసికంగా ఇబ్బందులు పడుతున్నానని, త్వరలోనే కోలుకుంటానని చెప్పారు. తనను సంప్రదించాలనుకున్న వారికి అందుబాటులో లేనందుకు క్షమించమని కోరుతూ నోట్ విడుదల చేశారు."నేను కొంతకాలంగా అందరికీ దూరంగా ఉంటున్నాను. కొన్ని వ్యక్తిగత కారణాల వల్ల సోషల్ మీడియాలో యాక్టివ్‌గా లేను. నా 30వ పుట్టినరోజు, నూతన సంవత్సర వేడుకలు, నా చిత్రం సక్సెస్ మీట్‌లు.. ఇలా దేనికీ నేను హాజరుకాలేదు. ఎన్నో ముఖ్యమైన క్షణాలను మిస్ అయ్యాను. నా గురించి వివరాలు తెలుసుకోవడం కోసం ప్రయత్నించిన అందరికీ ధన్యవాదాలు. వాళ్ల ఫోన్‌లకు నేను సమాధానం ఇవ్వలేదు. నాకు వారి సినిమాల్లో పాత్రలు ఇవ్వడం కోసం ఎంతోమంది ఫోన్‌లు చేశారు. వారి ఫోన్లు నేను తీయలేదు. ఈ విషయంలో అందరినీ క్షమించమని కోరుతున్నాను. ఇది నాకు చాలా కఠినమైన సమయం. నేను త్వరలోనే కోలుకుని మీ ముందుకువస్తాను" అని చెప్పారు. తాజాగా తాను ఉత్తమ నటిగా కేరళ రాష్ట్ర చలనచిత్ర అవార్డును అందుకున్నట్లు చెప్పారు. ఇక ఈ పోస్ట్‌ను సమంత లైక్ చేశారు.రాజా రాణి సినిమాతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యారు నజ్రియా. తర్వాత ఫహద్ ఫాజిల్‌ను ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. కొన్ని రోజులుగా నజ్రియా అందరికీ దూరంగా ఉండడంతో వీరిద్దరూ విడిపోతున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే తాజాగా ఆమె పోస్ట్‌పై నజ్రియా నజీం ఫహద్ అని రాయడంతో వీటికి చెక్ పడింది.

ఉత్తమ నటుడిగా పృథ్వీరాజ్..

'ఆడు జీవితం'కు 9 అవార్డులు

మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్, అమలాపాల్ కీలక పాత్రల్లో బ్లెస్సీ దర్శకత్వం వహించిన చిత్రం 'ఆడు జీవితం (ది గోట్ లైఫ్)'. ఈ సినిమా కోసం పృథ్వీరాజ్ ఎంతో కష్టపడ్డారు. తాజాగా ఆయన శ్రమకు తగిన ఫలితం దక్కింది. కేరళ రాష్ట్ర చలనచిత్ర అవార్డుల్లో ఈ సినిమా సత్తా చాటింది. బుధవారం ఈ అవార్డుల ప్రదానోత్సవం జరిగింది. ఉత్తమ నటుడిగా పృథ్వీరాజ్ సుకుమారన్ కేరళ సీఎం పినరయి విజయన్ చేతులమీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సినిమాకు ఏకంగా 9 అవార్డులు వచ్చాయి. ఘనంగా జరిగిన ఈ అవార్డుల ప్రదానోత్సవానికి మలయాళ సినీ ప్రముఖులు హాజరయ్యారు.

అవార్డుల జాబితా ఇదే..

ఉత్తమ నటుడు: పృథ్వీరాజ్ సుకుమారన్ (ఆడు జీవితం)
ఉత్తమ నటి : ఊర్వశి
ఉత్తమ చిత్రం : కాథల్: దికోర్
ఉత్తమ దర్శకుడు : బ్లెస్సీ (ఆడు జీవితం)
ఉత్తమ సహాయనటుడు : విజయ రాఘవన్
ఉత్తమ పరిచయ దర్శకుడు : ఫాజిల్ రసక్
ఉత్తమ వినోద చిత్రం : ఆడు జీవితం
ఉత్తమ కాస్ట్యూమ్ డిజైనర్ : ఫెమినా జబ్బర్
ఉత్తమ మేకప్ ఆర్టిస్ట్ : రంజిత్ అంబాడి (ఆడు జీవితం)
ఉత్తమ కలరిస్ట్ : ఆడు జీవితం

వేసవిలోనూ అల్లం టీ తాగుతున్నారా..?

వెంటనే మానేయండి.. ఎందుకో తెలుసా..?

వేసవి కాలం అనేది ఎండ, వేడి, చెమట, నీరు కోల్పోవడం వంటి అనేక సమస్యలతో నిండిన కాలం. ఇలాంటి సమయాల్లో మనం తీసుకునే ఆహారపదార్థాలు, పానీయాలు ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయి. చాలామంది అలవాటుగా ఉదయం అల్లం టీ తాగుతూ ఉంటారు. ఇది చలికాలంలో శరీరాన్ని తాపంగా ఉంచే మంచి పానీయం అయినప్పటికీ, వేసవిలో మాత్రం కొన్ని దుష్ప్రభావాలను కలిగించే ప్రమాదం ఉంది. అల్లం సహజంగా వేడి లక్షణాలను కలిగి ఉంటుంది. శరీరాన్ని వేడిగా చేసే స్వభావం ఉండటం వలన వేసవిలో దీనిని తరచూ తీసుకుంటే ఆరోగ్య సమస్యలు ఎదురవొచ్చు.

వేసవిలో ఎక్కువ మంది అధిక ఉష్ణోగ్రతల కారణంగా తలనొప్పి, అలసట, నీరసం వంటి సమస్యలను ఎదుర్కొంటుంటారు. అల్లం టీ తాగడం వలన శరీరంలో వేడి మరింత పెరుగుతుంది. ఫలితంగా ఒత్తిడి, అసౌకర్యం, చెమట ఎక్కువగా రావడం వంటి లక్షణాలు కనిపించవచ్చు. ఇది వృద్ధులు, చిన్న పిల్లలు, నాజూకైన శరీర కలవాళ్లకు మరింత ఇబ్బంది కలిగించవచ్చు. వేసవిలో శరీరాన్ని చల్లగా ఉంచడం అవసరం. అందుకే ఈ కాలంలో అల్లం టీ వాడకాన్ని తగ్గించడం మంచిది.

అల్లం టీ తాగడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు తలెత్తే అవకాశం కూడా ఉంది. ముఖ్యంగా ఖాళీ కడుపుతో లేదా ఎక్కువ పరిమాణంలో తాగితే గ్యాస్, అసిడిటీ, అజీర్ణం, పుల్లటి తేన్పులు, గుండెల్లో మంట వంటి ఇబ్బందులు కలగవచ్చు. వేసవిలో ఉష్ణోగ్రత ఇప్పటికే అధికంగా ఉన్నప్పుడు అల్లం టీ కారణంగా శరీరంలో వేడి మరింత పెరిగి జీర్ణవ్యవస్థ తాళలేక ఈ రకమైన సమస్యలు ఎదురయ్యే అవకాశముంది.

వేసవిలో శరీరం ఎంతో త్వరగా నీటిని కోల్పోతుంది. అలాంటి సమయంలో వేడి గుణం కలిగిన అల్లం టీ తాగడం వల్ల నీటి శాతం మరింత తగ్గిపోవచ్చు. దీని వల్ల డీహైడ్రేషన్ సమస్య ఏర్పడి, తలనొప్పి, అలసట, దాహం అధికంగా ఉండటం, ఒళ్లు బలహీనంగా అనిపించడం వంటి పరిస్థితులు ఎదురవుతాయి. ముఖ్యంగా ఎక్కువగా బయట తిరిగే వారు లేదా క్రమంగా నీరు తాగని వారు ఈ సమస్యకు లోనవుతారు.అల్లం టీ వల్ల రక్తం పలుచబడే అవకాశం కూడా ఉంది. శీతాకాలంలో ఇది ఉపశమనం కలిగించినా వేసవిలో ఇది హానికరం కావచ్చు. ముఖ్యంగా రక్తాన్ని పలుచబెట్టే మందులు వాడుతున్నవారు జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే అల్లం టీ కారణంగా రక్తం మరింత పలుచగా మారి.. చిన్న గాయానికి కూడా ఎక్కువ రక్తస్రావం జరిగే అవకాశముంటుంది. ఇది శరీరంలోని రక్తనాళాలపై ప్రభావం చూపేలా పని చేస్తుంది.వేసవిలో తరచూ అల్లం టీ తాగడం వల్ల కొందరికి విరేచనాలు, పేగుల సంబంధిత సమస్యలు, నిద్రలేమి, అధిక రక్తపోటు, స్కిన్ అలర్జీలు వంటి సమస్యలు కూడా ఏర్పడవచ్చు. ముఖ్యంగా రాత్రివేళలలో అల్లం టీ తాగడం వల్ల నిద్రలేమి సమస్య తీవ్రంగా ఉండే అవకాశం ఉంటుంది. అంతేకాక అలర్జీకి గురయ్యే వారు, శ్వాసకోశ సంబంధిత సమస్యలతో బాధపడే వారు కూడా వేసవిలో అల్లం టీ తాగడాన్ని తగ్గించాలి. శరీరానికి తగిన ఉష్ణోగ్రతను నిలుపుకోవాలంటే వేడి స్వభావం ఉన్న పానీయాలను పరిమితంగా తీసుకోవడం మంచిది.వేసవి కాలంలో అల్లం టీ తాగడం వల్ల ఆరోగ్యపరమైన సమస్యలు రావచ్చు. వేడి లక్షణాల వల్ల శరీరానికి హానికరంగా మారే ప్రమాదం ఉంది. చలికాలంలో ఉపయోగకరమైన ఈ పానీయం వేసవిలో మితంగా తీసుకోవాలి లేదా పూర్తిగా నివారించడమే ఉత్తమం.

రిపోర్టర్లు కావలెను
V3 NEWS
"విశ్వంభర" తెలుగు దిన పత్రిక
VISHVAMBHARA TV
ప్రముఖ టీవీ ఛానల్స్, తెలుగు దినపత్రికల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లాలు, మండలాల వారిగా రిపోర్టర్లు, కెమెరామెన్స్, సబ్-ఎడిటర్లు, కెమెరామెన్స్, PCR ఆపరేటర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ పని చేయుటకు అనుభవం, ఆసక్తి గలవారు కావలెను.
సంప్రదించవలసిన చిరునామా
ఫ్లాట్ నెం. 204, 2వ అంతస్తు, బాదం కాంప్లెక్స్, మెట్రో పిల్లర్ నెం. 1560 ఎదురుగా, చైతన్యపురి × రోడ్స్, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్ - 500 060. తెలంగాణ.
సెల్: 9441222429, 8885402108

Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com